ఉందనే భావం వెలిబుచ్చారు. వారు పెద్ద ఆర్థికవేత్తలని అంగీకరించడానికి అభ్యంతరంలేదు కాని వారికి village life తో అనుభవం తక్కువగా ఉందని స్పష్టంగా బోధపడుతోంది. ఈరోజున net income చూస్తే, rate of taxationను గ్రామాలను ఆఫీసర్ల మీద వేసే income tax తో గాని కోటీశ్వర్ల మీద వేసే taxation తో గాని పోల్చిచూసినప్పటికే రైతు చాలా ఎక్కువగా పన్ను కడుతున్నాడని స్పష్టంగా అంగీకరించవలసిన అవసరముంది. ఈ అభిప్రాయానికి వచ్చి భూమిమీద పన్ను ఎక్కువగా ఉందని సేల్సుటాక్సు ద్వారా హెచ్చు పన్ను వసూలు చేయాలనే ధోరణి ఏవిధముగానూ సరిగాలేదని అభిప్రాయపడు తున్నాను. వారి రిపోర్టులో కొన్ని విషయాలు స్పష్టంగా తీసుకువచ్చారు. 58-59 నుంచి 61-62 వరకు state income 20% పెరిగింది. Total revenue of the State 28% పెరిగింది. Sales tax 32.8% పెరిగింది. అంటే మన State income 20% పెరిగినప్పటికే సేల్సుటాక్సు మాత్రం దాదాపు 33% పెరిగింది. దీనినిబట్టి ఎక్కువగా పెరిగిపోతున్నదని స్పష్టముగా బోధ పడుతున్నది. అయితే యిదంతా turn over పెరిగినందువల్ల పెరిగినదా? Physical turn over monetary గా చూస్తే ధరలు పెరిగినందువల్ల పెరిగినదా, వ్యాపారం హెచ్చినందువల్ల పెరిగినదా అని physical turn over ఎంత ఉందని estimate వేయడానికి ప్రయత్నం చేయలేదు. వ్యాపారస్తులతో నాకున్న అనుభవాన్ని బట్టి చూస్తే physical target ప్రకారం చూస్తే ఏమీ పెరగలేదు. చాలా తక్కువగా పెరిగి ఉంటుందని నా అభిప్రాయం. అందు వల్ల ఈ రోజున సేల్సుటాక్సు హెచ్చుగా వస్తోందంటే ధరలు పెరగడంవల్లను rate of taxation పెరగడంవల్ల ఎక్కువైనదిగాని turn over హెచ్చు అయిన yield ద్వారా వచ్చినది చాల తక్కువగా అగపడుతుంది. సేల్సుటాక్సు డిపార్టుమెంటులో The lower levels are the breeding centres of corruption అని స్పష్టముగా అగపడుతున్నది. Evasion చాల హెచ్చుగా ఉందన్నారు. Petty dealers ను evasion ఆపుచేయడానికి harass చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంలో లోకనాథన్ కమిటీ చేసిన సూచనను స్థూలంగా పరిశీలన చేయ వలసిన అవసరం ఉంది. 40,000 రూపాయలు turn over ఉండే వారికి Purchase Account Maintain చేస్తే సరిపోతుంది. పరిశీలన చేస్తారు. అదైనా merchants యొక్క ఆఫీసుకి వచ్చి మాత్రమే చూస్తారు. ఈ రోజున మద్రాసు ఆక్టు తుణ్ణంగా చూస్తే ఒక విషయం స్పష్టంగా బోధపడుతుంది. మన ఆర్థిక మంత్రిగారు Section 7 of the Madras Act చూడాలని కోరుతున్నాను. ఇటీ వలనే 1961 సంవత్సరంలో దానిని తిరిగి amend చేశారు. 25 వేలు వరకు slab system ప్రవేశపెట్టి అది successfulగా work చేసినదని అనుకోడానికి అవ కాశంవుంది కనుక 50,000 వరకు slab ను increase చేశారు. రిపోర్టులో చెప్పింది ఏమంటే దీనివల్ల వచ్చే ఆదాకూడా తగ్గుతుంది కాబట్టి ఎమర్జెన్సీలో ఆదా తగ్గడానికి అంగీకరించలేమన్నారు. అందువల్ల Slab system ను అంగీక రించము అని లోకనాథన్ కమిటీ రిపోర్టు సూచించడం జరిగింది. Tax evasion దృష్టిలో పెట్టుకుంటే దానితోపాటు local dealers మీద harassment

కూడా స్పష్టంగా కనబడుతోంది. మదరాసు ప్రొవిజను accept చే 90% of the dealers ను exempt చేసి tax evasion ను తగ్గించడానికి అవకాశం ఉంది. అయితే perfect గా ఉంటుందా, అప్పటికయినా harassment లేకుండా ఉంటుందా అంటే లోకనాథన్ కమిటీ రిపోర్టులో మొట్టమొదట నేను చదివిన రిమార్కు ప్రకారం perfect system ఉండనే ఉండదు. లోకనాథన్ కమిటీ రిపోర్టులో యిచ్చిన ఫిగర్సువల్ల ఏమి కన్పిస్తున్నదంటే దాదాపు 61% of the dealers దీంట్లోనుంచి exempt చేయడానికి వీలుంటుంది. Slab system ప్రవేశ పెడితే ఆదాయము తగ్గకుండా 61% of the dealers ను harassment బారినుంచి తప్పించడానికి వీలుంటుంది. అక్కౌంటు సరిగా ఉందా లేదా అంటే slab సరిగా ఉందా లేదా అంటే డీలరుపై checks పెట్టవచ్చు. ఏ విధముగానైనా controls పెట్టవచ్చు. But the principle of introducing slab system, compounding the rate at every slab is a correct one. దానిప్రకారం evasion తగ్గడానికి వీలుంటుంది. బొంబాయిలో ఎత్తేశారని వ్రాశారు. మదరాసులో అములులో ఉంది. అది successful గా జరుగుతున్నదని అనుకో వలసి ఉంది. ఇక్కడకూడా experiment చేస్తే బాగుంటుంది. Experiment చేయడం జరగలేదు. జరగకుండా ఈ రోజున ఉండే provision ఏర్పాటుచేశారు. ఆ ప్రొవిజను ప్రకారంచూస్తే లోకనాథన్ కమిటీ రిపోర్టులో ఉన్నదానినే అందులో చేర్చారు. దానిని చదవి వినిపిస్తున్నాను. The examination of accounts in all cases should be done in the first instance at the dealers' place of business. Only when the dealer fails to produce the accounts for examination or inspection at the place of business, he should be called upon to produce at the Commercial Tax Office. అంటే ఏమి ? Business hours లో పోతారు వారు పనులలో వుంటారు. ఎట్లాగు accounts చూపించలేరు. అందుచేత ఆఫీసుకు తీసుకురమ్మంటారు. Harasssment తప్పదు. కాబట్టి ఈ ప్రొవిజనువల్ల వ్యాపారస్థులకు రక్షణ కలుగుతోందని అనుకోవడము పొరపాటు. దీనివల్ల వచ్చే advantage ఏమీలేదు. కనుక slab system పెడితే ఈ రకమైన harassment నుంచి తప్పించుకోడానికి వీలు అవు తుంది. మద్రాసు గవర్నమెంటు ఏ విధముగా experiment చేసినదో అదే విధముగా మనముకూడ experiment చేయవలసిన అవసరము వున్నది అని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని పెట్టినందువల్ల వచ్చే నష్టము ఏమీలేదు. 50 వేల turnover వున్న dealers accountsను check చేయడానికి 200 మంది ఆఫీసర్లు ఉద్దేశింపబడ్డారు. దీనిని మారిస్తే ఈ 200 మందిని సరియైన పనులలో ఏర్పాటు చేయడానికి, ఈ రకమైన harassment కార్యక్రమము నుంచి తప్పింపడానికి మనకు అవకాశము వుంటుంది. Slab system అంగీకరిస్తే నే harassment చాల తగ్గించటానికి వీలుంటుందని ప్రభుత్వ దృష్టికి తీసు కొని వస్తున్నాను. దీనిని తీవ్రముగా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. Evasion of Taxation విషయము చూసుకొన్నప్పుడు local గా జరుగుతున్నది వాల్లర్సు దగ్గర జరుగుతున్నది అని రిపోర్టులో వుంది. కాని border districts లోను, ఇతర రాష్ట్రాలకు పోయేదానిపైన ఏరకమైన చర్యలు చూపించారని రిపోర్టులో చదివాను. ఈ విషయము లోకనాథన్ కమిటీ యిచ్చిన రిపోర్టులోగాని, ఈ

బిల్లులోగాని సూచించడము జరగలేదు. Border Districts లోనే evasion ఎక్కువగా జరుగుతున్నది. చింతపండు విషయములో అయితేనేమి, బియ్యం విషయములో అయితేనేమి evasion బాగా జరుగుతున్నది. Direct recruitment ని పెట్టినపుడే ఈ evasion ని check చేయగలుగుతారు. promote చేయడము ద్వారా కొంతమందికి అవకాశమిచ్చినా direct recruitment పెట్టినపుడే ఆఫీసర్లు Corruption కి పాల్పడకుండా వుంటారు. అంతవరకయినా అవకాశము వుంటుంది కనుక బాధ్యతగల స్థానములో వున్నవారిని direct recruitment ద్వారా తీసుకోవాలని మనవి చేస్తున్నాను. Checking posts పెట్టామని అన్నారు. దానివల్ల corruption ఎక్కువ అయిపోయింది. Checking posts పెట్టి check చేయగలుగుతా మని అనుకోనడము చాలపొరపాటు. కాబట్టి దీనికి ఇంకొక మార్గము ఆలోచించాలి. ఏ రకముగా పెట్టాలంటే చిన్న వర్తకులను ఈ purview నుంచి తీసివేయాలి. ఈ check posts కంటె flying squads వారిని direct recruitment ద్వారా తీసుకొని ప్రభుత్వానికి నమ్మకమున్నవారిని పెడితే సాధ్యపడుతుందికాని లేకపోతే ఏ విధముగాను సాధ్యపడదు. ట్రాన్సపోర్టు డిపార్టుమెంటుతో లాలూచీ అయిపోయింది. 5 టన్నులు బరువు వేసుకోవలసినది పోయి 7½ టన్నులు బరువు వేసుకొనిపోతున్నా చూసి మాట్లాడరు Sales Tax Department వారు లారికి రు. 25 లు మామూలు తీసుకొనివాళ్లు వదిలేస్తూ వుంటారు అలాంటప్పుడు evasion ని ఎట్లా ఆపగలుగుతాము. కనుక చిన్న వర్తకులను purview లో నుంచి తప్పించి మిగిలిన వారిపైన concentrate చేస్తే సాధ్యపడుతుందికాని లేకపోతే ఏ రకమైన సూచనలు చేసినప్పటికి సాధ్యపడదని ఖచ్చితముగా అభిప్రాయపడుతున్నాను. ఏమైనాసరే దీనిని మార్చవలసిన అవసరము వుంది. Slab system ప్రవేశపెట్టాలని నేను తెలియచేస్తున్నాను. ఈ రోజున agricultural produce విషయములో Sales Tax Committee report ప్రకారము దాదాపు 4 కోట్ల 81 లక్షలు evasion జరుగుతోందని బోధపడుతున్నది. దీనిని ఆపడానికి మార్గము ఏమిటి దీనిని ఆపడానికి తగిన మార్గాలు అన్వేషించకపోతే చాల ఇబ్బంది పడతాము. 50 వేల turn over వున్నవార దగ్గరనుంచి వచ్చే రెవెన్యూ 10% కంటె ఎక్కువ వుండదు. అందువల్ల ఎక్కువగా evasion, corruption higher levels లోనే జరుగుతోంది. Whole sale వ్యాపారము చేసేచోట evasion ఎక్కువగా వుంటున్నది. క్రిందివారిని పీల్చి పీడించుటవల్ల corruption కి దారితీయడానికి వీలవుతుంది, కాని Sales tax వల్ల వచ్చే ఆదాయము పెరగదు. అందువల్ల మద్రాసులో మాదిరి 25,000 turn over వారివరకైనా experiment చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక అప్పీలుకు సంబంధించి మద్రాసుకు ఆక్టులో వున్న 34, 35, 36, 37, 38 సెక్షన్సును చూడమని కోరుతున్నాను. హైకోర్టుకు చాల అధికారాలు ఇచ్చారు, కాని మన ప్రభుత్వము హైకోర్టు అంటే ఎందుకు భయపడతారో నాకర్థము కాలేదు. హైకోర్టుకు అపిలెట్ జూరిస్‌డిక్షన్ ఇచ్చినంత మాత్రాన వచ్చిన కష్టము ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మనకు హక్కు వుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—Act లో లేదు, రిట్ ద్వారా వుందేమో తెలియదు, కాని Act లో చూస్తే ఎప్పుడైన ఒక స్టేటుమెంటు చేయవచ్చునని వుంది. కాని మద్రాసు ప్రభుత్వము హైకోర్టుకు అధికారాలు ఇచ్చినది. Aggrieved Party హైకోర్టుకు పోయి తన వాదాన్ని పెట్టుకొనేదానికి వీలువుంది. బోర్డు ఆఫ్ రెవెన్యూని పెట్టారు. దానికి రివిజన్ అథారిటీ పెట్టారు. దానిపైన హైకోర్టుకు అపిలెట్ జూరిస్ డిక్షన్ పెట్టారు. కాని ఇక్కడ పెట్టినది ఏమి. Sales Tax Officers ద్వారా పెట్టిన Tribunals పైన వ్యాపారస్థులకు ఏ మాత్రము విశ్వాసము వుండదు. మద్రాసు ఆక్టులో వున్న ప్రొవిజన్స్‌కు ఇక్కడవున్న ప్రొవిజన్సుకు తేడా వున్నదని గ్రహించాలని కోరుతున్నాను. అందువల్ల మద్రాసు ఆక్టును *in toto* copy చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడకూడ అపిలెట్ జూరిస్ డిక్షన్ హైకోర్టుకు ఇవ్వవలసిన అవసరము వున్నదని మనవి చేస్తున్నాను ఇప్పుడు Stock Register ని maintain చేయాలనే విషయము practical గా తీసుకొని వచ్చారు. ఇది ఎలా అమలు జరుగుతుంది. కొన్ని పోయినాసరే Corruption ను ఆపుదామనే Principle తో వచ్చిన Act గా కన్పించడములేదు. Stock Registers ని maintain చేయాలి? ఎట్లా సాధ్యమవుతుంది. దానికి ఎంతమంది గుమాస్తాలు కావాలి. ఎంత ఖర్చు చేయవలసి వుంటుంది. తాతాలు, బిర్లాలు దేశాన్ని దోచుకొని తింటున్నారు, కనుక వారివల్ల సాధ్యమవుతుంది, కాని మామూలుగా honest గా జీవించేవారు honest గా వ్యాపారము చేయలేక పోతున్నారు. ఇవన్నీ simplify చేయడానికి ప్రయత్నము చేయండి, ఇవన్నీ simplyfy చేసిన తరువాత అప్పటికీ అభ్యంతరం వున్నట్లయితే evasion ని అరికట్టడానికి తిరిగి ఆలోచించవచ్చు. ఈనాడు వచ్చిన provisionsలోని defects ని సరిచేయ వలసిన అవసరమున్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు వారి introductory note ని ఇచ్చారు చాల సంతోషము. ప్రతి మంత్రి వారి బిల్లును move చేసినపుడు అలాంటి note ఇచ్చినట్లయితే బిల్లును తేలికగా అర్థము చేసుకో డానికి వీలుగా వుంటుంది. మొదటగా బ్రహ్మానందరెడ్డిగారు ప్రయత్నము చేసినందుకు సంతోషం, మంత్రిగారు ప్రజలమాట వినాలనే వైపుకు పురోగ మిస్తున్నారు. ఇంకా పూర్తిగా జరగడంలేదు, కాబట్టి నేను చెప్పినవన్ని ఆలోచించి slab system ను introduce చేయాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తూన్నాను.

శ్రీ కె. పున్నయ్య (పొందూరు):— అధ్యక్షా, సెలక్టు కమిటీలో వున్న సభ్యులందరూ చాలా ఎక్కువ శ్రద్ధ తీసుకొని, అపొజిషన్ మెంబర్స్ చెప్పిన అభిప్రాయాలను సమగ్రంగా ఆలోచించి చివరకు ఇటువంటి నిర్ణయం చేయటం చాలా సమంజసంగా వుంది. ముఖ్యంగా రాష్ట్రంలోవున్న ట్రేడర్స్‌కు సంబం ధించి అన్ని జిల్లాలలోవున్న బిజినెస్ మెన్ అందరిని సెలక్టు కమిటీవారు చూసి వారితో అనేక విషయాలను చర్చించినందుకు వారందరి అభిప్రాయాలను తెలుసు కొనటానికి వారికి అవకాశం ఇచ్చినందుకు మంత్రిగారికి నా ధన్యవాదాలు

సమర్పిస్తున్నాను. అందరి సలహాలను విన్నతరువాత సెలక్ట్ కమిటీలో అనేక మార్పులు చేయటం జరిగింది. ఏ ఒకటి రెండు విషయాల దగ్గరో కొన్ని అభిప్రాయభేదాలు వచ్చాయి కాని మిగిలిన అన్ని విషయాలలో ఏకాభిప్రాయానికి వచ్చిన విషయం సభ్యులందరకూ తెలిసిందే, కొన్ని ఫండమెంటల్ క్వెశ్చన్స్ గురించే మినిట్స్ ఆఫ్ డిసెంట్‌లో వ్రాయటం జరిగింది. మిగిలిన అన్ని విషయాలపై ఏకాభిప్రాయానికే అందరూ వచ్చారు, ఒక్క ప్యాడి, టైర్స్ విషయంలోమాత్రం డిఫరెంట్ ఒపీనియన్ తెల్పటం జరిగింది. ఆ విషయాల్లో సుదీర్ఘమైన చర్చలు జరిగాక ప్యాడీ విషయంలో ఎడ్వకేట్ జనరల్ గారిని పిలిపించి వారినే ఒక సలహా ఇవ్వవలసిందని కోరటం, వారిచ్చిన సలహాను సెలక్టు కమిటి ఆమోదించటం జరిగింది. కొన్ని కారణాలచేతనే ప్యాడి విషయంలో మన ఎదుటవున్న ప్రకారం చేయటం జరిగింది. అంతకంటే వేరే మార్గం లేక పోయింది. సింగిల్ పాయింటే వుండాలని, డబుల్ పాయింట్ వుంటే హెరాస్‌మెంట్‌కు దారి తీస్తుందని, అది స్టేటుకుకాని, బిజినెస్‌మెన్‌కుకాని లాభదాయకంగా వుండదని, నష్టదాయకంగానే వుంటుందని, అందువల్ల విపరీత సమస్యలు తలెత్తుతాయని సభ్యులు చెప్పటం జరిగింది. మిల్లర్స్‌మీదనే రుజువు చేసుకొనే బాధ్యత వుందని సభ్యులు చెప్పటం జరిగింది. దానిపై ఎడ్వకేట్ జనరల్‌గారిని పిలిపించి వారు చెప్పింది వినగా దానిలో లీగల్ ఇంప్లికేషన్స్ వుండటంవల్ల సభ్యులు చెప్పింది అంగీకరించక పోవటం జరిగింది. దానిపై వారిచ్చిన సలహానే అంగీకరించటం జరిగింది. అంతకంటే వేరే మార్గం లేక పోవటంవల్ల దానినే ఎక్స్‌పెరిమెంట్‌గా తీసుకొని, ఫలితాలు ఏవిధంగా వుంటాయో చూసి, దానివల్ల ప్రభుత్వానికి నష్టం వుంటుందనుకొన్నప్పుడు, దానిపై తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పుడు ఒకటి రెండు సంవత్సరాలు చూశాక అవసరమయితే మార్పులు చేసుకొనటానికి అవకాశం వుంటుంది. అందువల్ల ఎక్స్‌పెరిమెంట్‌గానైనా సభ్యులు దీనికి అవకాశం యివ్వటం భావ్యమని నేను భావిస్తున్నాను. సభ్యులందరూ ఉదారంగా వుండి దీనిని అంగీకరిస్తారని నా అభిప్రాయం. టైర్స్ విషయంలోకూడ ఇప్పటికి ఉన్నట్లు అంగీకరిస్తే కష్టం కలిగినప్పుడు మార్పు చేసేటందుకు ప్రభుత్వం సిద్ధంగా వుంటుందని నేను ఆశిస్తున్నాను. టింబర్ విషయంలో లాస్ట్ పాయింట్ అని మొదట అనుకొన్నా తరువాత ఫస్ట్ పాయింట్ యట్ ది ఫారెస్ట్ లెవెల్ అనేది వుండటం అవసరం అని సెలక్టు కమిటీలో అనుకోవటం జరిగింది. ఆ విషయం బిల్లులో వున్నట్లు లేదు, దానిని పునరాలోచించాలని మనవి చేస్తున్నాను. సభ్యులకు, వ్యాపారస్థులకు, ఆర్గనైజేషన్స్‌కు అవకాశం ఇవ్వటంలో మంత్రిగారు ఉదారంగా ప్రవర్తించినందుకు, పార్టిభేధాలు లేకుండా అందరు సభ్యులు పరస్పరం సహాకరించుకొని చాలావరకూ అన్ని విషయాలలో ఏకాభిప్రాయానికి వచ్చినందుకు అందరకూ, మంత్రిగారికి నా ధన్యవాదాలు సమర్పిస్తూ సెలవు తీసికొంటున్నాను.

Sri C. D. Naidu.(Chittoor)–Mr. Speaker, Sir, I apologize for not being present in the House when my name was called. Sir, I thank the Chairman of the Select Committee for being very accomodative and reasonable throughout the Select Committee meetings. I consider that this piece of legislation is a very important legislation because it affects all the people in Andhra Pradesh, who are already over burdened with heavy taxation. In opposing this Bill, I am in a dilemma whether to blame the people who have elected the party in power or the Government itself. But I would consider it best to blame the Government because the people have elected them in the hope that they would do some good to the people and that they would not betray the confidence reposed in them. I think that the introduction of this legislation, proposing increased taxes, is against public opinion. The Government's idea is only taxation, increased taxation, heavy taxation, crushing taxation and taxation alone. Members of this House are very well aware how the people are reacting to this unbearable taxation policy. If only the members of the ruling party could really know the hardships of the common man, I am sure they would really oppose this Bill. When the sales tax was originally introduced, exactly in the year when Hitler invaded Poland in the year 1939, it was intended as a sort of compensation for the loss of revenue on account of prohibition. People then tolerated the tax because prohibition was considered a very good policy and that it would benefit the common man. But it has come to stay; not only that, it is increasing by leaps and bounds. My feeling is, and it was my argument even at the Select Committee stage, that because we are getting a revenue of Rs. 5 or 6 crores out of auction of sweet toddy shops, at least to that extent relief should be given, because the intention at the time of introduction of sales tax was only to off-set the loss of revenue. From the statement of the hon. Finance Minister, it is seen that the increase in revenue by this bill would be about Rs. 2.0 crores. But, my feeling is that it would be at least Rs. 5 or 6 crores.

Further, a special feature of this Bill is the introduction of a new Section 5–A in the Act. At the very outset, I say that the introduction of this new Section is inconsistent with the very preamble of the Bill, because the scope of the Bill is very limited. The Preamble reads only that it is either a sales tax or a purchase tax. But the tax that is contemplated under new Section 5-A is turnover tax or a tax on the income of the dealer or the trader. In this way, I believe that this new section 5 A is inconsistent with the very preamble of the Bill, because the tax mentioned in the Preamble has no reference to the tax mentioned in the new Section.

Further, Section 5–A is not very specific. Any legislation which is introduced in the Assembly should be specific and should be as clear as possible. According to Section 5–A, it is very doubtful whether a dealer who is having a turnover of more than Rs. 3 lakhs should collect 1/4 Np. in the rupee from the customer or whether he should himself bear it. This doubtful factor should be determined and cleared by the hon. Minister for Finance.

Another feature of the Bill is, and it is also doubtful, the intention of the Finance Minister seems to bring this Act into force from 1st April. . Any money bill, I am afraid, of the nature of a General Sales Tax Act cannot have retrospective effect. As presented now before the House, it is left to the discretion of the Government when to bring the Act into Force by means of a notification made in the Gazette. My submission is that a Bill, especially a general sales tax Bill can come into force only from the date of its passing in the House, because if it were to come into force with retrospective effect I think it defeats the purpose of the Bill, as the dealer who is asked to pay is only a collection agent in the Act and he cannot pay it from an anterior date not having himself collected it....

Sri K. Brahmananda Reddy:—Mr. Speaker, Sir: we have given an amendment saying that the Act comes into force from 1st August.

Sri C. D. Naidu :—That is allright then. Another important thing about the Bill is we have heard representatives of all traders. But this legislation really hits the consumer, and no representative of the consumers has been heard. For that the hon. Minister for Finance said that he represented the consumer. I also consider myself that I represent the consumer. But could the Finance Minister with his status, with his power and with his ambition to get as much money as possible for the exchequer, be really in a position to consider the real difficulties of the common man. That is why I said, the point of view of the consumer is not really taken into consideration, because the uniform taxation contemplated under the present amending Bill effects the common man in Andhra Pradesh. That is why I say it is opposed to public opinion.

It has been the view of all traders as also the view of the representatives on the Select Committee that the appellate authority should be in judicial hands. But here we find provision has been made for appeals to an officer in the same department. This, I think, is a lacuna and it has to be rectified, because it is very natural that if the same departmental officer should hear appeals against orders passed by officers of the same department, the officer hearing the appeals, I am afraid, cannot have the same mental make-up as a Judicail Officer would have, in deciding the matter judicially, reasonably, independently and dispassionately. In that way, it is very essential, in the interests of justice and in the interests of the traders as well, that the appellate authority should be in the hands of a judicial officer.

I might also suggest that the appeals can be filed in Sub-Courts of every District, so that they may be approachable easily by the traders and the officers would have a judicial outlook with regard to appeal matters.

In principle, I state that any taxation measure should exempt certain articles which have already met with excise duty. But here we find a number of articles which have met with excise duty being again taxed under the Sales Tax Act also.

The existing minimum is Rs. 10,000. At that rate, every trader who deals every day to the extent of even Rs.30 would come under this category. So I would suggest that this limit of Rs. 10,000 should be raised to Rs. 50,000 so that relief could be given to very petty shop-keepers.

There has been discussion about the abolition of check-posts and the argument on behalf of the Congress Party was it would check or plug evasion. But I find harassment at the check-post is very great. To the extent that we may plug, the harassment caused to traders is very much and is not commensurate with the difficulties that are being faced by the traders at the check-posts. A revolutionary change at the level of check-posts should be made so that the people or the traders or the small traders would be able to avoid the difficulties that are being expreienced by them at these check-posts.

Further, with reference to small manufacturers in the State, for example, manufacturers of radios in our State. if they purchase raw-materials in our State, there is 10% purchase tax. Again when they sell, there is a 10% tax, with the result that the prices of radios manufactured in Andhra Pradesh are higher than the prices of those manufactured either in Bombay or Madras. Such difficulties exist with regard to inter-State trade also. For instance, tyres and tubes. Even though the tax is reduced to 8% from 10%, it is only by presuming that the Madras State or the Mysore State also would increase it by 10%. But there is no certainty about it, and if we raise the tax, I believe that to the extent of such time that there is a rise in other States also, trade in this State would be affected, with the result that not only the Government loses the tax but also the trade will be heavily affected, because customers or consumers would purchase from the other States only, thereby affecting the trade of the State.

There is one more important thing. Every dealer whose turnover is more than Rs. 1 lakh has been asked to maintain stockwar registers. If a small shop-keeper whose turnover is more than Rs. 1 lakh is asked to maintain stockwar registers of the various articles that he deals in, it is not only cumbersome and inconvenient, but at the same time the procedure would give room or scope for harassment because it is practically impossible to maintain such stockwar registers of a mere hand-kerchief upto the highest quality of transistor readios that he may be dealing in. How to maintain so many stockwar registers every day in every month? This certainly causes great hardship and inconvenience to the dealers. This aspect of the matter should be considered with some sympathy.

In conclusion, with your permission, I appeal not only to the Finance Minister but all members of the Congress Party also to, consider the view-point of the really affected people, i.e., people here the common man. If it is possible, I request that this Bill may be postponed till such date that all the Finance Ministers of the Southern Zone meet in a conference and arrive at a uniform taxation policy applicable to all the States of Madras, Andhra Pradesh, Mysore, and Kerala, so far as general sales tax is concerned.

Thank you, Sir.

డా॥ టి. వి. యస్. చలపతిరావు:—అధ్యక్షా, గౌ॥ సి.డి. నాయుడుగారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వముయొక్క emblem పన్నులు వేయడంలా కనబడుతున్నదని చెప్పారు. అయితే పన్నులు లేకుండా పరిపాలించే ప్రభుత్వము, ప్రపంచములో మరెక్కడయినా ఉన్నదా? చాలా అభ్యుదయకరంగా progressive capitalism ఉన్నటువంటి అమెరికాలో పన్నుల విధానము లేకుండా పరిపాలన సాగుతుందా? మన మిత్రులకు ఆదర్శ దేశమైన సోవియట్ రష్యాలో పన్నులు లేకుండా పరిపాలన సాగించడానికి అవకాశం ఉన్నదా? ముఖ్యంగా మన భారత దేశానిని Welf..re State గా డిక్లేర్ చేసుకొన్నాము. మన దేశములో దరిద్రంతో బాధపడుతూ, నూటికి 60, 70 మందివరకు ఉన్న జనాభా నందరిని అతిశీఘ్రగతిని ఆర్థికంగా పైకి తీసుకువచ్చి Welfare State ను రూపొందించుకోవాలని నిర్ణయించుకొన్నప్పుడు పన్నులు లేకుండా పరిపాలన సాగించడానికి అవకాశం ఉన్నదా? ఒక వ్యక్తికి, కుటుంబానికి డబ్బు ఎట్లా అవసరమో Welfare State అనుకున్న ప్రభుత్వానికికూడ డబ్బు అంత అవసరము. మన developing economy ని చూస్తే ఇప్పుడు మన మూడవ ప్రణాళికలో సంవత్సరానికి 50 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉన్నది. దీనికంతటికి డబ్బు కావాలంటే ఈ సెషన్‌లో ఉద్దేశించిన పన్నుల రూపంలో కాకుండా ఇంకొక రూపములో ప్రభుత్వ ఆదాయానికి మరొక మార్గము ఏదైనా ఉన్నదా? అటువంటిదేదైనా ఉంటే ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా శ్రీ సి. డి. నాయుడుగారు సూచించిఉంటే తప్పక ఆలోచించడానికి అవకాశముండేది. అసలు వారి పార్టీ, లాండు రెవెన్యూయే పనికి రాదంటారు. బ్రిటిష్‌వారుకూడ లాండు రెవెన్యూ లేకుండా పరిపాలన చేసిన ఘటనలు లేవు. కనుక ఈ పన్నులు లేకుండా ఆర్థికాభివృద్ధిని పెంచడం సాధ్యమైన పని కాదని వేరుగా మనవి చేయవలసిన అవసరము లేదు. ఇప్పుడు అమ్మకము పన్ను retrogressive, out moded పన్ను అని అనేక మంది ఆర్థిక శాస్త్రవేత్తలు అభిప్రాయ పడ్డారు. కాని ఈనాడు చూస్తే దాదాపు ప్రపంచములోని 32 దేశాలలో అమ్మకం పన్ను అమలు జరుగుతోంది. సోవియట్ రష్యాలోకూడ అమ్మకం పన్ను turn over tax అను పేరుతో ప్రజలనుంచి వసూలు చేస్తున్నారు. మనకు ఈనాడు ఈ పన్నులద్వారా వచ్చే ఆదాయం మొత్తములో చూస్తే మన రాష్ట్ర ప్రభుత్వానికిచూస్తే 100కి 30 వంతులు. సోవియట్ యూనియన్‌లో turn over tax or sales tax నుంచి వచ్చేది 1949 లో total ఆదాయములో 59 నుంచి 60 వంతులు ఉన్నది. మనకు స్వరాజ్యం వచ్చిన ఈ పదహారుసంవత్సరములలో మన పంచవర్ష ప్రణాళికలద్వారా మొదటి ప్రణాళికలో 2,000 కోట్లు, రెండవ ప్రణాళికలో 4,800 కోట్లు, మూడవ ప్రణాళికలో 11,000 కోట్లు ఖర్చు చేయాలని ఉద్దేశించి ప్రణాళికలు వేసుకున్నాము. దానికి అందరు అంగీకరించారు. దానికి inflated, expanded cur,, ency సిద్ధాంతము కూడ అంగీకరించాము. అయినప్పుడు ఎక్కువ వేసి ప్రజలవద్ద అధికంగా ఉన్న ఈ expanded currency ని తిరిగి ప్రభుత్వము రాబట్టకపోతే ఈ దేశ ఆర్థిక వ్యవస్థ ఏమౌతుందని తిరిగి జ్ఞాపకము చేయవలసిన అవసరము లేదని అభిప్రాయ పడుతున్నాను. అందువల్ల పన్నులను సమర్థించటము ఎంత unpleasant అయినా దేశాభివృద్ధిని కాంక్షిస్తున్న

మనము సమర్థించితీరాలి. అవసరమైన పన్నులు వేసుకోవాలి. 'కష్టే ఫలే' అన్నారు. ప్రజలు కష్టపడుతున్నారు. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఎక్కువ కష్టపడుతున్నమాట నిజమే. అయితే ఈ expanded currency విధానంలో మధ్య తరగతి ప్రజలు కష్టపడవలసిన అవసరము ఉన్నదని సిద్ధాంతాల ద్వారా తెలుసుకొంటున్నాము ప్రపంచములోని అభివృద్ధి ప్రణాళికల చరిత్రద్వారా తెలుసుకొంటున్నాము. అలాంటప్పుడు మన వంతువస్తే భరించక తప్పుతుందా? ఈసందర్భములో 'no pains, no gains' అనే సిద్ధాంతాన్ని జ్ఞాపకం చేయవలసిన అవసరము లేదని అనుకుంటున్నాను. అయితే ఈ అమ్మకం పన్ను విధించుటకు 1935 ఇండియా చట్ట ప్రకారం హక్కు రాష్ట్రాలకు సంక్రమించింది. అప్పుడు Central Provinces Government వారు ప్రవేశ పెట్టారు. తరువాత ఈ నాటి స్వతంత్ర పార్టీ సంస్థాపకులైనటువంటి పరమపూజ్యులైనటువంటి శ్రీమాన్ రాజగోపాలచార్యులవారు మనమందరము మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు ప్రవేశ పెట్టారు. ఆనాడు prohibition వల్ల వచ్చిన నష్టానికి ఈ పన్ను ప్రవేశ పెట్టారు. ఇప్పుడు ఈ developing economy లో అతిశీఘ్ర గతిని మన దేశంలోనిదారిద్ర్యాన్ని నిర్మూలనం చేయాలని కంకణం కట్టుకొని ప్రధాని నెహ్రూ నాయకత్వం క్రింద పని చేస్తున్నటువంటి సమయములో ఏమంటున్నారంటే అప్పుడు ఈ పన్ను prohibition కోసం పెట్టాము, ఆ నష్టము ఇప్పుడు సారా పాపు అమ్మకము వల్ల పోతుంది, కనుక ఎందుకు ఈ పన్ను అంటున్నారు. కాని ఈ నాడు ప్రపంచంలోని 32 రాజ్యాలలో ఈ అమ్మకముపన్ను చాలా popular అయి మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే percentage కంటే ఎక్కువ వస్తోంది. అందువల్ల అమ్మకముపన్ను out moded అనుకోవడం వాస్తవమైన పరిస్థితి కాదని అభిప్రాయ పడుతున్నాను.

ఈ అమ్మకం పన్ను అమలులో, ముఖ్యంగా వర్తకలోకం ఆందోళన చెందిన మాట యథార్థమే. గత ఎన్నికలలో వర్తక సంఘము దగ్గరకు వెళ్ళితే ప్రతివారు గగ్గోలుపడి కాకిగోల చేశారు. ఈ ఆఫీసర్లు బాధ పెడుతున్నారని గోల పెట్టారు. దీనిని గురించి ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి మనవిచేస్తే వారు చెప్పారు దీనికి వెంటనే ఒక expert ను వేస్తున్నాను, ప్రభుత్వములో ఉండే ఉద్యోగస్తులలో ఎవరినైనా వేస్తే ప్రభుత్వానికి రాబడి తెచ్చే ఉద్యోగస్తులు చేసే అక్రమ పరిపాలన సమర్థించడానికి సిఫార్సులు చేశారని అభిప్రాయ పడవచ్చును, అలా కాకుండా మన పరిపాలనా యంత్రాంగంతో సంబంధంలేని అంతర్జాతీయ ఖ్యాతిగడించిన డా. లోకనాథంగారికి ఈ పని వప్పచెబుతున్నాను, అని చెప్పారు. డా. లోకనాథంగారు మన ప్రభుత్వానికే కాదు, మద్రాసు రాష్ట్రానికి కూడ సలహా ఇచ్చారు. అనేక రాష్ట్రాలకు సలహా ఇచ్చారు. వారు మన రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రదేశాలకు వచ్చారు. అన్ని వర్తక సంఘాల ద్వారా వినతి పత్రాలు పుచ్చుకొన్నారు. ప్రతి విషయం మీద వారు చర్చించి చివరకు ఒక సమగ్రనివేదిక ఇచ్చారు. ఈ నాడు మన ఆంధ్రప్రదేశ్‌లో అదృష్టవశాత్తు వర్తకులలో ఎక్కువ మంది యువకులు—B. Com, B.A, మొదలయినవి ప్యాసయినవారున్నారు.

వారు వెంటనే ఆ రిపోర్టును తెచ్చుకొని కూలంకషంగా పరిశీలించి, దాని మీద ప్రభుత్వం ఇచ్చిన సవరణలు, దానికి దీనికి ఎక్కడ వ్యత్యాసాలున్నవో పరిశీలించి, సుదీర్ఘమైనటువంటి చక్కటి ప్రణాళిక తయారు చేశారు. వారంతా వచ్చి సెలెక్టు కమిటీకి చెప్పుకొన్నారు. గత మే నెల 18, 19, తేదీలలో సెలెక్టు కమిటీ జరిగినప్పుడు వచ్చి ప్రతివారు నిర్భయంగా వారి మనస్సులో ఉన్నదన్నీ చెప్పారు. అక్కడ మీటింగులో ఉద్యోగస్థులు ఉండకూడదని కొందరన్నారు. ఉద్యోగస్థులు తప్పక ఉండాలని నేను మనవిచేశాను. అట్లాగే ఉద్యోగస్థుల సముఖాన, ఉద్యోగస్థుల మీదనే వారు ఆరోపణలు చేశారు. అవన్నీ మంత్రిగారు ఓర్పుతో, సానుభూతితో ఉదారంగా విని వాటిని సరిదిద్దటానికి ప్రయత్నం చేశారు. అలా ప్రయత్నంచేసి రూపొందించిన బిల్లే ఈనాడు మన ముందున్నది. ఏ శాసనమైనా పాలకులు, పాలితులమధ్య సంప్రదింపులు జరిగి వారికున్నటువంటి అభిప్రాయాలు ప్రతిఫలించిచేట్లు శాసనం ఏదైనా తయారు అయితే అది ఈనాడు మన శాసన సభముందు ఉన్నటువంటి అమ్మకంపన్ను సవరణ శాసనం అని మనవిచేయడం అతిశయోక్తి కాదు. అయితే కొందరు ప్రతిపక్ష సభ్యులు మినిట్ ఆఫ్ డిసెంట్ నోట్ ఇచ్చారు; కొంత వ్యతిరేకంగా మాట్లాడారు. ముఖ్యం ఉన్నంతవరకు పడిసెం ఉంటుంది అన్నట్లు—ప్రతిపక్షంగా ఉన్నంతవరకు—ఎంతో ఉదారంగా ఎకామడేటివ్‌గా మంత్రిగారు వ్యవహరించారని శ్రీ సి. డి. నాయుడుగారు, పూజ్యులైన విశ్వనాథంగారు మన మిత్రులు సర్వేశ్వరరావుగారు అందరూ ఒప్పుకొన్నప్పటికీ కూడ—చివరకు మినిట్ ఆఫ్ డిసెంట్ నోట్ పెట్టారు. విశ్వనాథంగారు ఇచ్చిన డిసెంట్ నోట్‌లో ఏమి చెప్పారంటే—తక్కువ ధర ఉన్న వస్తువులకు తక్కువ పన్నువుండి, ఎక్కువ ధర ఉన్నటువంటి వస్తువులకు ఎక్కువ పన్ను ఉన్నట్లయితే తక్కువ ధరగల వస్తువుకుపోయే కన్స్యూమర్స్‌కు చాలా లాభం కలుగుతుందని చెప్పారు. ఈ సందర్భంలో ఏది ఈక్విటబుల్ టాక్స్, ఏది ఈక్విటబుల్ టాక్స్ కాదు; అనే విషయం మీద డా. యాడమ్స్ అనే ఒక ఆథర్ చాలా చక్కగా చెప్పారు. తమ అనుమతితో అది యీ హౌసుదృష్టికి తెస్తున్నాను. ఆయన చెప్పిన వచనాలు ఇవి—

"But, in trying to devise adequate measures for administering the tax, one can be heartened by the words of Dr. Adams at the proceedings of the N. T. A :—

Taxes are as complex as life. The moralist calls for just taxes; but taxes cannot just be just. The administrator asks for simple taxes; but experience shows that they cannot simply be simple. Some politicians would mould taxes wholly in accordance with political expediency; but statesment realise that this in the long run would be impolitic. The businessman demands practical taxes; but financial history proves that it is impracticable to make them merely practical. The legalist wants taxes administered strictly according to law; but the records of the income tax and the property tax makes it clear that such taxes cannot be successfully administered by methods meticullously legal ".

అందువల్ల నేను మనవిచేసేది— ఏ పన్నుకూడ న్యాయమైనది, ఈక్విటబుల్ అని చెప్పటానికి ఎక్కడా లేదు. ప్రతి పన్నుకు ఏదో ఒక అభ్యంతరం వస్తుంది. పన్నులు లేని రాజ్యం కావాలంటే, ఇప్పుడు దేశమంతా కాలినడకన పర్యటిస్తూ ప్రజలను ప్రభోదిస్తున్న వినోభాబావేగారి యొక్క సర్వోదయ సిద్ధాంతాన్ని— అందరూ— అన్ని పార్టీలు అంగీకరించి సర్వోదయ సమాజాన్ని స్థాపించటానికి ఒప్పుకొన్నట్లయితే— అప్పుడు మాత్రమే ఏ పన్నూ అవసరం లేకుండా పోతుందని నేను అభిప్రాయ పడుతున్నాను. మనకు వెల్ ఫేర్ పరిపాలన కావాలనుకొన్నప్పుడు పన్నులు తప్పకుండా అవసరము. పన్నులు ఏవి ఈక్విటబుల్, ఏవి ఈక్విటబుల్ కావు అన్నదానిని గురించి నేను యిందాక మనవిచేసిన డాక్టర్ గోపాలమ్మగారియొక్క సూక్తికంటె నేను వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. మన రాష్ట్రంలో ఈ రోజున అమలులో వున్న అమ్మకపు పన్ను విధానంలో ఒక చిన్న లోపం లేకపోలేదు. లాండ్ టాక్సు వుంది; అది లాండ్ ఓనర్సు కట్టాలి. హౌస్ టాక్సు వుంది; అది హౌస్ ఓనర్సు కట్టాలి. ఈ అమ్మకపు పన్ను ఎవరు కట్టాలి? అమ్మేవారు కట్టాలా? అమ్మేవాడు ఎక్కడనుండి కట్టాలి? అతని జేబులో నుండి కట్టాలా? ఎవరికైతే అమ్ముతున్నాడో వాడిదగ్గరనుండి వసూలుచేసి కట్టాలి. రాజగోపాలచారిగారు యీ చట్టం పెట్టినప్పుడు— రిజిష్టర్డు డీలర్ అయినట్లయితే, అతడు తనదగ్గర కొనుక్కొన్నవానిదగ్గరనుండి టాక్సు వసూలు చేయటానికి అధికారం యిచ్చారు. అన్ రిజిష్టర్డ్ డీలర్ కు ఆ అవకాశం యివ్వలేదు. దానివల్ల జరుగుతున్నదేమిటో చెబుతాను. ఇప్పుడు నేను డీలర్ గా వున్నాను; ఒక మందు అమ్మటానికి నేను కూర్చున్నాను; నా దగ్గరకు వస్తువుకొనటానికి కన్స్యూమర్ వస్తాడు; వస్తువు ఖరీదు 3 రూపాయలు దీనికి పన్ను యిన్ని నయాపైసలు అని చెబుతాను; "ఎందుకండీ ప్రక్కకొట్టులో పన్నులేకుండా యిస్తున్నారు" అనిచెప్పి, ఆయన వెళ్ళిపోతున్నాడు. ప్రక్కకొట్టుకు బేరం పోతున్నదనే ఆదుర్దాతో నేను కూడ పన్నులేకుండా అమ్మటానికి నాపై కొంత వత్తిడి కలుగుతుంది. ఈ విధంగా వర్తకునిపై పన్నులేకుండా వస్తువులు అమ్మటానికి కొంత వత్తిడి కలుగుతుంది. అలా కలిగి, రోజుకు కొన్ని బిల్లులు యీ విధంగా చేస్తున్నట్లయితే, దానిని సప్రెస్ చేయాలని (హ్యూమన్ నేచర్ బట్టి) అతనికి ఒక విధమైన అభిప్రాయం కలుగుతుంది. ఎప్పుడైతే అతను సప్రెస్ చేస్తాడో, అప్పుడు అది ఇవేజన్ అవుతుంది. తేలు వెంబడే కాళ్ళజెర్రి వున్నట్లు— ఇవేజన్ అనగానే దానిమీద యాంటికరప్షన్ ఆఫీసర్ వస్తారు. అందువల్ల యీ లోపాన్ని తీసివేయటానికి రిటెయిలర్ కు సేల్సుమీద పన్నులేకుండాచేసి, హోల్ సేలర్సుఅండ్ మేనిఫేక్చరర్సు సేల్సుమీద పన్నువిధించేటట్లు చట్టం చేస్తే యీ ఇవేజన్ (నూటికి నూరుపాళ్లు పోతుందని నేను అభిప్రాయ పడనుగాని) చాలావరకు మినిమైజ్ అవటానికి అవకాశం వున్నదనే ఉద్దేశ్యంతోనే దాదాపు యిదివరకు సింగిల్ పాయింట్ షెడ్యూల్ లో లేనటువంటివాటికి 23 కమోడిటీస్ కు యిప్పుడు సింగిల్ పాయింట్ సిస్టమ్ పెట్టారు. ఇది మన మిత్రులు అభివృద్ధి అంటారా? అభివృద్ధి కాదంటారా? దీనివల్ల కన్స్యూమర్ కు, వర్తకునికి కూడ హెరాస్ మెంట్ సాధ్యమైనంతవరకు తీసివేయటానికి అవకాశం కలిగించినట్లు అవుతుందో లేదో కూడ ఆలోచించవలసి

వుంటుంది. ఈ అమ్మకం పన్నులో యీ ఒకలోపం వున్నది. ఎవరైతే పన్ను కట్టాలో అతనిమీద ఏ విధమైన అధికారం చెలాయించటానికి వీలులేదు. కొనుక్కొనటానికి వచ్చినవాడు నేను అమ్మకం పన్ను కట్టను అంటే కట్టాలి అనిచెప్పి, బెంచికోర్టులో ప్రాసిక్యూషన్ పెట్టటానికి వీలులేదు. ఆయన ప్రాపర్టి ఎటాచ్ చేయటానికి వీలులేదు. అది ఒకటే యిందులో ఎనామలస్ పొజిషన్. దానిని తీసివేయటానికి యిప్పుడు సింగిల్ పాయింట్ టాక్సు పెట్టారు. ధాన్యం, బియ్యానికి— హోల్ సేలర్ ఒక్కడే కట్టాలి. రిటయిలర్ కన్జూమర్ కు అమ్మినపుడు పన్నులేదు. కేవలం లోకనాథంగారు చెప్పినట్లు గుడ్డెద్దు చేలో పడ్డట్టు— తు. చ. తప్పకుండా యీ కమిటీవారు, యీ ప్రభుత్వం వారు సమున్నా చేశారా అంటే లేదు. ధాన్యం, బియ్యంపై పన్నుద్వారా దాదాపు 2 కోట్ల రూపాయలు మనకు వస్తున్నది. 2 కోట్ల, 45 లక్షల రూపాయల దాకా పోతోందని వారు చెప్పారు. ఇట్లాంటివి లేకుండా పోవటానికి వారు ఏమి చెప్పారు? డబుల్ పాయింట్ టాక్సేషన్ పెట్టమన్నారు అప్పుడు కమిటీ సభ్యులందరు అభిప్రాయపడింది ఏమిటంటే—(ది రెమిడీ మె ప్రూవ్ వర్స్ దేన్ ది డిసీజ్ The remedy may prove worse than the disease) అనగా రోగంకన్నా మందే ఎక్కువ బాధ పెడుతుంది; ఇవేజన్ పోకపోగా, హెరాస్ మెంట్ ఎక్కువవుతుందని మంత్రి గారికి సెలవిస్తే, వారు అంగీకరించి వర్తక సంఘాలనందరిని మీకు ఎవేజన్ ఉన్నదా, లేదా, అని అడిగారు. మనం వర్తక సంఘాలనుకూడ ఎప్రిషియేట్ చేయాలి. వారుకూడ ఒప్పుకొన్నారు. ఇవేజన్ లేదని మేము చెప్పము; బ్లాక్ షీప్ లేదని మేము చెప్పము; కాని దానిని అరికట్టటానికి మార్గము ఇది కాదని వారు అన్నారు. చెప్పండి—ప్రత్యమ్నాయ మార్గము అని వారిని ప్రశ్నిస్తే రెండు రోజులు వారు నిర్భయంగా అనేక మార్గాలుచూపించారు. ఆ సూచనలన్నింటి నుంచే యీ సవరణలు రూపొందించబడ్డాయి. ముఖ్యంగా ధాన్యం, బియ్యం ప్రతి మానవుడికి కావలసిన వస్తువులు కనుక, వీటిని గురించి కమిటీ దాదాపు మూడు నాలుగు సిట్టింగ్స్ లో బ్రహ్మాండమైన దీర్ఘోపన్యాసాలు, చర్చలు చేసి, అందరిని సంప్రతించి, చివరకు—లీగల్ యాస్పెక్ట్సుకూడ చూసి, ఎడ్వొకేట్ జనరల్ గారిని ఆహ్వానించి, వారి అభిప్రాయం తీసుకొని, యీబిల్లును రూపొందించారు అయినా, ఇది ఆచరణలోకి వచ్చేటప్పటికి ఇంకా కొన్ని చిక్కులు ఉండవచ్చును. ఈ బిల్లు అమలులోకి వచ్చినపుడుగాని అవి తెలియవు. ఈ బిల్లు పరఫెక్ట్ అని చెప్పి ఎవరు క్లయిమ్ చేయటం లేదు. కాని ఉన్న పరిస్థితులలో ఇది చాలా మంచిది. ఇదివరకటి దానికంటె చాలా ఇంప్రూవ్ మెంట్ అని నేను అభిప్రాయపడుతున్నాను. వెనక పట్టాభిగారు Democracy is only autocracy of the chosen few అని ఒక మాట చెప్పారు. కాని యీ బిల్లు రూపొందించిన విధానం చూసినట్లయితే ఆ సూక్తి వర్తించదు. ఎవరైతే దీనివల్ల ఎఫెక్ట్ అయి బాధలు పడుతున్నారో, వారందరిని పిలిచి, వారి అభిప్రాయాలు కూలంకషంగా తెలుసుకొని వాటన్నింటినికూడ పొందుపర్చటానికి అవకాశం ఉన్నంతవరకు పొందుపరచి తయారు చేసినటువంటి బిల్లు ఇది. అందువల్ల నేను దీనిని హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. వర్తకసంఘాలను బాధిస్తున్న

మరొక విషయం—ఈ పెనాల్టీలు. మొదటి బిల్లులో 7 టైమ్స్ పెట్టారు. ఏదైనా పొరపాటుగా కనుక అయితే అసలు పెనాల్టీయే లేకుండా సెలక్టుకమిటీ వారు చేశారు. ఇది అభివృద్ధి అంటారా? కాదంటారా? విల్ ఫుల్ గా కనుక చేసినట్లయితే—7 రెట్లుగా ఉన్న దానిని, 3 రెట్లకు తగ్గించారు. 50 పర్సెంట్ కు మించి రిలీఫ్ వచ్చింది. అయితే అదే పనిగా నేరం చేస్తూపోతున్నవారికి 5 టైమ్స్ వేయమన్నారు. పెనాల్టి గురించి ఎవరు జడవాలి? నేరం చేయాలనుకొనేవాడు, చేయబోతున్నవాడు జడవాలి కాని, అందరూ నిజాయితీగా ఉండి, వారు రిటరన్స్ పంపించుతున్నట్లయితే ఆఫీసర్ కరప్టు అయినాకూడ పెనాల్టీలు విధించటానికి వీలుండదు. అయితే ఈ సందర్భంలో మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే—3 టైమ్స్, 5 టైమ్స్ అన్నదానిని—నాట్ ఎక్సీడింగ్ 3 టైమ్స్, నాట్ ఎక్సీడింగ్ 5 టైమ్స్ గా పెట్టటానికి మంత్రిగారు అంగీకరించి చేసినట్లయితే—ఇంకా ఇది చాలా మిటిగేట్ అవుతుంది; వారిని ఏ విధంగాను హెరాస్ చేయటానికి అవకాశం ఉండదు. విశ్వనాథంగారు, సి. డి. నాయుడు గారు యీ ట్రిబ్యూనల్స్ గురించి సెలవిస్తూ, ఎపలేట్ అథారిటీస్—జ్యుడిషియల్ జస్టిస్ మంచిది కాని—ఎడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ మంచిది కాదన్నారు. నేను అసిస్టెంట్ కమీషనర్స్ డిస్పోజ్ చేసిన కేసులు అనేకం చూశాను. ఎడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ లో అసిస్టెంట్ కమిషనర్స్ అంతాకూడా వారి క్రింది ఆఫీసర్స్ వేసిన తీర్పులను అనేకం రివర్స్ చేసిన ఘటనలు రికార్డులో ఉన్నవి. హయ్యెస్ట్ ట్రిబ్యునల్ లో జ్యుడిషియల్ ఆఫీసర్స్ కూడ ఉన్నారు. ఇన్ కమ్ టాక్స్ సిస్టమ్ లో కూడ అదే విధంగా ఉంది. ఈ విధానాన్నే ఇందులో పొందుపరచారు. విశ్వనాథంగారు చెప్పింది చాలా ఐడియల్ గా ఉండవచ్చును. కాని ప్రాక్టికల్ గా ఉండదేమో. నేను ఇందాక మనవిచేసిన డాక్టర్ యాడమ్స్ గారి కొటేషన్ బట్టి చూసినట్లయితే అది అంతఅవసరం కాదేమో, అవసరం అయితే, విశ్వనాథంగారు ఎప్పుడు సూచించినప్పటికీ మంత్రిగారు ఒప్పుకొంటారు. బ్రహ్మానందరెడ్డిగారు చాలా ఎకామడేటివ్ మూడ్ లో ఉన్నారని విశ్వనాథంగారే చెప్పారు. అంతకంటె బ్రహ్మానందరెడ్డిగారికి గొప్ప కాంప్లిమెంట్ అవసరంలేదని నేను అనుకొంటున్నాను. వర్తకలోకం యీ బిల్లు వచ్చినతర్వాత మళ్ళీ వీటి కాపీలు చూసుకొని చాలామంది వారియొక్క సంతృప్తి వెలిబుచ్చటం జరిగిందనే విషయంకూడ నేను సభవారికి మనవిచేయవలసిన అవసరం ఉంది. అయితే వర్తకలోకాన్ని ఆందోళనపరచే ఒకటి రెండు పాయింట్స్ ఉంచే ఉండవచ్చును. నూటికి నూరు పాయింట్స్ అందరూ కోరినట్లుగా ఉండకపోవచ్చును. మంత్రిగారిని యీ సందర్భంలో తమద్వారా ఒక విషయం కోరుతున్నాను. మరొక విషయం వర్తకలోకాన్ని ఆందోళనపరుస్తున్నది. దొంగ ఎకౌంట్స్ పెట్టేవారిని పట్టుకొన్నట్లయితే 5 వేల రూ.ల బహుమతి ఇస్తామని అంటున్నారు. వర్తకులు తమ గుమాస్తాలను తీసివేస్తే—లేక పోటీదారుడు ఆ వర్తకునిదగ్గర ఉన్న గుమస్తాను తీసుకొని "ఫలానా ఇన్ ఫర్మేషన్ నీవు ఇస్తే నీకు 5 వేల రు.ల బహుమతి వస్తుందని" చెప్పే అవకాశం ఉంటుంది. అది హరాస్ మెంట్ కు దారితీయటానికి అవకాశం ఉంటుంది.

దొంగ ఎకౌంట్స్ పట్టుకోవద్దని నేను చెప్పటం లేదు. అది నెగటివ్‌గా పెట్టే దానికంటె — పోజిటివ్‌గా పెట్టమని నేను కోరుతున్నాను. పంచాయితీలలో విలేజ్ లేవెల్ వర్కర్స్ బాగా పనిచేస్తే— బాగా పనిచేసినవారికి వెయ్యి రు.లు బహుమతి ఇచ్చినట్లుగా ప్రణాళికామంత్రిగారు చెప్పారు. అదేవిధంగా వ్యవసాయదారులలో హెచ్చు అధికోత్పత్తి చేసినవారికి, లేక బాగా ఎక్కువ చెఱకు పండించినవానికి ఇంత బహుమతి ఇస్తామని అంటున్నారు. అట్లాగే ఎస్.జి.ఒ లకు కూడ ఇవ్వాలనిచెప్పి, స్పీకర్‌గారు బెజవాడలో జరిగిన సభలో చెప్పారు. కాబట్టి ఈ నెగటివ్‌గా ఉన్న జి. ఒ రద్దుచేసి (అంటే, దొంగ ఖాతాలు పట్టి అప్ప జెప్పేవారికి 5 వేల రు. బహుమతి ఇస్తామనే జి. ఒ రద్దుచేసి) ఏ వర్తకుడైతే పన్నును సక్రమంగా నూటికి నూరుపాళ్లు వసూలు చేసి సక్కగా ఎకౌంట్స్ అన్ని మెయిన్‌టెయిన్ చేసి 10, 20 ఏళ్లుగా డిపార్టుమెంట్ యొక్క ఎప్రిసియేషన్ పొందుతున్నాడో, ఆ వర్తకుడికి ప్రతిసంవత్సరం ఇంత బహుమతి ఇస్తామని జి. ఒ పెడితే దానివల్ల చాలా ఎఫెక్ట్ ఉంటుంది అని నేను మనవిచేస్తున్నాను. "మంత్రి బ్రహ్మానందరెడ్డిగారంటే మీకు తెలియదండి; వారు ఏమి చెప్పినా వినరు" అని నన్ను బెదరకొట్టారు. కాని జరిగింది క్వయిట్ అపోజిట్. వారు ప్రతిదీ విన్నారు. ఇంత ప్రజానురంజకంగా, ప్రజామోదకరంగా, యీ బిల్లును పైలట్ చేసి యీ సభలో పెట్టినందుకు వారు మిక్కిలి అభినందనీయులు. గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ పిల్లలు లేనివారు కనుక మంత్రిగారికి పిల్లల కష్టం తెలియదు అన్నారు. పాలడబ్బాలమీద పన్నులేదు. గ్లాక్సో ఫుడ్, డ్యూమెక్స్ యివన్నీ అసలే దొరకక black market లో బాధపడుతున్నారు. ఇలాటి పాలడబ్బాలమీద పన్ను ఎందుకు అంటే— పాలడబ్బాలమీద పన్ను తీసివేశారు. Cottage industries మీద ఉన్నదేమోనని గోపాలకృష్ణయ్యగారు ఆందోళన పడుతూ చెప్పారు. Cottage industries అన్నిటికి full exemption ఎక్కడా పన్నులేదు. లోకనాథన్‌గారు recommend చేశారు. Cottage industries కు exemption వద్దు, ఆయిల్ ఘనీస్, మొదలైన అన్నింటిమీద tax వేయమని చెప్పారు. ప్రభుత్వం పుట్టించే cottage industries తో అందువల్ల వాటిమీద exemption లేకుండాచేయడం ధర్మం కాదు అంటే వెంటనే పన్ను తీసివేశారు. దానిని private sector కు కూడ extend చేస్తారనే ఆశాభావం మాకు లేకపోలేదు. అనేక అభ్యుదయకరమైన మార్పులతో ఈ బిల్లును సెలక్టు కమిటీ రూపొందించి సభవారికి నివేదించడం జరిగింది. దానిని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. బలపరచవలసిందిగా అందరికీ విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ నార్త్):—అధ్యక్షా, ఈ బిల్లులో ఎక్కడో కొద్దో గొప్పో సదుపాయం జరిగింది, ఎక్కడ ఒకటి రెండు పాయింట్లలలో అధనంగా యిబ్బంది వచ్చింది అని కాకుండా total effect of the Bill చూడాలని చెపుతున్నాను. బ్రహ్మానందరెడ్డిగారు చాల accommodative గా ఉన్నారని చాల concessions యిచ్చారని వారు యిచ్చిన printed ఉపన్యాసంలోకూడ ఉన్నది. కాని బ్రహ్మానందరెడ్డిగారు చేసిన పని ఏమిటంటే

కత్తెర పీకకు తగిలించి బాబోయ్, అనేటప్పటికి జేబుకు తగిలించారు. స్థలం మారింది. అసలు ఉద్దేశ్యం జేబుకు తగిలించాలనే కాని పీకకు పెడితే గాని బాబోయ్ అనరు. చలపతిరావుగారు చెప్పినట్లు ప్రపంచంలో ఎక్కడా పన్నులు లేకుండా ప్రభుత్వం నడవదు. పన్నులు వద్దని కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ చెప్పలేదు. అయితే ఆ పన్ను ఎంతవరకు వేయాలి, ఎవరిమీద వేయాలి, ఏవిధంగా వేయాలి అనే దానిలోనే మీకు మాకు తేడా. ఈ బిల్లు వల్ల అదనంగా వచ్చే రెవెన్యూ రెండు కోట్ల రూపాయలు ఉంటుందని చెప్పారు. అది మాత్రం వాస్తవం కాదు అని నా ఉద్దేశ్యం. Taxation ప్రతిపాదనలు వచ్చినప్పుడల్లా చెప్పినదానికన్నా 1½ times, 2 times ఎక్కువ ఉంటుంది. ఏ taxation Bill అయినా చూడండి. First schedule 1 to 14 items పైన. 7 న. పై. చొప్పున యిప్పుడు అమలులో ఉన్నది. అది 10 నయాపైసలు చేయబోతున్నారు. దానిని మేము oppose చేయలేదు. ఇదంతా డబ్బు ఉన్నవాళ్ళు కొనుక్కునే మోటారు కారులు, రెఫ్రిజిరేటర్లు మీద వేసినా యిబ్బందిలేదు. బంగారంమీద ½ నయాపైస గాక 25 నయాపైసలు వేసినా మాకు ఏమి అభ్యంతరంలేదు. Precious stones మీద వేసినా మేము oppose చేయము. అలాగే ఇంకా కొన్ని వస్తువులు ఉన్నాయి. ఈ 14 కాకుండా Schedule Items 40, 42, 45, 46, 51, marble articles, playing cards మొదలైనవి 5 నయాపైసలు ఉంటె 7 నయాపైసలు చేశారు. Schedule క్రింద 86 items ఉన్నాయి. అందులో nearly 30 items పైన 45% చొప్పున tax పెరుగుతోంది. లెక్కవేస్తే మనకు మొత్తం వచ్చేటటువంటి ఆదాయం 11 కోట్లు అనుకొంటాను. క్రొత్తగా taxation పెంచినందువల్ల దాదాపు 80% రాబోతున్నది. దాదాపు రెండు కోట్లు మూడు కోట్ల మధ్య వస్తుంది. బ్రహ్మానందరెడ్డిగారు చెప్పినట్లు 2 కోట్లు కాకుండా అదనపు పెంపుదలవల్లనే యింకా హెచ్చు వస్తున్నది. అంతేకాకుండా క్రొత్తది ఒకటి తెచ్చి పెట్టారు. $\frac{1}{4}$% turnover పైన tax ఇది యింతకుముందులేనిది క్రొత్తగా వచ్చింది. వద్దని అనము. Concession యిచ్చాము అన్నారు. 2 లక్షలు అని చెప్పాము, సెలక్టు కమిటీలో చాల దీర్ఘ చర్చ జరిగింది, అందువల్ల 3 లక్షలు చేశాముఅన్నారు. 3 లక్షలుచేసినదానివల్ల కోటి రూపాయలు వస్తుందని అంచనా వేశాము అని నా ఉద్దేశ్యము. ఈ Concession వల్ల 10, 15 లక్షలు తగ్గితే తగ్గవచ్చు. కనీసం 80, 85 లక్షలు వస్తుంది. ఇది కలుపుకున్నా మూడుకోట్లు అయింది. ఇదే కాకుండా question of evasion ఉన్నది. Evasion ను plug చేయడానికి కావలసిన చర్యలు తీసుకోబడ్డాయి. Advocate General యిచ్చిన అమూల్యమైన సలహాలవల్లగాని, మనంఅంతా చర్చించినందువల్ల గాని మొత్తం మీద evasion ఎక్కడ ఉన్నదనే దానిలో ప్రభుత్వానికి ప్రతిపక్షానికి పెద్ద తేడాలేదు. అది ముఖ్యంగా మిల్లర్లు చేసే విషయం. వారివల్లనే ఎక్కువ evasion జరుగుతున్నది. అది plug చేయడానికి ఎక్కడా మాకు మార్గం కనబడడంలేదు అని చెప్పారు. కావాలంటే rules యింకా పకడ్బందీగా పెట్టుకొని డిక్లరేషన్ ఫారాలు మొదలైనవి యిష్టంవచ్చినట్లు అన్నీ పెట్టి బంధించవచ్చు. ఆ విధంగా రెండుకోట్ల రూపాయల evasion ను plug చేయడానికి వీలు అయి

నట్లయితే చాలమంచిదని చెప్పాము. ఆ రెండుకోట్ల evasion plug చేయడానికి తీసుకొనే చర్యయొక్క పర్యవసానమే ఈ double point tax. Double point tax అనగానే దేశమంతా. గగ్గోలు పుట్టింది. దానిలో అంతావస్తారు: Smallest dealer కూడ వస్తాడు. Turn over తో నిమిత్తం లేకుండా ప్రతి dealer registration చేసుకోవలసిందని చెప్పారు. తీసివేశాము అని చెపుతున్నారు. ఏమి తీసివేశారు. అంతకుముందు ఉండే యిబ్బందులు ఏమైన తీసివేశారా? రూ. 7,500 వరకు మినహాయింపు అని పాత statusquo maintain చేశారు. రూ. 7,500, అంతకు పైన turnover ఉంటే registration చేసుకోవాలి. 10 వేల turnover ఆపైన మామూలుగ tax. ఇచ్చిన concession ఏమిటి అని అడుగుతున్నాను. రెండు విషయాలు దృష్టిలోకి తీసుకోవాలి. బ్రహ్మానంద రెడ్డిగారు యిచ్చిన ఉపన్యాసంలో 5,6 పాయింట్లు ఉన్నాయి. అందులో consumer మాత్రం రాలేదు. కమ్యూనిస్టులకు opposition లో కూర్చుని జనాన్ని రెచ్చగొట్టడమే పని అని మామూలుగా అంటారు. Progressives అని చెప్పేటప్పుడు consumer point of view లో ఆలోచించాలి. Consumer అంటే 1 to 14 items వాళ్ళ విషయం అవసరం లేదు. రూ. 14000 లు పెట్టి కారు కొనుక్కున్న అయన రూ. 400, 500 additional tax చెల్లించమంటే చెల్లించగలడు. 100 కి 75 మందిఉన్న తక్కువ ఆదాయం కలిగిన జనాభా యిప్పటికే అనేకరకాలైన పన్నులవల్ల సతమతమవుతున్నారనే విషయం అందరికీ తెలుసు. ప్రభుత్వ పక్షం కూడ ఒప్పుకుంటుంది. దాదాపు రూ. 200 కోట్లకు పైగా central tax పడుతోంది. నిన్న non-agricultural land tax తెచ్చిపెట్టాము. ఇటు States, Centre క్రొత్త పన్నులు తీసుకువచ్చి పెట్టిన దానివల్ల వెన్ను విరిగే పరిస్థితిలో ప్రజానీకం ఉన్నది అంటే-ఏమీ ఫరవాలేదు అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుపుతున్నాము అంటారు. నేను ఒక ఉదహారణ చెపుతున్నాను. మీరు తీసుకోండి, తీసుకోకపోండి. బెజవాడ పట్టణంలో నేను రోడ్డు మీద ఉండి సంతకాలు పెట్టించాను. ఈ పన్నుల భారం వల్ల, ఈ ధరల పెరుగుదలవల్ల ఎంతజనాభా బాధ పడుతున్నారు, ఏరకంగా జనం ప్రభుత్వానికి చెప్పుకోవాలి అని, ఈ గజేంద్ర మోక్ష కార్యక్రమాన్ని ఎంత కాలం సాగించాలో వాళ్ళకు అర్థంకాక సంతకాలు పెట్టమంటే కొన్నిపందలు వేలమంది నన్ను ప్రశ్నించారు. ఇది మామూలే అంటే నేను చెప్పలేను. ఒక్క రోజున 10 వేలమంది సంతకాలు నేను పెట్టించాను, కాలితోను వేలితోను ముద్రలు వేశాము అనుకొనేరు. పొరపాటు. వాస్తవమైన సంతకాలు ఒక్క రోజున 10 వేల సంతకాలు జరిగినాయి. ధరలను అదుపులో పెట్టమని, పన్నులభారం తగ్గించమని. బెజవాడ జనాభా 2 లక్షల 30 వేలు. 2 లక్షల 30 వేలులో Adult population లక్షచిల్లర అందులో 50% of the adult population సంతకాలు పెట్టారు. ఈ సంతకాలవల్ల ఏమిలాభం? వాటివల్ల సంజీవరెడ్డిగారు మామాట వింటారు అంటే వెయ్యి దఫాలు పెడతాముఅన్నారు. ఇది జనంయొక్క అభిప్రాయం. 50 వేలమందీ కమ్యూనిస్టులు కాదనుకుంటాను. బెజవాడలో 50 వేలు adult population కమ్యూనిస్టుగానే ఉన్నదని మీరు ఒకవేళ అంటే నాకు చాల గర్వించదగ్గవిషయం. చాలమంది కాంగ్రెసువాదులు దానిమీద పెట్టారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పన్నులు తగ్గించమని చెబితే 50 వేలమంది ఏమిటి ? 50 లక్షలమందిచేత పెట్టించుకు వస్తాను. మీరు నేనుకూడ పెడతాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— పన్నులు తగ్గించమని కాదు. పన్నులు హెచ్చించవద్దని.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అధ్యక్షా, ఈమధ్య పత్రికలలో ఒక కార్టూన్ వేశారు. సంతకాలు పెట్టి మంత్రిగారివద్దకు తీసుకెళ్లారట. మంత్రిగారు కూడా దానిలో సంతకంచేసి తిరిగి యిచ్చేశారట. సంతకాలు పెట్టడానికి ఎవరు వద్దుఅంటారు?

శ్రీ టి. పోతరాజు :—ప్రజలలో కూడా తెలివిగలవారున్నారు. వారు కూడా మంచి చెడ్డలు పరిశీలించగలరు. వారి క్షేమం తెలియదనుకోవడం పొరపాటు. ఈ ప్రభుత్వం నడవాలి, ముందుకు వెళ్లాలి, దేశం అభివృద్ధి చెందాలి అని కాంక్షించే ప్రజానీకం అత్యధిక సంఖ్యలోవున్నారు. పన్నులు వేయవద్దని ఎవరూ అనరు. కాని ఎక్కడెక్కడ, ఏవిధంగా పన్ను వేయాలనేది ప్రధానంగా ఆలోచించాలి. దురదృష్టవశాత్తు మంత్రులు పూరిగుడిసెలు ఎప్పుడూ చూడరు. అందువలన వారు పడేబాధలు వారికి తెలియవు. క్షమించాలి యిలా అంటున్నందుకు. బయటకువస్తే వారికి పేదలుపడేబాధలు తెలుస్తాయి. 'కన్స్యూమర్ ' అంటే 75 % వున్న ప్రజానీకానికి ఇది వర్తించబోతున్నది. వీరంతా సామాన్యమైన వారు, దీనిని భరించలేని స్థితిలోవున్న వారు. నేను యిందాక చెప్పాను యీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం గురించి. 'కట్టెల మీద పెంచేస్తాము, పెంచేస్తాము'అని అధికారంలోవున్న వారు అనడం, ప్రజలలో 'వద్దు, వద్దు బాబోయ్' అనడం 'అయితే వున్నచోటనే వుండండి' అని తిరిగి అనడం, అలగే అన్ని వస్తువుల విషయంలోనూ చేస్తున్నారు. జీవన ప్రమాణం రోజు రోజుకు పెరిగిపోతున్న యీ సమయంలో కన్స్యూమర్ జీవించడానికి గాను కొంత వారికి కన్సెషన్ యివ్వవలసిందిగా అమెండుమెంటు ఇచ్చాము. మా అమెండుమెంట్సు ఆమోదించడానికి ప్రెస్టిజ్ అడ్డంవస్తే ప్రభుత్వమే అమెండు మెంట్సు తీసుకువస్తే బాగుంటుంది. ఆ విషయాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రజల నిత్యావసర వస్తువులైన కిరోసినాయిల్ చార్ కోల్ వంటి వాటిపై దీనిని విధిస్తున్నారు. ఇది న్యాయమైన విషయం కాదు. దీని వలన 3,4 కోట్ల రూపాయలవరకు వస్తుందని నా అభిప్రాయం. వారు కూడా లోపలికి ఆ విషయాన్ని ఒప్పుకుంటారు. అందులో ఒక కోటి రూపాయలు తగ్గిస్తే ప్రజలంతా వారి వెనుకే వుంటారు, బ్రహ్మానందరెడ్డి గారికే జై అంటారు.

ఇంక స్మాల్ డీలర్స్ విషయం వుంది. లోకనాథన్ రిపోర్టు ప్రకారం 50 వేలలోపల టర్నోవర్ వున్న వారు 75 % వరకు అసెసీస్ వున్నారు. వారి వలన వచ్చే ఆదాయం 10 % వుంటుంది. 25 వేలు వున్నవారు 57 % వుండ వచ్చు. వీళ్లు రోజుకు 60 రూపాయలు సంపాదిస్తే, కొట్టు అద్దెలు మిగతా

ఖర్చులు పోగా యింక ఎంత వారికి మిగులుతుందో బ్రహ్మానందరెడ్డిగారికి తెలియని విషయం కాదు. నాకు తెలిసినంత వరకు రూపాయికి అణా కంటె ఎక్కువ వారికి మిగలదు. ఉదాహరణకి పంచదార తీసుకోండి. కంట్రోలు రేటు 114 రూపాయిలు. 116 రూపాయలకు వారు అమ్మాలి. దానిలో రూపాయున్నరకంటే ఎక్కువ వారికి మిగలదు. ఇటువంటి స్వల్ప ఆదాయాలు వచ్చే వారిని దీని నుండి మినహాయించాలి. వీరు సేల్సు టాక్సు ఎక్కడ నుండి కట్టాలి, కన్స్యూమర్స్ నుంచి వారు వసూలు చేయలేరు. ఇందులో నుండే కొట్టు అద్దెలు కట్టుకోవాలి. కనీసం 20 వేల వరకైనా దీనిని వర్తింప జేయకుండా చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. బ్రహ్మానందరెడ్డిగారి రిపోర్టులో డైవర్షన్ ఆఫ్ ట్రేడ్ గూర్చి చెప్పారు. దీనిలో టైర్స్, ట్యూబ్స్ గూర్చి ఆలోచించవలసి యున్నది. మద్రాసులోను, యిక్కడ వున్న పర్సెంటేజి ప్రకారం చూస్తే 11 రూపాయల 77 నయాపైసలు యిందులో తేడావస్తున్నది. పదివేల రూపాయిలు పెట్టుబడి పెట్టి లారీలలో అక్కడ నుండి తీసుకొచ్చి బెజవాడలో అమ్ముకుంటున్నారు. దీని వలన ప్రభుత్వానికి రావలసిన ఆదాయం ఎంతపోతున్నదో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. దాదాపుగా ప్రతి దానిలోను 6 రూపాయిల కంటె ఎక్కువ యిక్కడ వారికి మిగులుతుంది. కనుక దీనిలో ఎక్సైయిజ్ డ్యూటీ తీసివేయడమూ, లేక 5% కు అయినా ఆమోదించడమో చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. రామగోపాల్ రెడ్డి (మైదారం):—అధ్యక్షా, ఇప్పుడే విజయవాడపట్నంనుండి వచ్చినవారు ఎన్నో సంతకాలు చేయించినట్లుగా చెప్పారు, అదేమి వైష్ణవ మాయయో తెలియదు, సంతకాలు కమ్యూనిస్టులకు పెడతారు, ఓట్లు మాత్రం కాంగ్రెసుకు వేస్తారు.

ఇంక ప్రస్తుతం మనముందు వున్న అంశములు పరిశీలించినప్పుడు యీ సేల్సు టాక్సు వలన మూడు కోట్ల రూపాయిలు అదనంగా ప్రజలపై భారంగా పడబోతున్నదనే విషయం అందరికీ తెలిసినదే. ఇది కన్స్యూమర్స్ ప్రొడ్యూసర్ పై పడుతుంది తప్ప, వర్తకునిపై ఏమీ పడదు. రోజు రోజుకు మన దేశంలో పరోక్షపు పన్నులు ఎక్కువ అయిపోతున్నవి. సెంట్రల్ బాడ్జెటులోని 300 కోట్ల రూపాయిల టాక్సెస్‌లో 70 కోట్ల రూపాయిలు మాత్రమే ప్రత్యక్ష పన్నులు తక్కిన 230 కోట్లకు పరోక్షపు పన్నులు వున్నవి. ఈ పరోక్షపు పన్నుల వలన ధరలు మరీఎక్కువగా పెరిగిపోయాయి. తత్ఫలితంగా ప్రజలలో అసంతృప్తి పెరిగినది. ఒక వైపున దేశం చైనాదురాక్రమాణవలన అత్యవసర పరిస్థితిలో వున్నది. ఇటువంటి సమయంలో దేశం మరింత భారాన్ని మోయడం అవసరం కావచ్చును. ఈ స్థితిలో ప్రభుత్వం యిన్‌డైరెక్టు టాక్సెస్ విధించడం గాకుండా డైరెక్టుటాక్సెస్ విధించే పద్ధతిని అవలంబిస్తేనే బాగుండేది. సమాజంలో పన్నుల భారం మోసేవారిపైన పన్నులు వేస్తేబాగుంటుందో అనే విషయం ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. డీలర్స్‌ను హరాజ్ చేసే పరిస్థితిగురించి మిత్రులు కొంత మంది

చెప్పారు. ఇది కూడా అవినీతి క్రిందకే వస్తుంది. దీనిని ఆపడానికి తగు చర్యలు తీసుకోవాలి.

డబ్బు యిచ్చేవారియందు దయా దాక్షిణ్యాలతో ప్రభుత్వ అధికారులు మెలగాలి. కొన్నికొన్ని డిపార్టుమెంటులు మంచిగానే వుంటున్నాయి కాని యీ డిపార్టుమెంటులో హరాస్‌మెంట్ బాగా వున్నది. వీరు లారీని 4 గంటలసేపు ఆపేస్తారు. నాలుగు గంటలసేపు లారీ ఆగితే లోడుతో ఉన్నలారి టైరులు చెడుతోయి, పాడై పోతుంది. ఆఫీసర్లకు తగు ఆదేశాలు ఇచ్చి వారి ప్రవర్తనలో తగుమార్పులు కలుగజేస్తేం బాగుంటుంది. Turnover మూడు లక్షలు దాటిన తరువాత టాక్సులో ఒక నయాపైసా రూపాయికి యెక్కువ యివ్వాలన్నారు. ఇట్లా ఇది సాధ్యంకాదని ఇది పరోక్షపన్ను ఎవరివద్ద నుండో వసూలు చేయవలసి వది. ఇట్లాం యివ్వాలంటే సాధ్యంకాదు. ఇది ఆదాయపన్నుకాదు. మూడు లక్షల టర్నోవరు దాటిన తరువాత వచ్చే business మీద అధిక పన్నుచేయడం సమంజసం కాదు. 5 రెట్లు పెనాల్టీ వేయాలన్నారు. దానికి ప్రతిపక్ష సభ్యులు చాలా సంతోషపడుతున్నారు. ప్రాక్టికల్‌గా 5 రెట్లు పెనాల్టీ వేస్తే ఒక రెట్టింపు కూడ కలెక్టు అవ్వడంలేదు. మంత్రిగారి దగ్గర ఫిగర్సు వుండవచ్చు. సాధారణంగా ఇవేడ్ చేస్తారు. లిటిగేషనుకు దిగుతారు. దొంగతనంచేస్తే 20 ఏళ్ళ శిక్ష ఎందుకు వేయకూడదు ? రెండు సంవత్సరాలే ఎందుకు వేయాలి ? రెండు సంవత్సరాలు వేస్తే ఇంతలో ఇతని నడవడి మార్చుకుంటాడని, అందుకు ఆ రెండు సంవత్సరాలు చాలునని. 5 రెట్లు వేస్తే భారం చాల అవుతుంది. న్యాయంకాదు. రెండురెట్లువేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. వంద రూపాయలు కట్టేవారు రెండు వందలరూపాయలు penalty కడతారు కాని కోర్టులకు పోరు. దయచేసి మంత్రిగారు 2 టైమ్సుచేసి డిస్క్రీషను కూడ అపెలెట్ అథారిటీకి యివ్వాలని మనవిచేస్తున్నాను. అపెలెట్ ట్రిబ్యునలుకు యీ కేసులు వినడానికి అధికారంలేదు. ఆఫీసరులకే అధికారం వుంది అంటున్నారు. ఎక్జిక్యుటివ్ జుడీషియరీగా మారి నిర్ణయాలు చేసేటప్పుడు చిక్కులు వస్తున్నాయి. ఎంతమంచి ఎక్జిక్యూటివ్ ఆఫీసరు అయినా ఆథోరటీ, ట్రెయినింగు లేదు కనుక జుడీషియల్ ట్రిబ్యునలుకే అధికారం యిచ్చేందుకు ప్రభుత్వం ఎమెండుమెంటు ప్రతిపాదిస్తే బాగుంటుంది. ప్రతిపక్షం వైపునుంచి వస్తేవారు వినవచ్చు, వినకపోవచ్చు, వారే ఈ మార్పుతెస్తే బాగుంటుంది. ఇదిమాత్రం చాలా ఇంపార్టెంటు ఇష్యూ. 5 రెట్లు వేశారని సంతోషిస్తే లాభంలేదని రెండురెట్లు వేసి ఆఫీసరులకు డెస్క్రీషను యిస్తే బాగుంటుంది. ఇట్లాచేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, ఇచ్చేవారు నిజాయితీగా యిస్తారని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, కాంగ్రెసు ప్రభుత్వాలు వచ్చినప్పటినుంచీ ఎక్కామొదేషను పద్ధతి చక్కగా అవలంబిస్తున్నారు. ప్రతి ఫైనాన్సు మినిష్టరు—సెంటరులోగాని, స్టేటులోగాని టాక్సు వేసేటప్పుడు రూపాయికి రూపాయి పెచ్చించాము అనడం ఆతరువాత ఏజిటేషను వస్తే అణా

తగ్గించాము అనడం—చాలా అక్కామొడేషను చూపిస్తున్నాను. ఈ పద్ధతి మొదటినుంచీ జరుగుతోంది. ఇది అక్కామొడేషను ఎట్లా అవుతుందో నాకు అర్థం కావడం లేదు. అక్కామొడేషనంటే మంచిగా మాట్లాడడం, చిన్నచిన్న విషయాలలో కొంత సర్దుబాటుగా వ్యవహరించడం—అవి బ్రహ్మానందరెడ్డిగారు చేస్తూనే వున్నారు, నేను కాదనడం లేదు. అదిమాత్రమే అక్కామొడేషను అనుకుంటే అది చాలా పొరపాటు, అని నేను చెప్పవలసివుంటుంది. పన్నులు వేయనిదే ఎట్లా పనులు జరుగుతాయంటారు. ఈ ప్రభుత్వాన్ని సమర్థించేవారిని నేను ఒకటి అడుగుతున్నాను. ప్రభుత్వం చేసే ఖర్చు ఏవిధంగా ఖర్చుచేస్తున్నదో చూడాలి. ఒక ఉదాహరణ యిస్తాను చిత్తూరు జిల్లాలో షుగర్ కేన్ రిసెర్చి ఫారం ఒకటి పెట్టాలనుకున్నారు. మూడున్నర సంవత్సరాలయింది. మూడు లక్షలు శాంక్షను చేశారు. ఎస్టాబ్లిష్‌మెంటుమీదనే 50 వేలు ఖర్చయింది. నిన్ననో, మొన్ననో ఆ రిసెర్చిఫారం వున్నది అనిపిస్తున్నారు. ఇది సరైన ఖర్చేనా? ఇలాంటి ఖర్చుల జాబితా చూచినట్లయితే మొత్తం ఖర్చులనే 25 శాతం అనవసరంగా వృథా అవుతోందని చెప్పకతప్పదు. అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచరు అవుతోంది. అనవసరమైన ఖర్చులుచేస్తూ డబ్బు చాలలేదంటున్నారు. పన్నులు వేయకుండావుంటే ఎట్లా జరుగుతుంది అంటారు. అమెరికాను చూపిస్తున్నారు. న్యూయార్కులో వేసేటంత పన్ను భారతదేశం మొత్తంమీద సెంటరు, అన్ని స్టేట్సులలో వేసే పన్ను అంతా కలిపినా లేదు. అందువల్ల అమెరికాలో వున్న పన్నులన్నీ వేసేద్దామా? డెవలప్డ్ కంట్రీస్‌కు అన్‌డెవలప్డ్ కంట్రీస్‌కు భేదం లేదా? కాటేజ్ ఇండస్ట్రీ అన్నిటికీ ఎగ్జమ్షను యిచ్చారని మిత్రులు చెప్పారు. నేను ఒక సవాలు చేస్తున్నాను. బెల్లం ఉత్పత్తి చేయడం కూడ కాటేజి ఇండస్ట్రీ అవునా, కాదా? ఎన్ని జిల్లాలలో ఎంత మంది ఉత్పత్తి చేస్తున్నారు. లెక్కలు తీశారు ? సేల్సు టాక్సు ఎగ్జంప్టు చేయాలనిఎన్నో దినాలనుంచి ఎందరో ఆందోళన చేస్తుంటే, మంత్రిగారికి మహజర్లు యిస్తే కూడ వారు కించిత్తుకూడ కదలలేదు. ఇది అక్కామొడేషనేనా ? ది బిగ్గెస్ట్ కాటేజ్ ఇండస్ట్రీ యిన్ ది స్టేట్. ఎంత మందో రైతులు, సామాన్యజనం బ్రతుకుతున్న ఇండస్ట్రీ అది. కార్డుబోర్డు మీద ౩౫—౪౦ రూపాయలవరకు సేల్సుటాక్సు వసూలు చేస్తున్నారు. ఇట్లా చేస్తే బెల్లం ధర పెరగకుండా వుంటుందా? ప్రైస్ లైన్ ఎట్లా కీపప్ చేయగలరు? అగ్గిపెట్టె జీవితావసరవస్తువు అని ఉత్పత్తి చేయడానికి ఎంత ఖర్చవుతుందో, సేల్సు టాక్సు ఎంతవుందో లెక్క వేశారా? మిగతా వస్తువుల మీదకూడ ౩౩ శాతం సేల్సు టాక్సు వున్నదే. సామాన్య జనం ఎంత యిబ్బంది పడుతున్నారో గమనించారా ? ఇట్లా టాక్సులు వేసి ప్రైస్ లైన్ ఎట్లా కీపప్‌చేయగలరు ? టాక్సులు వేయడం, ధరలు పెరుగుతున్నాయనడం జరుగుతోంది. నిన్ననో మొన్ననో పత్రికలలో చూచాము. బెల్లంమీద కంట్రోలు పెట్టాలని సెంటరు ఆదేశిస్తున్నది. జాగరీమీద కంట్రోలు ఎందుకు? వ్యవసాయపు ఖర్చులు పెరిగిపోతే ధరలు పెరుగుతున్నాయి. అలాంటి వాటిమీద కంట్రోలు పెట్టాలనడం జరుగుతోంది. పన్నులు తగ్గిస్తే ధరలు ఎందుకు పెరుగుతాయి? దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. హాకాన్‌మెంటును మంత్రిగారు గుర్తిస్తారని

నమ్ముతున్నాను. ఇవేజనుమాట అటుంచి, డబ్బున్నవారు, లారీలున్నవారు చెక్ పోస్టులదగ్గర కొల్లిడ్ లయిపోయి సులభంగా తప్పించుకోడానికి వీలున్నది. ఈనాడు సేల్సుటాక్సు ఆక్టు చూచుకుంటే సామాన్య జనాన్ని, చిన్నచిన్న వారిని హరాస్ చేయడానికి వీలున్నదా, లేదా చెప్పండి. దోసెలు అమ్ముకునే అవ్వను హరాస్‌చేసి రెండు మూడు రూపాయలు పట్టుకుపోతున్నారా, లేదా? ఆమెను ఇబ్బంది పెడుతున్నారా లేదా? బండ్లలో వస్తే బండ్లకు ఎద్దులు కట్టారు కాబట్టి చెక్‌పోస్టులదగ్గర సేల్సు టాక్సు యివ్వాలని అడగడం న్యాయమా? ఇది హరాస్‌మెంట్ అవునా కాదా? సామాన్య జనం అయితే—ఆ సరకు సేల్సు టాక్సులో వున్నా లేకపోయినా—చెక్‌పోస్టుల దగ్గర నిలబెట్టి ఇబ్బంది పెట్టి డబ్బులు తీసుకొని వదిలిపెట్టుతున్నారో లేదో ఎంక్వయిరీ కమిటీవేస్తే రుజువు అవుతుందో లేదో తెలుస్తుంది. ఈ హరాస్‌మెంటు ఎందుకు జరుగుతోంది. ఒక ప్రోడక్ట్‌మీద సేల్స్‌టాక్స్ లేదు. పాకేజ్ మెటీరియల్‌మీద సేల్సు టాక్సు వున్నదనే నేపంతో ఎంతమందిని హరాస్ చేశారు. మంత్రిగారు దీనిని కాదన కలరా? హరాస్‌మెంటును తగ్గించాలి, సామాన్య ప్రజలంతా చాలాఇబ్బంది పడుతున్నారని చెబుతున్నాను. వర్తకులకు మేలు చేయబడిందని మిత్రులు చెప్పారు. వారిని నేనొక ప్రశ్న అడుగుతున్నాను. డిఫెన్స్ ఆఫ్ ఇండియా ఫండు వసూలు చేయడంలో, లోన్సు వసూలు చేయడంలో ప్రభుత్వం ఏమి చేస్తున్నది? సేల్సుటాక్సు డిపార్టుమెంటునంతను వారిమీదకు పంపిస్తున్నారా లేదా?ఇవ్వకపోతే హరాస్ చేస్తామని, పనిష్ చేస్తామని బెదిరిస్తున్నదా లేదా చెప్పమనండి. డిఫెన్సు ఆఫ్ ఇండియా ఫండ్సు కావాలి. లోన్లు కావాలి నిజమే. కాని వారిమీదకు ఎవరిని పంపించాలి? వారిమీద పెత్తనంచేసే సేల్సు టాక్సు డిపార్టుమెంటును పంపిస్తారా? అయినను వారిపై పెత్తనం లేదు. కాబట్టి వారిని persuasion చేయవచ్చును. Persuasion కు మేము వ్యతిరేకం కాదు. Force కు మేము వ్యతిరేకం. చిన్న వర్తకులను డబ్బు ఇస్తారా లేదా అని బెదిరిస్తున్నారా లేదా? మా గ్రామంలో సొసైటీకి ఇవ్వకుండా ఒక వర్తకునికి చక్కెర ఒక మూట ఇచ్చారు, దానిపై రు. 100 లు ఇవ్వాలి అన్నారు. ఇవ్వకపోతే సెంట్రల్ స్టోర్స్‌నుంచి మరల ఇవ్వరు అన్నారు. ఇలాంటి harassment తగ్గించాలి; తగ్గించ వచ్చును. Two score and Ten అనే పుస్తకంలో సంజీవరెడ్డిగారు ఇటువంటివన్నీ తగ్గించడానికి కంకణం కట్టుకున్నారన్నారు. ఇలాంటి దురన్యాయాలు తగ్గించాలి, విశ్వనాథం గారు చెప్పారు—కరప్షన్ పోవాలంటే officials ను ఉపయోగించుకోకూడదని. ఆయన మంత్రిగా చేశారు. ఆంధ్ర దేశంలో గొప్పవారని అనిపించుకున్నారు. ఆయన మాటనుకూడా ఖాతరు చేయలేదు. ప్రతిపక్షంలోనివారు సరియైన మాట చెప్పినా ఏందుకు తీసుకోరు? Responsible opposition వుండాలంటారే కాని ప్రభుత్వంమాత్రం responsive గా లేదని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—అధ్యక్షా, క్రొత్త పన్నులను విధించినప్పుడు ప్రతిపక్షంవారు గట్టిగా విమర్శచేయడం సహజం. ప్రతిపక్షంవారు కూడ మాట్లాడేశక్తిలేకుండా బ్రహ్మానందరెడ్డిగారు ఈ బిల్లు సభముందుకు తేగలిగి నందులకు అభినందించవలసి ఉన్నది. అందరిని accommodate చేస్తూ ఈ బిల్లును

తీసుకువచ్చారు. సెలెక్టుకమిటీ రిపోర్టుకు స్వతంత్రపార్టీ dissent note కూడా వ్రాయలేదు. కమ్యూనిస్టు పార్టీవారు ఏమి వ్రాశారో చూడండి-

"However, despite all these points of disagreemeet we have no hesitation to agree that in the course of discussion the majority of the members and particularly the Chairman were accommodative and conceded certain important issues in accordance with the desire of the trade." వారుకూడా సర్టిఫికేటు ఇచ్చారు. అటు వర్తకులను ఇటు సామాన్య ప్రజలనేకాక శాసనసభలోని అన్ని పార్టీలవారిని అంగీకరింపచేసి ఈ బిల్లును తీసుకువచ్చారంటే చాలా సంతోషించవలసిన విషయం. పోతరాజుగారు మాట్లాడుతూ మంత్రులకు ప్రజలతో సంబంధంలేదు అన్నారు. మేమే సంతకాలు పెట్టిస్తున్నాము అన్నారు. మంత్రులుకూడా ప్రజలలో తిరుగుతున్నారు. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు శ్రీకాకుళం జిల్లాలో పర్యటనచేశారు. అనేక మీటింగులలో మాట్లాడడమేకాకుండా ప్రజలమధ్యకు వెళ్లి వారికష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఉద్దేశాలననుసరించే ప్రభుత్వం నడుస్తుంది. రెడ్డిగారు చెప్పినట్లుగా, సంతకాలు వారికి పెడుతున్నారు, వోట్లు కాంగ్రెసుకు ఇస్తున్నారు. ఎందుకు ఇస్తున్నారంటే కాంగ్రెసుపై ప్రజలకు అభిమానం ఉన్నది, నమ్మకం ఉన్నది, కాంగ్రెసుమాత్రమే దేశాన్ని రక్షించగలదనే విషయంవారికి తెలుసు. సేల్సుటాక్సు ఎంతో ముఖ్యమైనది; ఎంతోమంది వ్యాపారస్థులకు సంబంధించినది, నేనుకూడా advisory committee లో వున్నాను. వారు అనేక అనుమానాలు తెచ్చారు. ఈసారి అందరికీ అంగీకారంగా తెచ్చారు. రెండు కోట్లు వచ్చినా, నాలుగు కోట్లు వచ్చినా దేశాభివృద్ధికోరకేగదా! Evasion అనేది ఉన్నది. ఏవిధంగా దీనిని అరికట్టాలనే విషయంలో ప్రతిపక్షం వారు సహకరించి సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను. లోకనాథన్‌గారు 45% వరకు ఉందని అన్నారు. 50-60 వంతులవరకుకూడా ఉందేమో అనిపిస్తుంది. కొంతమంది లోకల్ అధికారులు మాకుజీపులైనా ఇవ్వలేదు, ఎలాపట్టుకోము అనిఅంటున్నారు. Staff తక్కువగా ఉంటోందని నేను భావిస్తున్నాను. నాలుగైదుకోట్లు రాబడివచ్చేటప్పుడు 50, 60 లక్షలు ఖర్చుచేసి అయినా కట్టుదిట్టమైన పద్ధతులను ఏర్పాటు చేయాలి. Harassment ఏదో ఉందని అన్నారు. Particular గా ఏమోనాకు తెలియదుకాని రికార్డులను తీసుకోవడానికి వెళ్లిన ఆఫీసర్లను కొట్టిన సందర్భాలున్నాయి. Harass చేయాలని ప్రభుత్వానికి ఉండదు. కాని రెండు accounts ను maintain చేస్తున్నారు. ప్రజలనుంచి వసూలుచేసిన సేల్సుటాక్సు డబ్బును ప్రభుత్వానికి చేర్చకుండా తమ లాభాలలోనే కలుపుకుందామనే పద్ధతిలో రెండు accounts ను maintain చేస్తున్నారు.

Mr. Deputy Speaker:—You mean some traders.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—Some traders—not all. ఆ విధంగా చేసేవారందరికి ఇదివర్తిస్తుందని మనవిచేస్తున్నాను మామూలుగా సేల్సుటాక్సు ఉద్యోగులనే కాకుండా వేరే కొంతమంది సి. ఐ. డి. లను మిల్లుదగ్గర ఇతరచోట్ల appoint చేస్తేచాలావరకు దొరుకుతాయి. ఏ నిమిషంలో ఆఫీసరు వచ్చినా

accounts చూపేపరిస్థితులుండాలి. కొన్నిఉదాహరణలలో వంటగదిలో accounts దాచడం. పట్టుకుంటే ఇంట్లో చొరబడ్డారని కేసులుపెట్టడం జరిగింది. Harassment చేయాలని ప్రభుత్వానికి ఎప్పుడూ ఉద్దేశంఉండదు. ఇవన్నీ జాగ్రత్తగా ఆలోచించి కట్టుదిట్టాలుచేస్తే ఇప్పుడు వచ్చేదానికంటే 50% ఎక్కువరాబడి రావడానికి అవకాశం ఉంటుంది. వ్యాపారస్థుల సహకారంతో హెచ్చుడబ్బు వసూలయితే దేశక్షేమానికి ఉపయోగించుకోవచ్చును. రెండు accounts maintain చేస్తున్నారనే చెడ్డపేరు వర్తకులకు ఉండకూడదు. Check post ఏర్పాటు చేసారు. అక్కడకూడా అన్యాయాలు జరుగుతున్నాయి. వారు విడిచిపెట్టేస్తున్నారు. Checkposts ను లారీలను కంట్రోలు చేసే విధానం ప్రభుత్వం యోచనచేస్తేనే కాని లాభంలేదు. కేవలం checkposts దగ్గర రికార్డు మాత్రమే కాకుండా పోలీసుస్టేషన్‌లో ఏ వస్తువుతో బయలుదేరినది check చేస్తే దొరకడానికి అవకాశం ఉంటుంది. రాజగోపాల నాయుడుగారు చెప్పినట్లు అంతా అన్యాయం అంటే కాదు. ఈ కామధేనువును మనకు ఇచ్చింది వారి మహానాయకుడు రాజగోపాలాచార్యులు గారు. దానిని జాగ్రత్తగా వాడుకోవడమే కాంగ్రెసు ప్రభుత్వాలు చేస్తున్నది.

శ్రీ పి. రాజగోపాల నాయుడు :—సేల్సుటాక్సుని శ్రీ రాజగోపాలాచారి గారు introduce చేసినారని మిత్రులు చెప్పినారు. వారు introduce చేసిన శాసనాన్ని యిప్పటి శాసనాన్ని ఒకచోట పెట్టిచూసి దానిని మరల re-introduce చేస్తే అందరూ సంతోషిస్తారు.

Mr. Deputy Speaker :—You should have said it in your speech.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—వారు introduce చేసిన దానిని improve చేసుకొని వెళుతున్నాం. శ్రీ గోపాలరెడ్డి గారు మా జిల్లాలో ఉపన్యాసం చెప్పారు. ఈ కామధేనువుని మాత్రం చాల జాగ్రత్తగా వాడుకోండి, చాలా డబ్బు వస్తుందని వారు చెప్పారు. దానికి మేత పెడుతున్నాం. మరి కొంచెం హెచ్చు పాలు సంపాధించడానికి ప్రయత్నం చేస్తున్నాం. అన్యాయం చేయలేదు. తిండి పెట్టడం మానలేదు. తిండిపెట్టి పాలు సంపాధించడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. మన ప్రభుత్వం డిఫెన్సు ఫండు విషయంలో చాలా తీవ్రంగా వెళుతోందన్నారు. జిల్లాలలో ప్రజలు దేశాన్ని రక్షించుకోవాలనే విషయంలో ముందుకువచ్చి కోటానుకోట్ల రూపాయలు యిచ్చారు. అందుచేత ఉద్యోగులు harassment చేశారనేది చాలా అబద్ధం. వాస్తవ పరిస్థితులను అప్పుడప్పుడు చెప్పుకొంటూ ఉండాలి. అంతేగాని ఏదో అవకాశం వచ్చింది కదా అని దుయ్యబట్టడం, తిట్టడం చేయకూడదు. మంచి జరుగుతూ ఉన్నప్పుడు సమర్థించాలి. కమ్యూనిస్టులు యిచ్చిన డిస్సెంటు నోటులో కాంప్లిమెంటు యిచ్చారు ప్రభుత్వానికి బ్రహ్మానందరెడ్డి గారికి తక్కిన సభ్యులు యిచ్చారంటే వారిని అభినందిస్తున్నాను. యదార్థాన్ని గమనించాలి. స్వతంత్ర పార్టీ వారు డిస్సెంటు నోటుకూడా యివ్వలేదు. ఏకగ్రీవంగా అంగీకరించినట్టుగా భావించాలి.

శ్రీ పి. రాజగోపాల నాయుడు :—టైము యివ్వలేదు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు :—అవకాశం అందరికీ ఒకటే విధముగా ఉంటుంది. శ్రీ విశ్వనాథం గారు వ్రాశారు. సలహాలు యిచ్చారు. వారికి టైము ఉంది, స్వతంత్ర పార్టీ వారికి టైము లేదనడం న్యాయంకాదు. అన్ని పార్టీల వారు అంగీకరించి తయారుచేసిన శాసనం దానినీ బయట వ్యతిరేకించడం సంతకాలు తీసుకొనడానికి ప్రయత్నం చేయడం న్యాయం కాదు. దేశాభివృద్ధి కోసం కార్యక్రమాల గురించి యిక్కడ పన్ను వేశారు. దానికి వ్యతిరేకంగా సంతకాలు పెట్టండి ఇంకోటి చేయండి అని ఉపన్యాసాలు చేయడం న్యాయం కాదు. దేశ పరిస్థితులను అనుసరించి దేశాన్ని ఏ విధముగా రక్షించుకోవాలి, అని ఆలోచించి ఆర్థిక స్థోమతును కలిగించుకొని మన ప్రజాళికను అభివృద్ధి చేసుకొనడానికి తోడ్పడాలి. ఈ విషయంలో సంపూర్ణంగా సహకరించినందుకు సభ్యులను అభినందిస్తున్నాను. అందుచేత దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :— అధ్యక్షా, సేల్సుటాక్సు ప్రారంభం ఎందుకు వచ్చింది ? ప్రొహిబిషను తీసివేసినందువల్ల వచ్చింది. ప్రజలు ఒప్పుకొన్నారు. సామాన్య ప్రజలంతా త్రాగి ఆరోగ్యం చెడగొట్టుకుని నష్టపడుతున్నారు కనుక కష్టమయినప్పటికీ సేల్సుటాక్సుకి ఒప్పుకొన్నారు. అయితే ప్రస్తుతం చూస్తే ప్రొహిబిషను విఫలమయింది. దానిచేత స్వీటు నీరా ప్రవేశపెట్టడం జరిగింది. ప్రత్యేకంగా ఆదాయం వస్తోంది. ప్రొహిబిషను ప్రవేశపెట్టేటప్పటికి మనకు 17 కోట్ల రూపాయలు ఆదాయము వచ్చేది. సేల్సుటాక్సు 61—62 వరకు చూస్తే 18 కోట్ల రూపాలు ఆదాయం వస్తోంది. ఇంకో వైపు స్వీటు నీరా క్రింద 17 కోట్ల రూపాయలు వస్తుందో 20 కోట్ల రూపాయలు వస్తుందో, కావలసినంత ఆదాయం రావడానికి అవకాశాలున్నాయి. సేల్సుటాక్సు తీసివేయాలని మనవిచేయును. ఎమర్జెన్సీలో డబ్బు అవసరమని గుర్తించాము. అభివృద్ధి ప్రణాళికల అవసరముంది. పన్ను వేయకపోతే ప్రభుత్వం జరగదు అని ఒప్పుకుంటాము. అయితే పన్ను వేయడంలో చెల్లించే శక్తి సామాన్య ప్రజానీకానికి ఉన్నదా, లేదా గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గొప్పవారిపైన, మధ్యరకం వారిపైన, బీదవారిపైన సేల్సుటాక్సు ఒకటే రకంగా పడుతున్నది. సాధారణంగా వ్యాపారస్థులు పెద్ద నష్టపడతారని అంటున్నారుగాని వాస్తవానికి సేల్సుటాక్సు consumers పైన producers పైన పడుతుంది. మధ్య కొంతమంది వ్యాపారస్థులు ఒకవైపు ప్రొడ్యూసర్సు దగ్గర సేల్సుటాక్సు వసూలు చేసుకుని తరువాత కన్స్యూమరు దగ్గరకూడా వసూలు చేసుకుని మిగిలించుకోవడం జరుగుతున్నది. సేల్సుటాక్సులో ప్రత్యేకంగా నష్టపడేవర్గం small dealers. Harassment జరుగుతున్నదని పెద్ద వ్యాపారస్థులు గగ్గోలు చేస్తారు. సేల్సుటాక్సు ఎగవేసేవారు ఎక్కువ భాగం గగ్గోలు చేస్తూ ఉంటారు. సామాన్యమైన డీలర్సు మాట్లాడడానికి వీలులేదు. ఏ ఉద్యోగి కష్టంచేసినా నోరెత్తి మాట్లాడడానికి అవకాశంలేదు. పదివేల రూపాయల turn over అయితే సేల్సుటాక్సు లేదని చెప్పారు. పదివేల రూపాయలు పైన

సేల్సుటాక్సు వస్తుంది. రేట్లు పెరుగుతున్నాయి. పదివేల టర్నోవరు 15 వేలు 20 వేలు కావడానికి అవకాశాలున్నాయి. లోకనాథన్ కమిటీ రిపోర్టులో prices ఎక్కువయినవని తెలుపుతున్నారు ఎట్లా అంటే 1957–58 లో 9,61,12,000 రూపాయలు. 61–62 లో total current demand 13,13,12,000 ఈ విధముగా increase అయినదని చెప్పబడుతోంది 10 వేల టర్నోవరుకి exceed అయినది. వారిపైన పన్ను పడుతుంది. చిన్న వ్యాపారస్థులకు మేలు చేశామని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అంటారు. చిన్న వ్యాపారస్థులకు నిజమైన మేలు చేయడం అంటే 10 వేల టర్నోవరును 15 వేలవరకు చేయాలని కోరుతున్నాను. సింగిల్ పాయింటా; మల్టీపాయింటా అనే సమస్య వచ్చింది. వ్యాపారంలో ఉండే అనుభవాన్ని విచారించి లోకనాథన్ కమిటీవారు సింగిల్ పాయింటు చేయా లన్నారు. డబుల్ పాయింటు, మల్టీపాయింటు పెట్టాలని మాటలాడడం జరుగు తున్నది. కాని మల్టీపాయింటువల్ల harassment కి corruption కి ఎక్కువ అవకాశాలున్నాయి. సింగిల్ పాయింటులోనే అవి eradicate అవుతుందని చెప్పడానికి వీలు లేదు. కట్టుదిట్టాలు చేయాలి. సింగిల్ పాయింటు మీదనే పన్ను వేయాలి. మనది వెనుకబడిన దేశం అంటున్నాం. నూటికి 70 మందికి తిండి దొరకడం కష్టంగా ఉందని ఒప్పుకుంటున్నాం. కనీసం బీద వారు తినే పదార్థాలమీదనైనా exemption లేక ఏమి ఆనందం కలుగజేయ గలమో అర్థం కాకుండా ఉంది. జొన్న లేబరు క్లాసువారు తింటారు, ధనికులు తినరు. మిల్లెట్లుపైన, జవార్ పైన పన్ను వేయడం జరుగుతున్నది. దానిని exempt చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. Sugar కి exemption యిచ్చారు. Excise duty ఉందని sugar ను exempt చేశారు. సాధారణంగా బీదవారు sugar వాడరు. ఎప్పుడో జబ్బు చేసినప్పుడు అవసరం ఉంటుంది. మధ్య తరగతివారు పై అంతస్థువారు వాడుతారు. బెల్లం సామాన్య జనానికి అవసరముంది. కాని బెల్లానికి మల్టీపాయింటు పన్ను వేశారు. బెల్లాన్ని తప్పకుండా exemptions లో చేర్చాలని మనవిచేస్తున్నాను. చిల్లీస్ సెలెక్టు కమిటీలోవున్న మెంబర్సు అంత ఉపయోగించరేమో, మిరియాలు ఉపయోగించే వారనుకొంటాను. కాని సామాన్య మానవులు ఎంత ఉపయోగిస్తారో వారు అర్థము చేసుకొనలేరు. సామాన్య రైతాంగము, కూలి వర్గాలు వారి తిండిలో ఈ మిరపకాయలను ఎక్కువగా ఉపయోగిస్తారు. అటువంటిదానికి exemption ఇచ్చే బదులు tax విధించడమువల్ల labour classes వారికి నష్టము చేసినవాడు అవుతారని మనవిచేస్తున్నాను. మిల్లెట్స్, జవార్, జాగరీ వీటన్నింటిని sales tax నుంచి exempt చేస్తే నూటికి 60 మందికి మేలుచేసినవారు అవుతారని మనవి చేస్తున్నాను. 3 లక్షలపైన turn over వున్నచోట additional గా $\frac{1}{4}$ % tax అని అన్నారు. 3 లక్షలు అనే బదులు 4 లక్షలు అని చేస్తే లాభ

(*Mr. Speaker in the Chair*)

కరముగా ఉంటుంది. కాబట్టి 4 లక్షలకు raise చేయాలని కోరుతున్నాను. ఇక వ్యాపారము విషయము మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చిచూసినపుడు మన వ్యాపారమంతా మైసూరుకు, మద్రాసుకు పోతోంది. లారీలకు లైసెన్సులు

కావాలంటే ఇక్కడ చాల కష్టమైపోతున్నది. మైసూరుకుపోతే ఆ రాష్ట్రానికి లైసెన్సు ఇచ్చేదేకాక మన రాష్ట్రానికికూడ డబ్బు కట్టేస్తే లైసెన్సు ఇస్తామని అంటున్నారు. అదేవిధముగా టైర్సు, ట్యూబ్స్ మైసూరుకు, మద్రాసుకుపోయి తెచ్చుకొనడానికి మంచి అవకాశముగా వుంటోంది. కాని ఇక్కడ మనరాష్ట్రములో వ్యాపారము తగ్గుతోంది, కనుక ఆదాయము ఎక్కువ చేసుకోవాలని 7 % నుంచి 8 % కి tax ని పెంచడమువల్ల నష్టమేకాని లాభపడే అవకాశము లేదు. లెఖ్కవేసి చూసినట్లయితే రు. 2 లో రు. 3 లో తేడావస్తున్నదని అనుకొన్నారట. కాని, actual గా working లోకి వచ్చేటప్పటికి రు. 16 లు తేడావచ్చినది. కాబట్టి 5 % కి తగ్గించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక harassment చిన్న వర్తకులకు ఎక్కువగా జరుగుతోంది. పాము పడగక్రింద కప్పభయపడుతూవుంటున్నట్లే చిన్న వర్తకులు కూడ చాల భయముతో కాలము వెళ్లబుచ్చుతున్నారు. ఎక్కువ టాక్సు వేసినపుడు రేట్సు పెరుగుటవల్ల evasion కి ప్రయత్నము చేస్తారు. కొద్ది టాక్సు అయినట్లయితే టాక్సు ఇవ్వవచ్చు అని నీతివంతులుగా నడిచేదానికి అవకాశము వుంటుంది. టాక్సును పెంచుటవల్ల అవి నీతిపాలై ఈ చట్టమునుంచి తప్పించుకొనడానికి కావలసినంత లంచములు ఇవ్వడానికి అవకాశము ఏర్పడుతుంది. Sales Tax Department వారు వ్యాపారస్తులను పిలచి Conferences పెట్టి వ్యవహారము సాగిస్తే మంచిచెడ్డలు తెలుసుకొని లోపాలుసవరించుకొనే దానికి అవకాశము వుంటుంది కాబట్టి అటువంటి Conferences ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. Check Posts వల్ల మేలుజరుగుతుందని పెట్టారు. దీనివల్ల ఎక్కువనష్టమే జరుగుతున్నది. ఏదో కమిటీ వేశారని ఒక మిత్రుడు చెప్పారు. ఆ కమిటీ ఏమిటో ఆ రిపోర్టు ఏమిటో మాకేమీ సమాచారము తెలియదు. కాబట్టి evasion ని control చేయడానికి ప్రత్యేకముగా ప్రయత్నము చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ డి. భాస్కరరావు (కాకినాడ):—అధ్యక్షా, గత 6 మాసాలుగా Election tribunal నా election ని రద్దుచేయడము, తరువాత అప్పీలుచేసుకోవడము, అప్పీలు నెగ్గి, మరల ఈ సభలో లెజిస్లేటరుగా participate చేసే భాగ్యం కల్గినది. అయితే బడ్జెటు సమావేశములో ఈ బిల్లు ప్రవేశపెట్టబడినది. దీనిని గురించి సమగ్రముగా తెలుసుకొనడానికి సావకాశము లేనిస్థితి ఏర్పడినది. అయినా ఈ బిల్లు సందర్భములో ఆర్థిక మంత్రిగారు ఎక్కువగా విచారణచేసి, ఆర్థిక ఎక్సుపర్ట్ అయిన లోకనాథన్ గారిచేత విచారణ జరిపించి అనేక వర్తక సంస్థలతో విచారించి ఇదివరకున్న అనేక కష్టాలను తొలగించి, ఆదాయమును పెంచవలసినది దృష్టిలో పెట్టుకొని ఎన్నోసదుపాయాలు కలుగచేశారు. అయినప్పటికి ఒక విషయము చెప్పవలసి వున్నది. పాల్మైరా స్టాక్సు మద్రాసు నుంచి, కాకినాడ నుంచి ఎగుమతి అవుతున్నవి. ఇది ఎక్కువగా foreign exchange ని సంపాదించేదిగా వుంది. ఇక్కడ దీనికి వేరేవిలువలేదు. మద్రాసుతో పోటీచేసి ఎగుమతి చేస్తూ విదేశ మార్కెటులో మనవర్తకులు పోటీచేయడము కష్టము. అటువంటి సందర్భములో దీనిపైన వేసిన tax ను పూర్తిగా తీసివేయాలని కోరుతున్నాను. ఇక్కడ అనేక సలహాలు ఇచ్చి వున్నారు. ఈ sales tax కామధేనువు వంటిది. ఇచ్చేవారు

వర్తకులు. కాబట్టి వారికి ఉచితమైన సదుపాయాలు కలుగచేస్తు వారినుంచి taxes వసూలు చేసినట్లయితే ఎక్కువబాధపడరు. ఏదయినా పొరపాట్లు వున్నట్లయితే వర్తకసంస్థలతో సంప్రతించి, వాటితో ఎక్కువ సన్నిహితత్వం ఏర్పాటుచేసుకొన్నట్లయితే వారికి తెలియక చేసిన పొరపాట్లు సవరించుకొని సక్రమ పద్ధతిలో taxes కట్టడానికి అలవాటు పడతారు. సమగ్రమైన బిల్లును ప్రవేశ పెట్టినందుకు ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తూ, దీనిని బలపరుస్తూ, నాకు యీ అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, నేను మొట్టమొదట ఆర్థిక మంత్రి గారిని నా minute of dissentలో ఎలాగయితే accommodating గా వున్నారని చెప్పానో ఇప్పుడు కూడ అలాగేచెపుతున్నాను. నిస్సందేహముగా చెబుతున్నాను. అటువైపు ఒక అపోహవున్నట్లుగా కన్పిస్తోంది. సెలక్టుకమిటీ నుంచి వచ్చిన బిల్లుకు భిన్నముగా చెప్పడం పొరపాటు. అలా అసలు చెప్పనేకూడదు. మంత్రి గారు చాల accommodatingగా వున్నారు కాబట్టి ఇది అంతా ఎందుకు అని కొంత పొరపాటు అభిప్రాయమును కల్గివున్నారు. ఆయన చాల మంచివారను కోండి. Hang man వున్నాడనుకోండి. He is a fist class hangman అంటాము. అంటే సరిగా, జాగ్రత్తగా రూల్సు ప్రకారము మెడుకి, వేసి choking లేకుండా hang చేస్తాడని compliment ఇస్తాము. అట్లాగే మన మంత్రిగారు కూడ అట్టేఇబ్బందిలేకుండా నలుగురు చెప్పిన మోస్తరుగా ఎక్కడెక్కడ ఏవిధముగా హెచ్చు చేయాలో ఆ విధముగాచేశారని అన్నాను కాని taxes వేసుకొనడము న్యాయముకాదని చెప్పలేదు. ఆయన హెచ్చుచేయటంలో కొంత తగ్గించారు. అలా తగ్గించినప్పుడు కోపంగా తగ్గించవచ్చు, సంతోషంగా తగ్గించవచ్చు. ఒకరు చెప్పిన మాటలు విని తగ్గించవచ్చు, ఏమయితేనేం. ఆయన డెమాక్రటిక్ గా వ్యవ హరించారు. మేము సంతృప్తి వెలిబుచ్చాము. ఇప్పుడు కూడా సంతృప్తే, నేను మొదట మనవిచేసినట్లు పన్ను వేయవద్దని ఎవరూ చెప్పేవారులేరు. పన్నులు లేకుండా ప్రభుత్వం నడుస్తుందన్న ప్రశ్న లేనేలేదు. ఇక్కడ పన్ను కావాలనే వారిని కాని, వద్దనేవారిని కాని, ఎవరిని మంత్రిగాచేసినా వారు పన్ను వేస్తారు. కాని పన్ను వేసే విధానం ఒకటివుంది. ఆభారం ఎవరిమీద వేయాలి, ఎంత వేయాలి, ఏ పర్వంలో వేయాలి అన్నది ప్రశ్న. ఇప్పుడు ఆర్థికపరిస్థితి చాలా కష్టంగావుంది. అన్ని వస్తువుల ధరలు చాల హెచ్చు అయ్యాయి. మిడిల్ క్లాసుకు లోయర్ క్లాస్ కు సంబంధించిన జీవిత అవసర వస్తువులఖరీదు హెచ్చు అయ్యాయి. దేశంలో అంతా అందోళనలోవున్న సమయం. మన రాష్ట్రంలో 8నెలల క్రింద రైతులమీద బ్రహ్మాండమైన భూమిపన్ను వేశారు. రూపాయికి రూపాయి హెచ్చుచేయటం కాదు. కొంతమందికి రూపాయికి 3,4,5 రూపాయల వరకూ పెరిగింది. ఆ పన్ను భారంనుండి వారు ఇంకా తేలలేదు. దానికితోడు వున్న ఎరియర్సును కలెక్టుచేయడానికి మే నెల వచ్చేసరికల్లా స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రజ లందరి మనస్సులు క్షోభ పెడుతున్నారు. ఇటువంటి సమయంలో మరో భారం వస్తున్నది. అవతల యుద్ధం వచ్చింది. యుద్ధంప్రిపెరేషన్ కు, ఎమర్జెన్సిప్రిపెరేషన్ కు మనం చాలాడబ్బు చేకూర్చవలసిన సమయం. దేశంలో ఎక్కడాకూడా బంగారం

కూడా వుండకుండా తీసుకుంటున్న సమయం. రూరల్ క్రెడిట్ అంతా సఫర్ అయ్యేటట్లుగా ఒక గోల్డ్ పాలసి పెట్టటంవల్ల ప్రజలు బాధపడుతున్న ఈ సమయంలో ఈ పన్ను వేయటం వల్లదీనికింత వ్యతిరేకత వచ్చిందని మనవి చేస్తున్నాను.

రెండవ విషయం, సేల్స్‌టాక్స్ అనేది ఖరీదు హెచ్చుచేసేది. మొదటి యుద్ధం అయిన తరువాత ఫ్రాన్స్‌దేశంలో మొట్టమొదట దీనిని కనిపెట్టారు. దానికిముందు ఎకనమిక్స్‌లో వ్రాశారు కాని ఎక్కడా వేయలేదు. ఫ్రాన్స్ దేశంలో వేసి వారుకొంత సక్సెస్ అయ్యారు. అది తెలుసుకొని యూరప్‌లో రెండు మూడు చిన్నదేశాలు ప్రవేశపెట్టాయి. 1935వ సంవత్సరంలో చెన్నపట్టణంలో ప్రవేశపెట్టటం జరిగింది. అప్పుడు చాలా తక్కువరేటు వుండేది. కాంప్రెహెన్సివ్ సేల్స్‌టాక్స్ ఎప్పుడు వేశామో అప్పుడది చాలా ఇబ్బంది కలుగచేస్తుంది అప్పుడు కాంప్రెహెన్సివ్ సేల్స్‌టాక్స్ వేయటానికి కారణం ఏమిటంటే ఏపాయింట్‌లో వేస్తే ఇబ్బందులు వస్తాయో తెలుసుకోవటం కష్టంఅయిన పరిస్థితిలో మొత్తం కాంప్రెహెన్సివ్ సేల్స్‌టాక్స్ వేసినా తక్కువరేటు వేసినట్లయితే అట్టే ఇబ్బందిలేకుండా ఒకమాదిరిగా యూనిఫారమ్‌గావుంటుందనిఅనుకొన్నారు.అయితే ఏ టాక్స్ అయినా అమలు జరిగిన తరువాత దానిసంగతి తెలుస్తుంది. ఆ రోజుల్లో ఎవరూకూడా దానివల్ల పెద్ద హెరాస్‌మెంట్ వస్తుందని అనుకోలేదు. అయితే ఉద్యోగులు దీనిలో హెరాస్‌మెంట్‌కు ఇన్‌స్ట్రుమెంట్ కనిపెట్టగలరని ఎవరూ ఊహించలేదు. ఈనాడు ఇది పెద్ద ఇన్‌స్ట్రుమెంట్ అయినది. హెరాస్‌మెంట్ బాగా జరుగుతున్నది. ఎవేజన్ జరుగుతున్నది. కరప్షన్ వుండటం వల్ల ఎవేజన్ జరుగుతున్నది. ఇచ్చేవారు పుచ్చుకునేవారూ యిద్దరూ కలిస్తేనే కరప్షన్ అవుతుంది. ఈ రెండూ కలిస్తేనే ఎవేజన్ వస్తుంది. ఎవేజన్ వుంది కాబట్టి మాకు హెచ్చుపవర్ యివ్వండి అని ఉద్యోగస్తులు అంటున్నారు. మంత్రిగారికి చాలా కష్టంగా వుంటుంది. ఆఫీసర్లకు హెచ్చు అధికారాలు యివ్వకపోతే పన్నువసూలు చేయటం లేదనిఅంటారు. తమకు హెచ్చుపవర్స్‌లేవు కనుక ఎరియర్స్‌వున్నాయని ఆఫీసర్లు చెబుతారు. ఆఫీసర్లను డిస్‌ప్లీజ్ చేయటం గవర్నమెంటుకు చాలా కష్టంగా వుంటుంది. అందువల్ల యిదివరకు యాక్టులోవున్న పవర్స్‌కంటె హెచ్చు చేశారు. 45 పర్సెంట్ ఎవేజన్ వుందని లోకనాథన్‌గారు వ్రాశారు. దానిని మన ఆఫీసర్లు ఎలా ఒప్పుకొన్నారో నాకు తెలియదు. బోర్డ్ఆఫ్ రెవిన్యూవారి అంకెలు వున్నాయి. 1960-61 సంవత్సరం ఫిగర్స్ వున్నాయి. లోకనాథన్‌గారు ఆ ఫిగర్స్ చూసే వుంటారు. ప్యాడి విషయం ముఖ్యంగా చెప్పారు. స్టాటిస్‌టిక్స్ ఎబ్‌స్ట్రాక్ట్ 151 పేజి చూస్తే తెలుస్తుంది. బోర్డ్‌ఆఫ్ రెవిన్యూవారు, కమ్మర్షియల్ టాక్స్ ఆఫీసర్ గారు యిచ్చిన లెక్కల్లో ఎస్టిమేటెడ్ టర్నోవర్ ఆఫ్ ప్యాడి 62 కోట్ల 2 లక్షల 40 వేల రూపాయలు అని వుంది. దానిమీద టాక్స్ లెవీడ్ 2 కోట్ల 30 వేలు. 4 పర్సెంటు చొప్పున లెక్కవేస్తే ఎవేజన్ 40 లక్షలు వుంటుంది. 62 కోట్లమీద రెండుకోట్లు, రెండుకోట్ల నలభై లక్షలు రావాలని నేను లెక్కలు వేశాను. రెండుకోట్ల 30 వేలు వచ్చింది. అంటే 16 పర్సెంటు ఎవేజన్ వుంది.

16 పర్సెంటు ఎవేజన్ వుంటే ఆఫీసర్‌కు పవర్ హెచ్చుకావాలి. లోకనాథన్‌గారు ప్రెసెస్ ఎగ్జాజిరేట్ చేసి టర్నోవర్ ఎగ్జాజిరేట్ చేయటం వల్ల అప్రహోర్షన్‌లో 45 పర్సెంట్ కనిపించింది. దానినిబట్టుకొని మన డిపార్టుమెంటు వారు క్వశ్చన్ చేయటం మానేశారు. ప్యాడీమీద సింగిల్ పాయింట్ చేస్తే బాగుంటుందని సెలక్టు కమిటీలో మొదట అనుకొన్నారు. సింగిల్ పాయింట్ చేస్తే ఎవేజన్ అయితే దానికి గార్డ్ ఏమిటి అన్న విషయం చర్చకు వచ్చింది. ఒక పాయింట్‌లో పోతే రెండో పాయింట్‌లో వేసుకోవచ్చుగదా అని అన్నారు. అసలు కాంప్రహెన్సివ్ సేల్స్‌టాక్స్‌కు మేము మొట్టమొదట అనుకొన్న మార్గమే అది. అయితే అది తక్కువ. ఒక పాయింట్‌లో ఎవేడ్ అయితే యిదంతా రెండోవాడి దగ్గరనుండి వసూలుచేసే పద్ధతి, కొత్తపద్ధతి సేల్స్‌టాక్స్‌లో ప్యాడీకి ఫస్ట్ స్టేజిలో 3 పర్సెంటు. అక్కడ ఎస్కేప్ అయితే రెండవ స్టేజిలో వున్నది 4 పర్సెంటు. కాంప్రహెన్సివ్ సేల్స్‌టాక్స్‌లో వున్నది అది కాదు. ఒకవేళ మొదట బోనఫైడ్‌గానో తప్పిజారో ఆ స్టేజిలో టాక్స్‌నుండి తప్పుకుపోతే అదీ యిదీ కలిపి మిగిలినవారి మీద పడుతుందని కాదు. తక్కువగా వున్న కారణం చేత అదివున్నా యిబ్బందిగా వుండేది కాదు. ఇప్పుడు చేసిన ప్రపోజల్‌లో ఫస్ట్ పాయింట్‌లో 3 పర్సెంటు అన్నారు. రైస్ స్టేజిలో రైస్ డీలర్ ప్యాడీ స్టేజిలో పన్ను చెల్లించబడిందో లేదో ప్రూవ్ చేసుకోవాలి. అలా ప్రూవ్ చేసుకొంటే 1 పర్సెంటు యివ్వాలి. అలా ప్రూవ్ చేసుకోలేకపోతే ఈ రైస్ డీలరే 4 పర్సెంటు యిచ్చుకోవలసి వుంటుంది. అంటే యిప్పుడు ఎంత హెరాస్‌మెంటుకు ఛాన్స్ వస్తుందో ఆలోచించండి. ప్యాడి స్టేజిలో అంటే మనకు 12 వందల మంది మిల్లర్స్ వున్నారు. 17 వందల నుండి 2 వేల వరకు మిల్లర్స్ వున్నారు. వీరితోనే డిపార్టుమెంట్ మన చాకచక్యంచూపి వారిదగ్గర వసూలు చేయటానికి వీలవుతుంది. వారు ఎవేడ్‌చేస్తే వేరే మార్గంలేదని ఫైనల్ జేన ప్యాడీమీద సింగిల్‌పాయింట్ అనుకొన్న దానిని డబుల్ పాయింట్ క్రింద మార్చుకోవటం జరిగింది. ఇది డబుల్ పాయింట్ కాదని మంత్రిగారు అంటారు. ప్యాడి స్టేజిలో ఒక సింగిల్ పాయింట్ రైస్ స్టేజిలో ఒక సింగిల్ పాయింట్ కనుక యిది సింగిల్ పాయింట్ అని అనవచ్చు. కాని miller తీసుకొనివస్తాడు. Miller, paddy purchaser క్రింద వస్తాడు. దాని తరువాత wholesales క్రింద తప్పకుండా రెండవసారి కూడా యిచ్చుకోవాలి. అది అసలు ఈ బిల్లులో clear గా లేదు. మేము final discussion లో ఏదో చేసినప్పటికి, ఈ tax ఎవరు చెల్లిస్తారు అనేచోట అంత clear గా రాలేదు. Final గా యిప్పుడైనా మంత్రిగారు దానికి జవాబు చెప్పాలి. మిల్లర్ wholesaler గా ఎలాగూ రిజిష్టరు చేసుకోవాలి. మిల్లర్ కొన్నప్పుడు, purchase point మీద యిస్తాడు, అమ్మేటప్పుడు యిస్తాడు. అతడు యిస్తే wholesaler అవుతాడు – మరి ఎవరు యిస్తారు అది. Purchaser యివ్వడు కదా! అప్పుడు కూడా అతడే యివ్వవలసియుంటుంది. రెండు points లో కూడా ఒకడే pay చేయవలసియుంటుంది కనుక evade చేస్తాడు. ఒకటి evade చేస్తే రెండవది కూడా evade చేస్తాడు. అందువల్ల యిద్దరు వుండాలి. ఇద్దరు వున్నప్పుడు, ఆ

levy point ఏదో మార్చుకోవాలి, లేకపోతే దానిని define చేసుకోవాలి. అది working లో మాకు వున్న అనుమానము. మొత్తంమీద, single point paddy tax అనేటటువంటి decision తీసుకొన్న తరువాత కూడా, evade చేసినాడా లేదా అనేది మేము రుజువు చేసుకోలేము కాబట్టి double point system చేస్తాము అని ఆ విధంగా double point చేయడం అయింది. అయితే దీనివల్ల అంతమందికి ఇబ్బంది వస్తుందా అంటే, చాలామందికి రాదు. దీంట్లో retailers వరకు వెళ్లాలి. ఎందుచేతనంటే, కొంతమంది wholesalers వున్నారు. అయితే ఎంతమంది యీ wholesalers వుంటారో ఆ estimate ఎక్కడా ఏమీ లేదు. ఈ wholesaler అనేదానికి అసలు definition ఏమిటి ? Trade practice లో wholesaler అనేదాని concept వేరు. దానికి specific meaning వున్నది. Retailor అంటే దానికి కూడా specific meaning వున్నది. అయితే ఈ రెండు meanings కూడా మన Act లో తీసిపారేశారు. Wholesaler అంటె 40 వేలు turn over కు హెచ్చు వున్నవాడు wholesaler అన్నారు, అంతకు తక్కువ వున్నవారు retailer అన్నారు. Paddy విషయం తీసుకొందాము, విజయవాడ, కాకినాడ, రాజమండ్రి యిటువంటి పట్టణములలో రోజుకు $1\frac{1}{4}$ బస్తాలు అమ్మితే 40 వేలు అయిపోతుంది. అంతటితో wholesaler అయిపోతాడు. ఆ concept లోనే difference వచ్చింది. ఈ విధంగా $1\frac{1}{4}$ బస్తాలు అమ్మేవారు, చాలామంది వుంటేగాని పట్టణములో అందరికీ సకాలంలో distribution చేయడం చాలా కష్టము. అందువల్ల కొంతమందినే ఈ tax లోకి తీసుకువచ్చామనేది సరిగా వుండదు. మేము ఎలా చెప్పేది, దానివల్ల ఏమీ ప్రమాదం లేదంటే, ప్రమాదం ఏమీలేదు. కాని అనుభవంవల్ల ఏమి తెలుస్తున్నదంటే, points of levy ఎన్ని హెచ్చు అయితే, అన్ని points of harassment, అన్ని points of corruption హెచ్చు అవుతున్నాయి. అందువల్ల points of contact తగ్గించాలి. మేము చెప్పేది, పన్ను ఏమో మనం వసూలు చేయవలసిందే. మనం అనుకొన్నటువంటి పన్నులు ప్రజలు ఎలాగూ యిచ్చుకొంటారు. కాని point of contact తగ్గించినట్లయితే, friction తగ్గుతుంది, corruption తగ్గడానికి అవకాశం వుంటుంది, అది ముఖ్యమైనటువంటి point. రెండవది, trading practice వచ్చినటువంటి వాళ్ళ గురించి యిప్పుడు భాస్కరరావుగారు చెప్పారు. Select committee stage లో, అది మేము ఒప్పుకున్నట్లే కనపడుతుంది. కాని అది ఈ Act లో embody అయినట్లు లేదు. Palmyrah fibre గురించి, వారు చెప్పిన మోస్తరుగా, ఇది use చేసుకోకుండా వున్నటువంటిది. అది మనకు foreign exchange తీసుకువచ్చేటటువంటిది. అందులో ఆంధ్రదేశంలో కాకినాడనుంచి ముఖ్యంగా వెళ్లుతుంది. దానిని exempt చేయవలసిందని అనుకొన్నాము. ఏ కారణంచేతనో అది రాలేదు. ఇప్పుడైనా అది ఆలోచిస్తారని కోరుతున్నాను.

రెండవది, tyres విషయంలో చర్చ జరిగింది. ఇప్పుడు పోతరాజుగారు ఆ విషయం గురించి చెప్పారు. చెన్నపట్టణంలో దీనికి 10 percent వేస్తారనే ఉద్దేశంతో, ఇక్కడ కూడా 10 percent rate ఈ బిల్లులో propose చేశారు. తరువాత ఆ dealers అంతా వచ్చి దానిలో వున్నటువంటి కష్టం చెబితే, అది

8 percent కు తగ్గించారు. కాని ఈ 8 percent అనేది ఒక wrong calculation మీద చేయడం జరిగింది. మనకు facts లేకపోవడమువల్ల ఆ విధంగా చేయడము జరిగింది. ఇప్పుడయినా, మంత్రిగారు దానిని ఆలోచించవచ్చు చెన్నపట్టణములో రేటు ఎంత ఉన్నదో, అంతకంటె హెచ్చు రేటు ఎప్పుడు వేయవద్దు ఎందుచేతనంటె విజయవాడ ప్రాంతము నుండి ఇక్కడ ఉన్నటువంటి tyres తక్కువ అనడం చేత, దగ్గర దగ్గర half the purchase చెన్న పట్టణములో జరుగుతుంది ఎందుచేత? Tyre ఒకటింటికి 16 రూపాయలు ఏదో వారా ఉండడం చేత అందువలన కొంతమంది చెన్నపట్టణమునకు పోయిఅక్కడ అవి కొనుక్కొని తీసుకువచ్చి deal చేస్తున్నారు; దానిమూలకంగా ఆంధ్ర దేశములో ఉన్న dealers కు Trade అంతా తగ్గిపోతుంది. ముఖ్యంగా sales tax విషయం చూచుకోవలసి యున్నది. అసలు, trading practices తలక్రిందులు కాకూడదు, divert కాకూడదు, foreign exchange తగ్గ కూడదు, ఆ principles అన్ని మంత్రిగారు ఒప్పుకొన్నారు కాబట్టి, ఈ విషయం మరొకసారి ఆలోచించవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను. Select Committee లో వారు చెప్పారు. మనకు పన్ను తగ్గించడానికి అవకాశం ఉన్నది Act లోనివి అందుచేతనే మరొక మారు దీనిని పునరాలోచించి తగ్గిస్తామని అన్నారు. ఆ విధంగా పునరాలోచించి తగ్గించినానసరే, లేక ఇప్పటికే కొంత పునరాలోచన జరిగింది కాబట్టి ఈ Act లో ఇప్పుడు తగ్గించినప్పటికి కూడా సంతోషంగానె ఉంటుంది. మరొక ముఖ్యమైన విషయం ఈ sales tax అంటేనే మనకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. మనకు judicial approach ఉంటేనే బాగుంటుందని మేమంతా అనుకొంటున్నాము. Assessment చేసే అధికారం డిపార్టుమెంటుకే ఉండాలి కాని దాని appelleate authorities civil judgesకు ఇవ్వవలసియున్నది.ఒక వేళ civil judgesకు కాకపోయినట్లయితే, Regional Tribunals వేయాలి. అందులో appeals అంత కూడా Regional Tribunals కు అప్పచెప్పి revision powers అంతా High Court కు ఇచ్చినట్లయితే ప్రజలు సంతోషిస్తారు. అంతేగాని ఏ Department అయితే బాగా harrassment చేస్తున్నదని complaint చేస్తున్నామో వారే తిరిగి applleate stage లో ఉన్నట్లయితే, "A man cannot be a judge in his own cause" అనే సూత్రానికి వ్యతిరేకం అవుతుంది. వారిపైన తీర్మానం వారే చేసుకోవడం జరుగుతుంది. అయితే వారు అన్యాయాలు చేస్తారా అంటె, ఒక judgment మీకు చదివి వినిపిస్తాను. ఇది ఈ రోజులలో కావలసినటువంటిది కాదు. మొదటి రోజులలో 1939 సంవత్సరంలో ఒకప్పుడు అన్యాయాలు జరిగిన జరగవచ్చు. కాని ఇవేళ practice కూడా ఏ విధంగా ఉందో చెప్పడం కోసం ఈ ఒక judgment మూడు sentences చదువుతాను. ఈ judgment ఇచ్చింది Additional District Munsif Magistrate, Gudivada. Cause No.35of 1962.

"This is a complaint filed by the Assistant Commercial Tax Officer, Gudivada, against the accused said to be a partner of Messrs Jaya-lakshmi Rice Oil Mills, Contractors, Angalur.

ఎందుకని, డబ్బు ఇవ్వలేదని, డబ్బు ఇవ్వకపోవచ్చు, వాళ్లు contention ఏమి అంటె, మేము డబ్బు ఇచ్చాము అని, తిరిగి వీళ్లు మేము డబ్బు పుచ్చుకోలేదని పెట్టారు. దానికి Magistrate ఏమి వ్రాస్తాడు, adjustment చేసుకోవలసింది డబ్బు మీదగ్గర ఉన్నది కదా అని వారు చెప్పారు. కాని వీరు adjustment చేయలేదు. "So, the adjustment of amount lying in deposit to the credit of the accused towards the sales tax due for the period October 1958 to March 1959 in spite of the stay orders of the Deputy Commercial Tax Officer is both illegal and mischievous. The demand for the period from October '58 to March 1959 is Rs. 4,150 of which stay has been granted in respect of Rs. 3,000. The balance due and collectable for the period from October is therefore only Rs. 1150/-." అంటే వీరు ఆ prosecution వేశారు. ఆ prosecution కు డబ్బు ఇవ్వనక్కరలేదు, వారి దగ్గర ఉన్నది. అయినప్పటికి two times అడిగారు అనేటటువంటిది నిర్ధారణ అయిపోయింది. అయిపోయిన తరువాత, Magistrate ఏమి వ్రాస్తాడు-

"The Sales Tax authorities have not only failed to so adjust the amount already in deposit but also have persecuted the accused by wrongly charging him with non-payment of the tax, which he had long ago already paid. Such mistakes by the department, i e, to regularly deal with thousands and lakhs of rupees paid by the Members of the public is by itself unpardonable and when it results in the very parties responsible for the mistake further persecuting the innocent accused, it becomes all the more reprehensible." అందుచేత నేను మనవి చేసేది, assessment power department కు ఉండాలి. కాని ఈ మోస్తరుగా చేస్తున్నట్లయితే, ఇక appellate stage లో వాళ్లు appeal గనుక చేసుకొన్నట్లయితే న్యాయం జరగడం చాలా కష్టము. మరి ఎంత చేపటికి మంత్రిగారు, Incometax విషయంలో ఇది లేదుకదా, దాంట్లో లేదుకదా, దీంట్లో లేదుకదా, అనే argument తెస్తే ప్రయోజనం లేదు అన్నిటిలోను ఈ విధంగా ఉండవలసిందే. మనము Central Ministers అయినట్లయితే, అక్కడ కూడా మార్చుకొందాము. అందులో ఏమీ కష్టం లేదు. Assessment మనం చేసుకోవాలి. Initial power of punishment మనకు ఉండాలి. కాని, దానిమీద appeal వచ్చి judicial tribunals కు పోవాలి. లేకపోయినట్లైతె ఈ democratic days లో పూర్వము మాదిరి autocratic గా ఉండడానికి వీలు లేదు, అది మంచిదికాదు. ఈ విషయం Select Committee లో చాలా వరకు చెప్పినప్పటికి కూడా మంత్రిగారు దానిని అప్పుడు గమనించలేదు. మంత్రిగారు law profession లో ఉన్నటువంటి వారు, న్యాయము తెలిసినటువంటివారు democracy బాగా తెలుసును. కనుక ఇప్పుడైనా వారు ఈ విషయం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఇది నాయొక్క simple suggestion మామూలుగా appeals అన్ని Tribunals కు ఇవ్వవలసిందని, ఒకే Tribunal cope up చేయలేదు. కాబట్టి, three Regional Tribunals వేయవలసిందని, దానిమీద గవర్నమెంటు గాని, approved party గాని High Court కు revision లో పోయినట్లయితే procedure అంతా కూడా చాలా simplify

అయిపోతుంది. ప్రతివారికి కూడా, మాకు న్యాయం జరుగుతుందని ఒక సంతృప్తి సంతోషము ఉంటుందని మనవిచేస్తున్నాను. మిగిలినవి, చాలా హెచ్చుగా వేశారా, తక్కువగా వేశారా ? అనే విషయాలు ఉన్నవి. ఇప్పుడు ముఖ్యంగా ఒక విషయం మాత్రం చెబుతాను. ఈ జడ్జిమెంటు చదివి వినిపించాంనుగదా, ఈ మోస్తరుగా జరుగకుండా ఎవరైనా officers తమ డ్యూటీస్ నుంచి exceed అయితే వారిపైన action తీసుకునే హక్కు aggrieved party కి లేకపోతే మన డెమోక్రసీని save చేసుకొనుట కష్టమౌతుంది. పూర్వ కాలం ప్యాస్ చేసిన Excise Act లో ఒక provision ఉన్నది. ఎవరైన officer తమ డ్యూటీస్ నుంచి wilful గా exceed అయితే action తీసుకోవచ్చునని ఉన్నది. Excise Act లో ఉన్న ఆ provision ను ఈ Act లో కూడ చేరుస్తే చాలావరకు assessees అందరికి ధైర్యంగా ఉంటుంది. ఏ officer అయినా తన duty ప్రకారం న్యాయముపైన పోతాడు. అన్యాయము చేయడానికి harass చేయడానికి అవకాశం అండదు. ఇప్పుడు ఏదైనాచేస్తే వారిమీద prosecution లేదు ఏమీ లేకపోవడంలో ఇప్పుడు harass చేయడానికి ఎంతైనా అవకాశం ఉన్నది. అక్కడికి వచ్చినవారంతా చెప్పారు. ఒక మనిషి చెబుతూవుంటే అతనిని crack, crack అన్నారు. అతను ఏమి చెప్పాడంటే—వచ్చిన officer రు. 5000/- fine అంటాడు, గట్టిగా ఏమైనా అంటే రు.7000/- వేస్తాను, రు. 5000 ఇవ్వండి అని రు 5000/- పుచ్చుకొని పోతాడు. 5 వేలు ఉండదు, 7000 ఉండదు. ఈ మోస్తరుగా మా ఊరిలో జరుగుతోందని చెప్పాడు. ఇది extreme case కావచ్చు. కాని అటువంటి chance ఏమీ ఇవ్వకూడదు. Chances తగ్గించాలి. Legislation చేసుకొనుటలో prudence ఏమిటంటే harassment corruption తగ్గేమోస్తరుగా human conception, imagination, ఎంతవరకు వెళ్ళగలిగితే అంతవరకు chances తగ్గించే విధంగా points of friction, points of harassment, points of corruption తగ్గించే మోస్తరుగా చేసుకుంటే మంచిది. ఎలాగో అంతా eliminate చేయలేము. కాని ఈ మోస్తరుగా excesses చేయకుండా, ఉండడానికి ఏ officer అయినా తప్పుచేస్తే action తీసుకొనే హక్కు మనముకూడ introduce చేస్తే కొంతవరకు జాగ్రత్తగా వెళ్లడానికి అవకాశం ఉంటుంది అని చెబుతూ, amendments move చేసినప్పుడు ఇంకా మిగిలిన వివరాలు చెప్పగలనని మనవిచేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی :— مسٹر اسپیکر سر - جو سیلس امنڈنگ بل آج یہاں پیش ہوا ہے اس کے تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ خاص طور پر شہر حیدرآباد میں عوام اور بیوپاری جن مشکلات سے دو چار ہیں ان کے پیش نظر یہ ٹیکس نا مناسب معلوم ہوتا ہے - دوسری تمام ریاستوں میں کتابوں پر سیلس ٹیکس نہیں لگایا گیا - لیکن یہاں کتابوں پر سیلس ٹیکس لگایا جارہا ہے - آج کل اسکول کے طلباء جن مشکلات سے دو چار ہیں وہ آپ سب جانتے ہیں - ان کے لئے ایک طرف تو کتابوں کی دقت ہے دوسری طرف کافی فیس دینا پڑھتا ہے - پھر ان کے لئے

یونیفارم بھی ضروری ہے۔ اگر وہ کوئی مشن اسکول میں پڑھتے ہیں تو سسٹر کی سالگرہ کو الگ چندہ دینا پڑھتا ہے۔ اور مدر کی سالگرہ پر الگ چندہ دینا پڑھتا ہے۔ ان تمام اخراجات کے باوجود اگر اب ان کی کتابوں پر بھی سیلس ٹیکس عائد کیا جائے تو ان کی مشکلات میں اضافہ ہوجائیگا جہاں تک میں سمجتا ہوں اس ایکٹ کے تحت جن بیوپاریوں کا اوور ٹرن ایک لاکھ روپیہ تک ہے ان کے لئے رجسٹرات رکھنا ضروری ہے۔ ہر آئٹم کے لئے ایک ایک رجسٹر رکھنے کی ضرورت ہے۔ اگر ایسا ہو تو پھر اونکی مشکلات میں اور اضافہ ہو جائیگا ۔ فرض کیجئے کہ ادویات کی دوکان ہے۔ وھاں ہزاروں قسم کی ادویات رہتی ہیں اگر ہر آئٹم کے لئے ایک علحدہ رجسٹر رکھا جائے تو آدھی دوکان تو رجسٹرات سے ہی بھر جائیگی اور آدھی دوکان میں ادویات رہینگی ۔ اور پھر اونکا آدھا وقت حساب کتاب میں گزر جائیگا ۔ اگر ہزاروں رجسٹرات اونکو رکھنا پڑے تو اونکی مشکلات میں اضافہ ہو جائیگا ۔ اس کے علاوہ میں کہوں گا کہ جن بیوپاریوں کا ٹرن اوور (٥٠) ہزار روپیہ تک ہے اونکو اس سیلس ٹیکس سے مستثنی قرار دیا جائے ۔ سیلس ٹیکس کے تعلق سے جو ٹرئیبونلس قائم ہوئے ہیں ا ونکو زیادہ اختیارات دینے کی ضرورت ہے۔ اونہیں قانونی اختیارات زیادہ نہ ہونے کی وجہہ سے مشکلات پیش آتی ہیں ۔ اس کے علاوہ لوگوں کو ھائی کورٹ اور ڈسٹر کٹ کورٹ میں اپیل کرنے کا اختیار بھی دیا جائے تا کہ انصاف کا تقاضہ پورا ھوسکے ۔ اس کے علاوہ میرا یہ سجیشن بھی ہے کہ اس سلسلہ میں ایک فلائینگ اسکواڈ بھی قائم کیا جائے تاکہ جو لوگ ٹیکس سے بچنے کی نا جائز طور پر کوشش کرتے ہیں اوسکی روک تھام ہوسکے ۔ اس کے علاوہ میں سمجتا ہوں کے اس ٹیکس کی بجائے اگر آپ سر چارج عائد کردیں تو بہتر ہوگا ۔ کیونکہ آئے دن ٹیکسوں میں اضافہ کی وجہ سے اشیاء کی قیمتوں میں اضافہ ہورہا ہے۔ آپ جیسے جیسے ٹیکس عائد کرتے جا رہے ہیں ویسے ویسے اشیاء کی قیمتوں میں بھی اضافہ ہوتا جارہا ہے۔ آخر کتنے ٹیکسوں کا اضافہ کیا جائے ۔ اس وقت کوئی چیز ایسی باقی نہیں ہے جس پر ٹیکس عائد نہیں کیا گیا ۔ خاص طور پر شہر حیدرآباد میں عوام کی مصیبتوں میں اضافہ ہی ہوتا جارہا ہے۔ جب بھی کوئی چیز ہمارے سامنے آتی ہے وہ عوام کی مصیبتوں میں اضافہ کے لئے ہی آتی ہے کوئی چیز ایسی ہمارے سامنے اب تک نہیں جس سے عوام کی مشکلات میں کمی ہوسکے ۔ حیدرآباد میں پانی کی قلت ہے لیکن اوسکے دور کرنے کے لئے کوئی چیز ہمارے سامنے نہیں آتی ۔ حیدرآباد میں برقی کی مشکلات ہیں لیکن اس کو دور کرنے کے لئے کوئی چیز ہمارے سامنے نہیں آتی ۔ اس میں شک نہیں کہ یہ بل پاس ہو جائیگا لیکن اس کے بعد آپکو معلوم ہوگا لوگوں کی مشکلات میں کتنا اضافہ ہوگیا ہے۔ جمہوریت کے یہ معنی نہیں کہ اکثریت کا فیصلہ خواہ کچھ ہی ہو قبول کرلیا جائے بلکہ اپوزیشن کی جائز ترمیات اور جائز تنقیدوں پر بھی غور کر کے اونکو

قبول کرنا چاہئے بیوپاری طبقہ اس ٹیکس کی وجہہ سے کتنے مصائب اور مشکلات میں مبتلا ہو جائیگا اوسکا اندازہ مشکل ہے۔ اس ٹیکس کے حساب کتاب کے لئے ان کو کافی وقت دینے کے علاوہ دفاتر کے چکر الگ کاٹنا پڑیگا ۔ خاص طور پر شہر حیدر آباد جو بیزوزگاروں کا شہر بنا ہوا ہے یہاں پر لوگوں کے ہاتھ سے تجارت نکلی جا رہی ہے پھر اس پر یہ ٹیکس کا اضافہ اور بھی مشکلات کا باعث ہوجائیگا ۔ ان سے بلدیہ الگ ٹکس مانگتی ہے۔ حکومت الگ ٹیکس مانگتی ہے آخر کتنے ٹیکس ادا کئے جائینگے ٹکسوں کی کثرت کی وجہہ سے بیروزگاری میں اضافہ ہوتا جارہا ہے۔ خاص طور پر شہر حیدرآباد میں عوام اور بیوپاری طبقہ جن مشکلات سے دوچار ہے ان کے پیش نظر ضرورت اس امر کی ہے کہ ان کو زیادہ سے زیادہ سہولیتں دیجائیں اور ایسے قوانین بنائے جائین کہ ان سے ان کی مشکلات اور مصائب میں کمی ہوسکے۔ آج کل ٹیکس میں اضافہ کی وجہہ سے اتنی مصیبتیں بڑھ گئین کہ ایک انسان کو سوائے اپنی بیوی کے کوئی انٹرٹینمنٹ ہی باقی نہیں رہا ۔ اس لئے میں یہ کہونگا کہ اس طرف خاص طور پر توجہ دی جائے اور خصوصاً کتابوں پر جو ٹیکس لگایا گیا ہے وہ نکال دیا جائے اور اوسکو استثنا دیا جائے ۔

శ్రీ డి. సీతారామయ్య :—అధ్యక్షా, ఈ సేల్సుటాక్సు బిల్లుద్వారా చాలా బీదగా ఉన్నవారు ఉపయోగిస్తున్న ఆహార పదార్థాలపైన పన్నులు వేయకుండా విడిచిపెట్టి ఉంటే చాలా బాగుండేదని నేను అభిప్రాయపడుతున్నాను. ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో, సర్కార్సులో మరికొన్ని ప్రాంతాలలో చాలా బీదలుగా ఉన్నవారు, రాగులు, సజ్జలు, జొన్నలు, కొఱ్ఱలు, సామలు ఇటువంటివి పనికిరాని తృణధాన్యాలను ఉపయోగించి జీవిస్తున్నారు. వారు బ్రతకటమే మహా కష్టంగా ఉంటున్నది. అటువంటి వారిపైన పన్నులు పడుతున్నాయి. అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న ఈ సందర్భములో ఇటువంటి ఆహార ధాన్యాలపైనకూడ పన్ను వేయటం వారి జీవనాన్ని ఇంకా దుర్భరం చేయడంతప్ప ఇంకొకటికాదు. అందువల్ల ఇప్పుడైన ప్రభుత్వంవారు ఈ తృణ ధాన్యాలను ఈ పన్నునుంచి మినహాయిస్తే చాలాబాగుంటుందని నా అభిప్రాయము. ఇందులో millets, first purchase పైన రెండు నయాపైసలు వేస్తున్నారు. జొన్నల విషయంలో first sale పైన రెండు నయాపైసలు వేస్తున్నారు. జొన్నల first schedule క్రింద, millets–first purchase అంటే 2 వ షెడ్యూలులో ఎందుకు దాఖలు చేయబడిందో నాకు అర్థం కావడం లేదు. బెల్లం, మెరపకాయలపై సింగిల్ పాయింట్ టాక్స్ వేయకుండా మల్టిపుల్ పాయింట్ టాక్స్ వేస్తున్నారు. వాటిపై రు కి 2 న.పై. టాక్స్ విధిస్తున్నారు. మెరపకాయలు, బెల్లంపై ఒకరినుండి మరొకరి చేయిమారేకొద్ది పన్ను పడుతుంది. రు.కి రెండు అణాలవరకు పన్ను కన్జూమర్ చేతికి పడుతుంది. బెల్లం, మెరపకాయలపై ప్రత్యేకంగా యీ విధమైన ట్రీట్ మెంట్ ఆర్థికమంత్రిగారు ఎందుకు ఇస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. చక్కెర ఫ్యాక్టరీలకు సహాయకారిగా

ఉంటుందేమోనని నాకు స్ఫురిస్తున్నది. అయితే [illegible] మల్టిపుల్ పాయింట్ టాక్స్ వేస్తున్నారు [illegible] సింగిల్ పాయింట్ టాక్స్ [illegible] రు. 12 న. పై. [illegible], 1 [illegible] తున్నాను. మనరాష్ట్రంలో [illegible] లారీ సంవత్సరానికి ఆరు టైర్లు, [illegible] రాష్ట్రంలో రవాణా లారీలద్వారా [illegible]. [illegible] టైరులు, ట్యూబులపై రు. కి 8 న.పై. విధిస్తున్నారు. [illegible] చేయాలి. [illegible] ప్రభుత్వానికేమీ లాభకరం కాదని నేను అభిప్రాయపడుతున్నాను. మద్రాసు, బెంగుళూరులలోకన్నా, మనరాష్ట్రంలో [illegible] డ్యూటీ, సర్ చార్జి ఆన్ ఎక్సైజ్ [illegible] ఎక్కువగా [illegible]. ఇప్పుడు వాటిపై రు. కి 8 న.పై. కూడా [illegible] విధిస్తున్నారు. దీనివల్ల మన ఆంధ్రప్రదేశ్‌లో యీ దినం [illegible] ఒక్కొక్కటి 503 రు. లు అవుతున్నది. [illegible], బెంగుళూరులో [illegible] 480 రు. అవుతున్నది. మద్రాసు [illegible] ఆంధ్రప్రదేశ్‌లోని రేటుకు యీ విధంగా 16 రు.లు [illegible] చున్నది; ఒక టైరు, ట్యూబుకు మాత్రము. అటువంటప్పుడు 16 రు లు [illegible] లారీ ఓనర్ ఎందుకు టైరుట్యూబు [illegible] ఆంధ్రప్రదేశ్‌లో కొంటాడు? [illegible] మద్రాసులోనో, బెంగుళూరులోనో కొంటాడు. [illegible] ఆంధ్రప్రదేశ్‌లో సాగవలసిన వ్యాపారము మద్రాసుకు, మైసూరుకు [illegible] తరలిస్తున్నాము. "[illegible] ఎక్కువ వేశాము; సర్ చార్జి ఎక్కువ వేశాము, ఇప్పుడు మద్రాసు, మైసూరు కన్నా [illegible] న.పైస సేల్సు టాక్సు అధికంగా విధిస్తున్నాము [illegible] మీరు ఇక్కడ కొనకండి" అని మనం లారీల ఓనర్లను [illegible] నట్లు అవుతున్నది. ఆంధ్ర [illegible] ఉన్న 12 [illegible] దినం మద్రాసుకు సంబంధాలు [illegible] మూడు దినాలకు ఒకసారి అక్కడకు వెడుతూ ఉంటారు. [illegible] అక్కడకు వెళ్లినపుడు, అక్కడే టైర్లు కొనుక్కువస్తారు, అక్కడ 16 రు లు ధర [illegible] ఉన్నది కదా అనే ఉద్దేశ్యంతో. ఆవిధంగా మనం యీ వ్యాపారం పోగొట్టు కొంటున్నాము. దానిఫలితంగా ట్యూబు-టైర్లపైన రు. కి 8 న. పై. పన్ను వేసినప్పటికి దద్వారా మనకు వచ్చే ఆదాయం సున్నా తప్ప, వేరే ఆదాయం రాదు. మోటారు టైరులు, ట్యూబులు అమ్ముతున్న వ్యాపారస్థులు కొన్ని లెఖ్ఖలు తయారుచేసి శాసనసభ్యులకు పంచిపెట్టారు. వారి లెఖ్ఖల ప్రకారం చూస్తే- ఇక్కడున్న లారీల సంఖ్యనబట్టి, వారు 9 కోట్ల రు వ్యాపారం ఇక్కడ సాగించవలసి ఉన్నది. కాని ప్రభుత్వం అనుసరిస్తున్న యీ విధానంవల్ల 5 కోట్ల రు.ల వ్యాపారం మాత్రమే సాగుతున్నది. మిగిలిన 4 కోట్ల రు.ల వ్యాపారం మద్రాసుకు, బెంగుళూరుకు తరలింపబడుతోంది. ఈ విధంగా

మనం 4 కోట్ల రు.ల వ్యాపారాన్ని పోగొట్టుకోనేటానికి సిద్ధపడుతున్నామా? ఇప్పుడు మద్రాసు, మైసూరుకన్నా 1 రు.కి ఒక న.పై. అదనంగా సేల్సుటాక్స్ విధించటం ద్వారా, ఇప్పుడు మనకు ఉన్నటువంటి 5 కోట్ల రు.ల వ్యాపారాన్ని కూడ పోగొట్టుకొంటామేమోననే అనుమానం నాకు కలుగుతున్నది. రు.కి ఒక న. పైస అదనంగా సేల్సుటాక్స్ విధించటంవల్ల, ఇప్పుడు మన రాష్ట్రంలో ఉన్నటువంటి 5 కోట్ల రు. వ్యాపారం కూడ మన చేతుల్లో ఉంటుందనే నమ్మకం కలగటంలేదు. మనం ఆ వ్యాపారం ఇతర రాష్ట్రాలకు పోకుండా మన రాష్ట్రంలోనే నిలపెట్టుకొంటే- సేల్సుటాక్స్ ద్వారా మనకు ఎక్కువ ఆదాయం రావటానికి అవకాశం ఉంటుంది. మన రాష్ట్రంలో ఇన్‌కమ్‌టాక్స్ కలెక్షన్స్ కూడ ఎక్కువ అవుతాయి. దానివల్ల సెంట్రల్ గవర్నమెంట్ నుండి మనకు ఇన్‌కమ్‌టాక్స్ నుండి వచ్చే షేర్ ఎమౌంట్ కూడ ఎక్కువ అవుతుంది. అందువల్ల కనీసం మద్రాసు, మైసూర్ రాష్ట్రాలలో వీటిపైన ఎంత సేల్స్‌టాక్స్ ఉన్నదో, అంతయినా వేయండి. అంతకుమించి వేసినందువల్ల మనకు అదనంగా వచ్చే ఆదాయం ఉండదు. మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో ఉన్నట్లు రు.కి 7 న. పైసలు వేయండి. మనం టైర్ ట్యూబ్‌లపై రు.కి 5 న.పై సేల్స్‌టాక్స్ వేసినప్పటికి, మనరాష్ట్రంలో విధించిన ఎక్సైజ్ డ్యూటి, దానిపై సర్చార్జి (ఇవి మద్రాసు మైసూర్ రాష్ట్రాలలో కంటె మన రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఉంది) కలుపుకొంటే, యీ టైర్ ట్యూబ్‌ల ధర మన రాష్ట్రంలో ఆ రాష్ట్రాలలోకంటె 2 రు.లు ఎక్కువగానే ఉంటుంది. కనుక టైర్ ట్యూబ్‌లపై రు.కి 5 న.పై ప్రకారంగా సేల్స్‌టాక్స్ వేయటం ఉత్తమమని నేను అభిప్రాయపడుతున్నాను. అది మన రాష్ట్రప్రభుత్వ ఆదాయాన్ని పెంచటానికి దోహదకారి, సహాయకారి అవుతుంది. దానినిగురించి మంత్రిగారు తిరిగి యోచన చేయవలసి ఉంది. మన రాష్ట్రంలో వ్యవసాయం ఇంకా చాలా వెనకబడిఉంది. మనం అనుకొన్న టార్గెట్స్ ప్రకారం మనం వ్యవసాయోత్పత్తి సాధించలేపోవటానికి కారణం, మనం నవీన పద్ధతులలో వివిధంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకుపోవాలనే విషయంలో సరైన కార్యక్రమాలు వేసుకోకపోవటమేనని మనవిచేస్తున్నాను. వ్యవసాయానికి కెమికల్ ఫర్టిలైజర్స్ ఉపయోగించాలి. మనరాష్ట్రంలో చాలా మంది ఉపయోగించటంలేదు. డి. ఆయిల్డ్ కేక్స్ (వేరుసెనగచెక్క, కాస్టర్ సీడ్స్ చెక్క) మనం ఉపయోగిస్తే వ్యవసాయం అభివృద్ధి అవుతుంది. అందువల్ల డి-ఆయిల్డ్ కేక్స్, కెమికల్ ఫర్టిలైజర్స్ పైన సేల్స్‌టాక్స్ తగ్గించవలసి ఉన్నది. ఇప్పుడు కెమికల్ ఫర్టిలైజర్స్ పైన 3 న.పై, డి-ఆయిల్డ్ కేక్స్ పైన 2 న.పై. సేల్స్‌టాక్స్ విధించారు. దానిని తగ్గిస్తే వ్యవసాయాభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుంది. కనుక అది తగ్గించమని నేను మనవిచేస్తున్నాను. టాక్స్‌బుల్ లిమిట్ పదివేల రు.లు పెట్టారు. అంతకుమించినవారిపై యీ పన్ను వేస్తామన్నారు ఆ లిమిట్ చాలా తక్కువ. 1939 వ సంవత్సరములో ప్రవేశపెట్టిన చట్టంలో 10 వేల రు.ల లిమిట్ పెట్టారు. 1939 నాటికి, ఈనాటికి పెరిగిన ధరలను పోల్చిచూసినట్లయితే, యీ లిమిట్‌ను ఇంకా పెంచవలసి వుంది. కనీసం 20 వేల రు.ల వరకైనా, యీ టాక్స్‌బుల్ లిమిట్ పెడితే కొంతవరకు

సబబుగా ఉంటుంది. దానివల్ల చిన్నచిన్న వర్తకులు హరాస్ చేయబడకుండా ఉండేదానికి వీలు కలుగుతుంది. కాబట్టి 20 వేల రు.ల వరకు టాక్స్‌బుల్ లిమిట్ పెట్టాలని కోరుతూ, దానికి సంబంధించిన సవరణను అందరు బలపర్చాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:— ఈ సమావేశము నేటి సాయంత్రము 3-30 గం. వరకు వాయిదా వేయడమైనది. తిరిగి 3-30 గంటలకు కలుసుకొందాము.

1 p.m. (The House then adjourned to meet again at 3-30 p.m.)

(The House re-assembled after Lunch at Half Past Three of the Clock.)

(*Mr. Speaker in the Chair*)

శ్రీ కె. గోవిందరావు:— అధ్యక్షా, Select Committee లో మేము సభ్యులుగా ఉండి ఈ బిల్లుపైన మేము వ్రాసినటువంటి dissent note కు కొంత మంది మిత్రులు చాల ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి, ఒక రకమైన certificate గా దానిని తీసుకొని ఏదేదో చెప్పారు. దానికి నేను ఎక్కువ చెప్పనవసరములేదు. విశ్వనాథంగారు చాల apt గా సమాధానం చెప్పిన తరువాత దానిని గురించి ప్రత్యేకంగా చెప్పనవసరము లేదు. మంచి చేసినా చెడ్డచేసినా ప్రతిపక్షంవారు ఎప్పుడూ విమర్శ చేస్తూ ఉంటారు మంచి చేసినా విమర్శ, చెడ్డచేసినా విమర్శే అని ఎక్కడ అంటారోనని ఉన్నదాంట్లో ఏదో కాస్త relief యిచ్చారుగదా, ఆ మేరకు మాకు సంతోషమే అని వ్రాస్తే దానిని certificate గా తీసుకొని మొత్తం బిల్లునంతటినీ బలపరచినట్లుగా, ప్రభుత్వం యొక్క taxation policy నంతటినీ మేము సమర్థించినట్లుగా లక్ష్మణదాస్ గారు ఒకరకమైన దురభిప్రాయం కలిగించబూనుకోవడం అంత బాగాలేదని నేను అనుకుంటున్నాను. Modesty కోసం మర్యాదకోసం ఆ మాత్రం కూడ వ్రాయవద్దని అంటే అదికూడ మాని వేస్తాము. ఇకముందు ఆ బాధకూడ లేకుండా చేస్తాను. మేము వ్రాసినటువంటి dissent note ను జాగ్రత్తగా చదివితే ఆ రకమైన అభిప్రాయం కలగ డానికి ఆస్కారం లేదు. ఈ రోజున ఈ బిల్లు పెట్టవలసిన అవసరం లేకుండా, మనం అనుకున్నటువంటి 1, 2 కోట్లు రూపాయలు సంపాదించేమార్గం ఉన్నదని మేము ఆ dissent note లోనే వ్రాశాము. ఈ సందర్భంలో చలపతిరావు గారు మాట్లాడుతూ పన్నులు లేకపోతే ప్రభుత్వం ఎట్లా నడుస్తుంది, అమెరికాలో లేదా, రష్యాలో లేదా, రష్యాలో turnover tax లేదా అని ఏవేవో చాల చెప్పారు. రష్యాలో turnover tax ఉన్నదో లేదో నాకు తెలియదు. నాకు తెలిసినంతవరకు రష్యాలో వ్యాపారం అంతా ప్రభుత్వమే చేస్తుంది. మనకు యిక్కడ ఉన్నట్లుగా అక్కడ ప్రైవేటు వ్యాపారస్థులు లేరు. అందు చేత అక్కడ turnover tax ఉన్నదోలేదో నేను చెప్పలేను. అమెరికాలో రష్యాలో ఉన్నది. అంతే అక్కడ ఉన్నటువంటి sales tax, అక్కడ ప్రజలు, వారి పరిస్థితులు, అక్కడ ఉన్న production, అక్కడ percapita income ప్రజలయొక్క కొనుగోలుశక్తి వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని అక్కడ ఉన్నటువంటి దానిని

అర్థం చేసుకోవాలి గాని అమెరికాలో ఉన్నది, రష్యాలో ఉన్నది కాబట్టి యిక్కడ కూడ అదే రకంగా వేయాలి అనడం ఏ మాత్రం సమంజసంగా కనబడడంలేదు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:—నేను ఉదయం మనవిచేసినది రష్యాలో అమెరికాలో ఉన్నటువంటి పన్నుల విధానాన్ని గురించి కాదు. 30 సంవత్సరాలు 20 సంవత్సరాల తరువాత రష్యాలో ఉన్నటువంటి turnover tax గురించి చెప్పానుగాని వారి ప్రమాణం ఎక్కువగా ఉన్నది, మన ప్రమాణం తక్కువగా ఉన్నదని పోల్చి చెప్పలేదు.

శ్రీ కె. గోవిందరావు:—ఏమైనా ఆ argument ను యిక్కడ తీసుకు రావలసిన అవసరం ఈ సందర్భంలో లేదని మాత్రం నేను మనవిచేయదలచు కున్నాను. ధరల పెరుగుదలగురించి పన్నుల భారం గురించి ప్రజలు చాల ఆందో ళన పడుతున్నారని, దాని నుంచి మేము వెళ్ళగానే అన్నిగ్రామాలవారు సంతకాలు పెడుతున్నారని పోతిరాజుగారు చెప్పినప్పుడు చాల తేలికగా, అవహాస్యం చేసే పద్ధతిలో, దానికేమి ఉన్నది. ఓట్లు మాకు యిస్తున్నారు, సంతకాలు మీకు పెడుతున్నారని ఏదేదో అన్నారు. దానిని గురించి నేను ఎక్కువ పట్టించు కోవడంలేదుగాని మీకు (కాంగ్రెసు) ఓట్లు యిచ్చిన తరువాత కూడ ఈ సంత కాలు పెట్టారు అంటే దానిని చాల serious గా ఆలోచించాలి. మళ్ళీ ఓట్లు యివ్వాల్సిన పరిస్థితి కల్పించుకోవలెననే కోరిక అందరికి ఉన్నది. వారి వోటర్లు కూడ యిందులో సంతకాలు చేస్తున్నారంటే దీనిని గురించి శ్రద్ధగా ఆలోచించ వలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నదిని, వారు కూడ అంగీకరిస్తారని నానమ్మకం. అయితే మాకు (కాంగ్రెసువారికి) ప్రజలతో సంబంధం లేదా అని అంటారేమో? అందరకు ప్రజలతో సంబంధం ఉన్నది. ప్రజలతో సంబంధం లేకుండా ఇక్కడకు ఎవరము రాము. ఎంతో కొంత సంబంధం లేకుండా ఉండ కేసులు, ఎక్కువగా డబ్బు పెట్టికొనే వారు ఎక్కడైనా నూటికి కోటికి ఎవరైనా ఉండవచ్చునేమో. అందరు అదే విధంగా ప్రజలతో సంబంధం లేకుండా వస్తారని నేను అనుకోవడము లేదు. లక్ష్మణదాస్‌గారు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో చీఫ్ మినిష్టర్ గారు మేము tour చేశాము అన్నారు. మీరు tour చేయలేదనడం లేదు. ప్రజ లను కలుసుకుంటున్నారు. అదే tour లో ఒక ఊళ్ళో meeting లో ఒక మాష్టర్ గారు లేచి అయ్యా, నాకు జీతం అందడంలేదని అడిగినారు. అడిగిన పెద్ద మని షితో నువ్వు యిచ్చిన చీటిని మళ్ళీ ఒక సారి చదువు అని చెప్పారు. మళ్ళీ చదివి నాడట. చదివితే—Defence of India Rules క్రింద నిన్ను arrest చేస్తున్నాము అని చెప్పినట్లు, arrest చేయించినట్లుగా మాకు తెలిసింది. ఇద్దరు ముగ్గురు పెద్ద మనుష్యులను అడిగాము. నిజమేనని వారు చెప్పారు. It is subject to correction, Sir. నేను స్వయంగా చూడలేదు కాని యిద్దరు ముగ్గురు పెద్ద మనుష్యులు చెప్పారు కాబట్టి దానికి కొంత విలువనిస్తున్నాను. ఈ విధంగా ప్రజల pulse feel చేసేటటువంటి విధానంలో తేడాలు ఉండవచ్చు. మేము చెపుతున్నాము కాబట్టి దీనిని ఏదో కాదనాలి అనే దృష్టితో కాకుండా వాస్తవ మైన పరిస్థితిని జాగ్రత్తగా కూలంకషంగా ఆలోచించడం అవసరమని మనవి చేస్తూ

ముఖ్యులందరికీ కూడ మనవిచేస్తున్నాను ఈ రోజున ఉన్న పరిస్థితి ఏమిటి? రెండు ఉదాహరణలు యిస్తే సరిపోతుందని నేను అనుకుంటున్నాను. Consumer price index మొత్తం చూసుకుంటే — Low paid employees కు ఏలూరు పట్టణంలో 1957 లో 471 ఉంటే 1961 లో 549 ఉంది. విశాఖ పట్టణంలో 1957 లో 409 ఉంటే 1961 లో 471 ఉన్నది. అయితే 1961 తరువాత వేసిన పన్నులగురించి, పెరిగిన ధరలనుగురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. చాలా విపరీతంగా పెరిగాయి. లాండ్ రెవిన్యూ తీసుకుంటే, 1957 లో 7 కోట్ల 51 లక్షలు అయితే 1961 వచ్చేటప్పటికి 11 కోట్ల 30 లక్షలు అయింది. 1962-63 సంవత్సరికి సుమారు 17 కోట్లకు పెరిగిపోయింది. ఈవిధంగా ఒకవైపున ధరలు, మరోవైపున పన్నులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఈ సమయంలో దీనిని తీసుకురావడం సవ్యమా, కాదా అనేవిషయం ఆలోచించవలసియున్నది. రైతాంగం గాని, యితరులుగాని, బీదప్రజలంతా విపరీతంగా బాధపడుతున్నారు. దానిని గమనించి, యీ స్థితిలో దీనిని తీసుకురావడం ఎంతవరకు సవ్యమో మరోసారి సీరియస్‌గా ఆలోచించవలసిందిగా తిరిగి కోరుచున్నాను. నేను ఒక ముఖ్యమైన విషయాన్ని యీ సందర్భంలో చెప్పదలచుకున్నాను. ప్రభుత్వం దీనివలన రెండుకోట్ల రూపాయలు వస్తుందని చెబుతున్నది. ఇప్పుడున్న పరిస్థితినే మరింత కట్టుదిట్టంగా, సక్రమంగా అమలుజరపడానికి ప్రయత్నిస్తే రెండు కోట్లు అదనంగా పన్ను వేయకుండానే సంపాదించవచ్చునని మనవిచేస్తున్నాను. 7 కోట్ల రూపాయిలవరకు పన్నులలో ఎగవేత జరుగుతున్నదని చెబుతున్నారు. అగ్రికల్చరల్ ప్రొడ్యూస్‌పై ఎక్కువగా యిది జరుగుతున్నదని అంటున్నారు. ఈ యివేజన్ తగ్గించడానికి తగుచర్యలు కట్టుదిట్టంగా తీసుకోండి. తద్వారా పూర్తిగా కాకపోయినా, కొంతవరకు అయినా సంపాదించడానికి వీలువుంటుంది. అంతేగాక, లగ్జరీగూడ్స్‌పై మరికొంత టాక్సు వేయవచ్చు. తద్వారా కొంత సంపాదించవచ్చును. ఈ రెండుమార్గాలు అవలంబించడంద్వారా జీవితావసర వస్తువులపై అదనంగా పన్ను విధించడానికి అవసరముయున్నది. దీనినిగురించి ఆలోచించవలసిందిగా కోరుచున్నాను. ఈ యివేజన్‌గురించి యిదివరకు సెలెక్టు కమిటీలు వివరంగా చర్చించడంజరిగింది. పెద్ద పెద్దవారు ధైర్యంగా తప్పించుకుంటున్నారు. చిన్నవారికి దీనివలన చాలా బాధ కలుగుతున్నది. కొంతమంది దీనిని చూసి తాముకూడా అదేపద్ధతి అవలంభించాలని ప్రయత్నిస్తున్న మాట నిజమే. అయితే యిందులో ఆఫీసర్సుయొక్క పాత్ర ఏమిలేకుండా వర్తకులే పూర్తిగా చేస్తున్నారనడానికి వీలులేదు. దీనినిగూర్చి వావిలాల గోపాలకృష్ణయ్యగారు వివరంగా చెప్పారు. వారికివచ్చే జీతంగురించి, పైనవచ్చే ఆదాయంగురించి వారి యిళ్లల్లో ఆడవాళ్లు ఏవిధంగా అనుకుంటారో చెప్పారు. ఇది సర్వ సామాన్యంగా జరిగిపోతున్నది. ఈ యివేజన్‌ను అరికట్టడానికి డబుల్‌పాయింట్ వేయాలని లోకనాధన్‌గారు అన్నారు. ఆ తరువాత అడ్వకేట్ జనరల్‌గారు రావడం, యిది న్యాయశాస్త్ర సమ్మతం కాదనిచెప్పడం జరిగింది. నేను ఒక విషయం చెప్పవలసిందిగా అడుగుతున్నాను. దానికి బాధ్యులైన ఆఫీసర్సుపై

ప్రభుత్వం ఎందుకు కఠినచర్యలు తీసుకోడానికి ప్రయత్నించదు. దీనిపై చెక్సు పెట్టడానికి ఎందుకు ప్రయత్నించదు, రెండుకోట్ల రూపాయలు పోతుంటే, పదిలక్షల రూపాయిలు ఖర్చు అయినప్పటికి చెక్సు అధికంగా ఏర్పాటుచేసి కట్టుదిట్టాలు తీసుకోనడానికి ఎందుకు ప్రయత్నించదు; ఋజువులు దొరికిన కేసులలో కూడా వారిపై కఠినచర్యలు తీసుకోనడానికి ప్రభుత్వం ఎందువలన ప్రయత్నించడంలేదు; నాకు యిటువంటి కేసులు అనేకం తెలుసు. గతసంవత్సరం ఒక వూళ్ళో ఒక ఎ.సి.టి.వో. లంచం పుచ్చుకున్నారు; వెంటనే యాంటీకరప్షన్ డిపార్టుమెంటువారికి దొరికిపోయారు. కాని, వారిని సస్పెండు చేయలేదు. అరెస్టుచేయలేదు. ఆయన ఆ information యిచ్చినవారిపై పగబట్టాడు. చివరికి చీఫ్ మినిస్టర్‌గారి వరకు యీ వ్యవహారం వెళ్ళినతరువాత అతన్ని సస్పెండు చేయడం జరిగింది. ఆ తర్వాత అతనిపై ఏమిచర్య తీసుకున్నారో యింతవరకు తెలియడంలేదు. ఇటువంటి కేసులలో ప్రభుత్వం గనుక కఠిన చర్యలు తీసుకుంటే కొంతవరకు పరిస్థితి మెరుగవుతుంది. లేకపోతే వారు మరింత ధైర్యంగా యీ పనులు చేస్తూవుంటారు. డబుల్ పాయింటు వేయడం మొదలైన పద్ధతులకంటే వున్నపరిస్థితినే మరింత కట్టుదిట్టంగా నడిపితే బాగుంటుందని మరొకసారి మనవిచేస్తున్నాను. చెక్‌పోస్టును గూర్చి మిత్రులు చెప్పారు. దానిని గూర్చి నేను యిప్పుడుఎక్కువగా చెప్పదలచుకోలేదు. పేదవారు రోజూవాడే జీవితావసరవస్తువులపై మొత్తంగా సేల్సుటాక్సు ఎగ్జంప్షను యివ్వడం చాల న్యాయం ఈ స్టేజిలోకూడ మోటారు టైర్సు గురించి స్నేహితులు మాట్లాడారు. అంటే ఒకరకమైన రీకన్సిడరేషనులోకి వస్తున్నట్లు తెలుస్తోంది సెలక్టు కమిటీలోవున్న మెంబర్సుగాని, ఆవైపునవున్న సభ్యులుగాని రబ్బరుటయిర్సు గురించివున్న హార్డిషిప్ గమనించి తగ్గించడం న్యాయమని చెబుతున్నారు. లగ్జరీగూడ్సుకు మరికొంత పెంచాలని మేము ఒక పెద్ద పట్టి కూడ యిచ్చాము. పేదవారువాడు కట్టెపుల్లలు, బొగ్గులు, అగ్గిపెట్టెలు, కిరసనాయిలు, సబ్బులు—ఇటువంటివాటికి ఎగ్జంప్షను యిచ్చినట్లయితే భారం కొంతవరకు తగ్గుతుంది. ఇట్లా చేస్తే ప్రభుత్వం చేసే చర్య బాగుందని ప్రజలు సంతోషించడానికి అవకాశం వుంటుంది. మొలాసెస్ వుంది. మేమే సెలెక్టు కమిటీలో సూచన చేశాము, ప్రభుత్వం అంగీకరించింది. 25 నయాపైసలు వేసింది. 25కు బదులు 50 నయాపైసలు వేసినా ఫరవాలేదు. ప్రభుత్వానికి నష్టం లేదు. ఎందుచేతనంటే ప్రభుత్వం ఫిక్సు చేసినరేటు టన్నుకు 6 రూపాయిలు. నాలెక్క ప్రకారం రాష్ట్రంలో తయారవుతున్న మొలాసెస్ రెండు లక్షల టన్నులు. దానిని 7 చేత హెచ్చవేస్తే—1¼ లక్షలటన్నులలో 7 లక్షలు పూర్తిగా రాకపోయినప్పటికీ, మూడు నాలుగు లక్షలు వచ్చినప్పటికీ మంచిదే. ప్లేయింగ్ కార్డులమీద పెంచాలన్నాము. ప్రెషస్ స్టోన్సు, లిక్కర్‌కు కూడ పెంచాలన్నాము. లిక్కర్ హైదరాబాదులో విశేషంగా వాడుతున్నారు. అందులో అనేకమైన వెరైటీలున్నాయి. వ్యయంతో కూడినదైనా చాలమంది కొంటున్నారు. సీసా 11 రూపాయలకు కొనేవారు మరో

కొంత టాక్సు వేసినా కొంటారు, మానేయరు, మానరు. ఇటువంటప్పుడు లిక్కరుపైన ఎందుకు పెంచకూడదని, లగ్జరి ఐటమ్సుమీద వేయాలని మేము సవరణలుకూడ యిచ్చాము. ప్రభుత్వం వాళ్ళు ఆలోచించి జీవితాన్ని దుర్భరంగా గడుపుతున్న వారందరికి ఉపయోగించే వస్తువులకు ఎగ్జంప్షను యివ్వాలి. కాల్టెక్స్ కంపెనీవారు తయారుచేసిన కిరసనాయిలుకు ఎ. బి. సి. డి. అని నాలుగు తరగతులుగా చేసి పన్నులు వేశారట. బర్మా షెల్ ఆయిల్ రిఫైనరీ వంటివి మన ప్రభుత్వమే తీసుకుంటే కోటానుకోట్ల రూపాయలు వస్తుంది. ఆయిల్ పరిశ్రమ, బాంకింగ్ యిటువంటివి ప్రభుత్వమే తీసుకోవాలని పార్లమెంటులోను, అసెంబ్లీలోనుకూడ వస్తున్నది. ఆ సోర్సెస్ను వినియోగించుకోవాలి. లగ్జరీ గూడ్సుపైన పెంచి, పేదవాళ్ళు వాడే వస్తువులకు ఎగ్జంప్షను యివ్వడం చాల న్యాయం. రబ్బరు టయిర్ల విషయం చెప్పారు. 8 నయా పైసల చొప్పున వేసినప్పటి — సైకిల్లలో ఎంతవంతు వుండడంవల్ల 14-17 రూపాయల తేడా వుంటోంది దానిని 5 పర్సెంటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇందులో రెండు ప్రధాన విషయాలున్నాయి. చిన్న చిన్న వర్తకులకు రిలీఫ్ యిస్తున్నామని చెప్పుచున్నారు. ఒకే ఒక రిలీఫ్ ఇచ్చారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారనుకొంటునట్లు 40 వేల లోపల వున్నవారంతా పన్ను చెల్లించనక్కరలేదని కాదు, వారు పర్చేజ్ అక్కౌంట్సు మాత్రమే యివ్వాలని. అది వారిచ్చిన రిలీఫ్ చిన్న చిన్న వర్తకులకు రిజిస్ట్రేషను ఆఫ్ డీలర్స్ విషయంలో 7,500 లోపువున్నవారు తప్ప మిగతావారంతా రిజిస్ట్రేషను చేసుకోవలసివుంది. ధరలు పెరిగినాయని లోకనాథన్గారి రిపోర్టులో వివరంగా వ్రాశారు. పూర్వంవుండే పరిస్థితి మారిపోయిందని వ్రాశారు. ఆచరణలో చిన్నవారు, పెద్దవారు అనే తేడా లేకుండా కంపల్సరీ రిజిస్ట్రేషను కావాలన్నారు. సెలక్టు కమిటీలో పెట్టి రాద్ధాంతం జరిగిన తరువాత స్టేటస్కో అన్నారు ప్రత్యేకంగా కలిగిన రిలీఫ్ ఏమీ లేదు. 7,500 అని పది సంవత్సరాల క్రింద ఏర్పాటుచేసిన అంకెను యీనాటివరకు అట్లాగే వుంచడం న్యాయంకాదు. అది విపరీతం. 300 పర్సెంటునుంచి 500 పర్సెంటు వరకు ధరలు పెరుగుతున్న రోజుల్లో ఆ లిమిట్ బాగాలేదు. మేము అమెండుమెంటులో సూచించినట్లు 15 వేల లోపు వున్నవారందరికైనా ఎగ్జంప్టు చేయాలని వినయపూర్వకంగా కోరుతున్నాను. ఎగ్జంప్షన్ లిమిట్ పదివేలు పెట్టారు. ఇది చాలదు. సెలక్టు కమిటీ యాక్టు పుట్టినప్పటినుంచి అది వస్తున్నది. చిన్న చిన్న వర్తకులంతా టాక్సు నెట్ లోకి వచ్చేస్తారు. అందువల్ల టాక్సు లిమిట్ 20 వేల వరకు పెంచాలని మిగతా సభ్యులు కోరిన దానినే కోరుతున్నాను. ఇది చాల ముఖ్యమైనది. పేదవారందరికి యీనాడు బాధాకరమైనది. వారు అక్కౌంట్సు మెయిన్టెయిన్ చేయలేరు. కష్టాలు పడలేరు. కాబట్టి ఎగ్జంప్షను లిమిట్ 20 వేలవరకు పెంచాలని కోరుతున్నాను. ఇంతకుపూర్వం రిలీఫ్ యిచ్చారనుకుంటే — రెండవ చేతితో తీసేసినట్లుగా లోగడ సింగిల్ పాయింటులోవున్నవి మల్టీ పాయింటులో పెట్టారు. మల్టీ పాయింటు ఉండడం మూలంగా టాక్సు ఎక్కువ అయిందని అంగీకరించి 20-30 ఆర్టికల్సును తెచ్చి సింగిల్ పాయింటులో

పెట్టారు. సింగిల్ పాయింటునుంచి మల్టీ పాయింటులోకి వచ్చిన సంఘటనలు లేకపోలేదు. మిరపకాయలు, జాగరీ మల్టీ పాయింటులో పడేశారు. దొంగ అకౌంట్సు వ్రాస్తున్నారు, ఒకటి, రెండు అకౌంట్సు వ్రాస్తున్నారనుకొంటున్నప్పుడు మల్టీ పాయింట్ పెట్టి కర్షను, హరాస్‌మెంటు జరిగే పద్ధతిలో లేకుండా సింగిల్ పాయింటులో వుంచడం మంచిదని మనవి చేస్తున్నాను. అపిలెట్ అథారిటీ విషయంలో—అడ్మినిస్ట్రేటివ్ జస్టిస్ మంచిదా జుడిషియల్ జస్టిస్ మంచిదా అనే దానినిగురించి పెద్దలు మాట్లాడారు. సివిలు కోర్టుకు యివ్వడానికి ప్రభుత్వం అంగీకరించకపోతే యీనాడువున్న అపెలెట్ ట్రిబ్యునల్స్‌లో డిపార్టుమెంటల్ ఆఫీసరును తీసేసి, మంగురితో కూడిన ట్రిబ్యునలులో ఇద్దరు జుడిషియల్ ఆఫీసర్లను, ఒక ఛార్టర్డు అకౌంటెంటును వేస్తే సరిపోతుంది. న్యాయం జరగడానికి కొంతవరకైనా వీలవుతుంది. అసెస్మెంటులో వెస్టు ఆఫ్ జడ్జిమెంటులో జరుగుతున్న అన్యాయాన్ని కొంతవరకైనా అరికట్టడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాను. సామాన్య బీదప్రజలు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకొని, మేను చెప్పాం కదా యని ప్రభుత్వం కాదనకుండా రీజనబుల్ అయినవాటిని ఆమోదించాలి. గ్రామసీమలలో, పట్టణాలలో సామాన్య ప్రజలు పడుతున్న బాధలు అర్థం చేసుకొని జీవితావసర వస్తువులమీద సేల్సుటాక్సు తగ్గించడం మంచిదని, లగ్జరీ వస్తువులపై ఎక్కువ వేయాలని మరోసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, ఈ చర్చలు చాల సరసంగాను, న్యాయంగాను—బాగా వున్నాయని మనవి చేస్తున్నాను. మా పక్షంనుంచి, తరువాత ప్రతిపక్షంనుంచి మాట్లాడిన గౌరవ సభ్యులందరికీకూడా నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సేల్సుటాక్సు సెలక్టు కమిటీ సమావేశాలలో కూడ నాలుగు పార్టీలు కలిసి వారివారి దృక్పథాలతో మాట్లాడినవి కావు. అందరము ఒకటే body గా నాలుగైదు objects మనస్సులో పెట్టుకుని, వోటింగ్ అనేది లేకుండా ఎక్కడ relax చేయడానికి వీలుంటుందో, ఎక్కడ వీలుండదో, డిపార్టుమెంటల్ view ఏమిటి, trade view ఏమిటి, consumer view ఏమిటి, అన్నీ బాగా దీర్ఘంగా చర్చించి చేసినవి. ఎంతో ఓపికతో అన్ని విషయాలు క్షుణ్ణంగా ఎవరంతటవారే చదువుకుని డిపార్టుమెంటల్ ఆఫీసర్లద్వారాను trade associations ద్వారాను ప్రతి అంశము క్షుణ్ణంగా తెలుసుకుని ఎంతో శ్రద్ధ సెలక్టుకమిటీ సభ్యులలో ప్రతి ఒక్కరు చూపించారు. అందరము ప్రతి విషయం అర్థం చేసుకోవడంవల్ల పెట్టుకున్న objects common గా ఉండడంవల్ల కొంత న్యాయంగా జరగవలసినపని చేయగలిగామని అనుకుంటున్నాను, మొదటనే అనుకున్నాము. చిన్న ట్రేడర్సుకైనా వాళ్లకు ఎక్కువ ఇబ్బంది లేకుండా ఉండాలని మొదటనే అనుకున్నాము. ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లు, మన రాష్ట్రంలోని వర్తక వ్యాపారాలు adverse గా affect కాకూడదని కూడా అనుకున్నాము. స్టేటుకు కొంత additional గా revenue రావాలని అనుకున్నాము. Administrative ability, efficiency improve

చేయాలని చట్టంలోని లోపంవల్ల legal గా avoid చేస్తున్నదానిని plug చేయాలని అనుకున్నాము. ఇలాంటి నాలుగైదు objects మనస్సులో పెట్టుకొని పని చేయడం జరిగింది. అసలు దానిని upward revision of sales tax structure అనడంకంటె review and rationalization of the tax structure అంటే న్యాయంగా ఉంటుంది. ముందు చెప్పబోయే మాటలలో దానిని రుజువు చేస్తాను. ఉన్న tax structure ను—అంటే రెండు నయాపైసలున్నచోట మూడో నాలుగో చేసి రివెన్యూ సంపాదించాలని చేసినదికాదు. దానిని review చేసి rationalize చేసి మనస్సులోవున్న objects ప్రకారం సాధ్యమైనంతవరకు రివెన్యూ సంపాదించాలనేదే మా ఉద్దేశం. ఇపుడు list చదువుతాను. Upward revision ఎక్కడైనా వుంటే అది luxury goods సందర్భంలోనే ఉంది. అది మనం ఒక్కరం చేస్తున్నది కాదు. దాదాపు అన్ని రాష్ట్రాలు luxury goods పై—వేటిపైన పోతరాజుగారు గోవిందరావుగారు వేయవచ్చునని మాకు ఆక్షేపణ లేదని చెప్పారో—వాటిపైనే upward revision ఉన్నది. Consumer goods పై కాని సామాన్య ప్రజలు ఉపయోగించే goods పై కాని చాలా cases లో తగ్గించడం జరిగిందే తప్ప ఒక్క case లో కూడా ఎక్కించినట్లు నాకు తెలియడం లేదు. లోకనాథన్‌గారి రిపోర్టు చూసే ఉంటారు. చివర ఆయన చేసిన సిఫార్సులన్నీ ఒప్పుకోకపోయినా, ఒప్పుకున్నవి కొన్ని వెనక్కు వెళ్ళడం జరిగినాకూడా, వారు ఇచ్చిన list తీసి చదివితే తెలుస్తుంది. Legal avoidance జరుగుతున్న paddy, rice కు సంబంధించి plug చేయడం వల్ల ఎన్ని లక్షలు వస్తుంది; మూడు లక్షలు పైన వ్యాపారం చేసే వారిపై వేసిన $\frac{1}{4}\%$ additional tax వల్ల ఎంత వస్తుంది; luxury goods పై మిగతా రాష్ట్రాలలో వేసినట్లే వేసిన దానివల్ల ఎంత మొత్తం వస్తుంది—వీటికి మించి ఇంకా ఏమీ items లేవు. ఇది వరకు ఉన్న tax లో నుంచి చాలా deductions వారు చెప్పిన దానిలోనే ఉన్నది. అదనంగా సెలక్టు కమిటీ వారు అనేక items ను include చేసారు. ఇప్పుడే డాక్టర్ చలపతిరావు గారు చెప్పినట్లు, 23 items ను single point levy లోనికి తెచ్చాము. Multi point tax 2% ఉందనుకోండి. Multi-point అన్నపుడు two hands నుంచి four hands, ఇంకా పైగా మారవచ్చు. మనకు అనుభవంలో ఉన్నదే, minimum రెండు మూడు hands అయినా మారుతాయి. మూడు hands మారింది అనుకుంటే ultimate గా consumer కు చేరేటప్పటికి 6 నయాపైసలు అవుతుందన్నమాట. ఇటువంటిది single point లోనికి తెచ్చి ఏ 3%, 4% వేసామంటే, multipoint లో consumer కు పోయేసరికి కనీసం 6% అవుతుందంటే, considerable గా reduce చేసామనే చెప్పాలి. Tax పోతున్నా, multipoint అయితే ఇబ్బంది కలుగుతుంది, చిన్న traders affect అవుతారని, అనేక articles ను 23 items లో single point లోనికి తెచ్చాము. లోకనాథన్ గారు recommend చేసినవే కాకుండా, charcoal, containers, molasses, coriander వంటివి సెలక్టు కమిటీ కలిపింది. ఈ విధంగా దాదాపు 30 items

single point క్రిందకు తెచ్చారు. ఇవుడున్న tax burdens ఈ items లో relief ఇవ్వడం జరిగిందనేది నిస్సందేహం.

శ్రీ తెన్నేటివిశ్వనాథం:—Point మార్చారా, burden తగ్గించారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Point మార్చడంతోనే burden కూడా తగ్గుతుంది. One is the consequence of the other. 2 % multi-point వుండేది ఏ $2\frac{1}{2}$ %, 3 % single point చేసామంటే 6 % single point ఎంత తగ్గినా tax relief అనుకోవలసిందే. Average పై మనవి చేస్తున్నాను. Some articles change hands three times, four times. Firewood పై timber పై double point మార్చి simple point చేసారు. Charcoal, వంటి వాటిపై single point చేసాము. తరువాత, ఇంకా అనేకమయిన items ఉన్నాయి. వాటి details లోకి వెళ్లడంలేదు. ఇదివరకున్న సేల్సుటాక్సు ప్రక్చరును upward గా రివైజు చేశామంటే అదికానేకాదు. Review చేసి రేషనలైజు చేసి మొట్టమొదట చెప్పిన objects ను దృష్టిలో పెట్టుకుని చేయడం జరిగిందని గట్టిగా మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలోనే మొట్టమొదట సేల్సు టాక్సు సిష్టం ఎట్లా వచ్చిందంటే ఎట్లా అయినా రానివ్వండి, ఎవరు ప్రవేశపెట్టినా మంచికే పెట్టినారని అనుకుంటాను. ఎవరుప్రవేశపెట్టినా మనము అభినందించవలసి దేన గాని క్వారల్ చేయవలసినపనిలేదు. అప్పుడు $\frac{1}{2}$ % పెట్టినారు. పన్ను 5,000 రూపాయలకి అన్నారు. Exempted goods లేవు. ఆ పద్ధతిలో వెనుక పెట్టారు. అదంతా సిస్టమే మారిపోయింది. Exemptions చాలా ఉన్నాయి. Single point, అల్లా different systems, declared goods, single point, multi point యివన్నీ అన్ని రాష్ట్రాలలోను జరుగుతున్న విషయాలు. పోతే ఇక్కడ tax on sugarcane అనుకున్నాం. లోకనాథన్‌గారు కూడా రికమెండు చేశారు. అదికూడా వదులుకున్నాం, తరువాత sweet toddy, నీరాపైన వేద్దాంఅనుకున్నాం. అదికూడా వదులుకున్నాం. ఈవన్నీ మేజర్ అయిటమ్సు, చిన్నవికావు.

శ్రీ టి. పోతరాజు:—ఇంతకు ముందున్న వాటిని తీసివేశారా లేక వేయ బోయి మానివేశారా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి:— వేయాలనుకునే తీసివేశాము. ఎట్లా అయి తేనేం రెండూ ఒకటే చాల సవరణలు వచ్చాయి. సహజంగా వస్తాయనుకొండి వచ్చాయి. అవిరేపు deal చేస్తాం. ప్రతి item కి reply చెప్పవలసి ఉంటుంది. So I do not want to cover the same ground. అధ్యక్షా, చాలా సార్లు harassment గురించి యిక్కడ చెబుతూవుంటారు. క్షమిస్తే నేను మనవిచేస్తాను. మనం యిది ఎక్కువగా పాడుతున్నామేమో, harassment ఎక్కడైనా ఉండ వచ్చు లేదని అనడంలేదు. పదే పదే దానిని ఒక picture develop చేస్తున్నా మేమో అది అంత నిజమైనది కాదు, అంత మంచిదికూడ కాదని చెబుతున్నాను. అక్కడక్కడ ఉండవచ్చు, లేదని deny చేయడంలేదు. అందుకని చిన్నవర్తకులపై

so-called harassment లేకుండా ఎట్లా చేయాలి, సేల్సుటాక్సు ఆఫీసర్లు పిలుస్తున్నారు. ఒకసారికాదు, పదిసార్లు తీసుకురమ్మంటున్నారు, యిబ్బంది పెడుతున్నారు, ఖర్చులు పెడుతున్నారు, ఇదీ harassment అని presume చేసిన దానిని ఏవిధముగా reduce చేయాలనే ఒక object పెట్టుకున్న మనం 40 వేల రూపాయలలోపు turnover ఉన్నవారికి ఒక purchase account ఉంచేచాలు. ఆఫీసులకి పోవలసిన పనిలేదు. ఆఫీసరే purchase account కు దుకాణపు ఇంటికి వచ్చి చెక్ చేసుకుంటురు. కేవలం purchase account మాత్రమే ఉంటుంది. ఇంకేమీ ఉండదని మనం పెట్టుకున్నా. ఇది చాలా considerable relief అంటున్నాము. రాష్ట్రంలో సుమారు 52 వేల assessees 35 వేల 40 వేల రూపాయలలోపు టర్నోవరు వారున్నారు. ఏ harassment జరుగుతోందని presume చేస్తున్నామో కొంచెం exaggerate చేస్తున్నామో అది 35 వేల డీలర్లకి ఏక్దం socalled harassment తొలగుతుంది. Purchase account ఉంచేచాలు, అది considerable relief అని చెప్పకోవలసి వస్తుంది. ఇప్పుడున్న టాక్సులో సుమారు 30 లక్షల రూపాయలు దానివల్ల నష్టంవస్తుందని చెబుతున్నాను. ఇప్పుడున్న amended egislation వల్లకాదు. ప్రస్తుతం అమలులోవున్న పద్ధతుల ప్రకారం మనకు దొరికేది మనం యివ్వబోయే సౌకర్యాలు యిస్తే సుమారు 30 లక్షలు మనకు నష్టంవస్తుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—నష్టం ఎలాగో చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Amendments ఉన్నాయికదా, అప్పుడు చెబుతాను లెండి. 52 వేలలో 35 వేలకి రిలీజ్ వస్తుంది. లెక్కలు చూపించు, ఇక్కడ కూర్చో, అక్కడ కూర్చోఅని harass చేస్తున్నారు, యిబ్బంది పెడుతున్నారని అన్నారు. అది తొలగిపోవడానికి ఎంతో చేయడం జరిగింది. అది అందరూ అభినందించిన విషయం. ఈ సందర్భంలోనే చెప్పాలంటే ఇక్కడ గౌరవ సభ్యులు చెప్పడమే కాదు. అనేక చోట్లకూడ అనేక trade unions including the Federations and Chambers of Commerce ఈ సెలెక్టు కమిటీని అభినందించిన ఉత్తరాలుకూడా నావద్గర ఉన్నాయి, consideration చూపించి వారి view point విని, item by item రెండురోజులు విని, వారి view point ను considerationలోకి తీసుకువచ్చి ఎంతో relief యిచ్చినందుకు congratulate చేస్తూనేఉన్నారు. Appeals విషయం చెప్పినారు. మొట్ట మొదట assessment departmental Officers చేసినప్పటికి దానిపైన అపీల్సు సివిలుకోర్టులకు ఉండాలని కొంతమంది వాదన. శ్రీ విశ్వనాథం గారు సివిలుకోర్టుకి లేకపోతే రీజియనల్ ట్రిబ్యునల్సుకి అపీలు చేసుకోనివ్వాలని చెప్పినారు. అధ్యక్షా, ఇది అనవసరమని మనవిచేస్తున్నాను. ఎక్కడా-కూడా ఇదిలేదు. అన్ని రాష్ట్రాలు చేయకపోతే మనం ఎందుకు మొదలు పెట్టకూడదనవచ్చుగాక కాని ఏ రాష్ట్రంలోకూడా సివిలు కోర్టులకు యిచ్చిన మాట ఎక్కడాలేదు. ఇందాక శ్రీ విశ్వనాథంగారు చెబుతూ ఒక విషయం ఒప్పుకున్నారు. Income tax system లో కూడా అట్లా Civil Courts కి యిచ్చినటు

వంటిది లేదు. ఎందుకంటే మాకు సివిలు కోర్టులలో నమ్మకం లేదని కాదు, Tribunals నమ్మకం లేదని కాదు, ఇది కేవలం legal matters కాదు. Sales tax has become almost a technical subject. సేల్సుటాక్సు assessment చేయలన్నా అది సక్రమమైనదా అక్రమమైనదా అని చెప్పాలన్నా దానిలో బాగా అనుభవం ఉన్నవారు ఆరితేరినవారు చెప్పగలుగుతారు. కాని జిల్లా మునసబు గారిని, సబుకోర్టు జడ్జిగారిని అక్కడ కూర్చో బెడితే అంత సులభముగా సాధ్యమయేది కాదు. ట్రెయినింగు అయితే కావచ్చు. అందుచేతనే ట్రిబ్యునలులో ఒక డిస్ట్రిక్టు జడ్జిని చైర్మనుగా పెట్టినప్పటికి ఒక సేల్సు టాక్సు సుపీరియర్ ఆఫీసరు, డిపార్టుమెంటుకి ఏ మాత్రం సంబంధం లేని ఒకరిని పెట్టుకుంటారు. ఒక CharteredAccountantman from the general public,requisitequalifications ఉన్నవారిని తీసుకువచ్చి ట్రిబ్యునలులో పెట్టుకుంటారు. It is not a technical subject. It is not so easy, Sir, to understandard several of the rules and to get into complete touch with the system. సివిలు కోర్టులు అంటే ప్రతిసారి చాలా delays జరుగుతూ ఉంటాయి. ఏ taxation measure లోనూ అటువంటిది లేదు. అందుకని వినయపూర్వకంగా మనవి చేసేదేమంటే Assistant Commissioner అని ఒక cadre దీనికని సృష్టించినాము. యీ ఆక్షేపణ కొరకు. అతనికి administrative work లేనే లేదు. అంతా appellate work. అతడు Deputy Commissioner కంటె rank లో తక్కువ అయినప్పటికి day to day administration లో Deputy Commissioner యొక్క subordinates లో ఉండేవారు కాదు, మీరు అనుభవంలో చూడవచ్చు. కొన్ని వందల assessments C. T. O. వేసినవి A. C. Appeals లో reduce చేసినవి appeals allow చేసినవి వందల కేసులున్నాయి. కేవలం డిపార్టుమెంటు నుంచిగాని గవర్నమెంటు తరఫునుంచిగాని అసిస్టెంటు కమీషనర్సు టాక్సులను రివిన్యూనే దృష్టిలో పెట్టుకుని వేయవలసినదని instructions యిచ్చి ఎరుగము. వారు independant officers. వారు ఏదో ఒక డిపార్టుమెంటల్ ఆఫీసర్సుగా behave చేయవలసినదని, C. T. O ఎట్లా tax వేసినప్పటికి, అది అన్యాయమైనా సమర్థించవలసినదని చెప్పలేదు. డెప్యూటీ కమీషనరు వారికంటె superior officer అయినప్పటికి వీరిపైన day to day control లేకుండా చేశాము. Assistant Commissioners పైన వున్న Deputy commissioners కి కూడ revisional jurisdication లేకుండా Board of Revenue కి ఇచ్చాము. దానిపైన అనేక విషయాలలో Tribunal వుంది. అనేక విషయాలలో jurisdication High Court కి వుంది. ఈ సూచననే సెలక్టు కమిటీలో సవినయముగా మనవిచేశాము. ఒప్పుకొనడము సాధ్యమయ్యేమాట కాదు. ఇప్పుడున్న పద్ధతిలోనే పోవడము అవసరమని అప్పుడే చెప్పడము జరిగింది. ఇక పెనాల్టీల విషయము చాలమంది ఒప్పుకొన్నారు. ఇదివరకు మనము propose చేసిన దానికంటె ఈ పెనాల్టీల విషయములో చాల consideration చూపించడము జరిగినది. Reduce చేయడము జరిగింది. దీనిలో కూడ 3 విధాలుగా పెట్టాము. Bonafide

mistake అయితే పెనాల్టీలేదు. Wilful mistake అయితే 3 రెట్లు పెనాల్టీ అన్నాము. అది ఏమీ ఎక్కువ కాదు. ఈ పై రెండు కాకుండా వుంటే half time పెనాల్టీ అన్నాము. Penal Code చెప్పినట్లు habitual offender అయితే 5 రెట్లు పెనాల్టీ అన్నాము. ఇదికూడ అన్యాయ మనడానికి వీలులేదు. సంఘములో భయమనేది వుండాలని పెనాల్టీలను provide చేశాము. పోలీసు స్టేషనులు వందలకొలది వున్నవి. వీరంతా దొంగలను పట్టుకొంటున్నారా? అవి వుంటే సొసైటీలో భయము వుంటుందని తప్ప ప్రతివారికి 3 రెట్లు పెనాల్టీ వేయాలని ఎక్కడ వుంది. అన్యాయముగా ఒక్క అణా కూడ ఎక్కువ రావాలని ఎవరికి కోరికలేదు. శాసనసభ్యులకు లేదు డిపార్టుమెంటుకు లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సి వెంకన్న :— అధ్యక్షా, Wilful mistake అని decide చేసేది ఎవరు. ఆఫీసరు ఇష్టపడి లంచము తీసుకొని అది mistake అని చెప్పడానికి అవకాశము వున్నదా లేదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— దేశమంతా లంచము తీసుకొంటే ఏమైన జరగవచ్చు. Wilful అంటే బుద్ధిపూర్వకముగా అని ఋజువు చేయాలి. ఆఫీసరు ఇది బుద్ధి పూర్వకముగా జరిగిందని అనడానికి వీలువుండదు. దొంగతనము వుంది. Indian Penal Code లో whoever dishonestly misappropriates అని వుంది. దురుద్దేశముతో ఏవస్తువునయినా కదలించి తీసుకు వెడితే నేరము అని వుంది. ఎవరయితే కేసుపెడతారో వారు రుజువుచేయాలి. ఇక్కడకూడ కేవలము పొరపాటు కాదు. బుద్ధి పూర్వకముగా చేశారని రుజువు చేయాలి. Intrinsic evidence కావలసి వుంటుంది. Relevant circumstances ఆలోచించినప్పుడు ఇది wilful గా చేశారా లేదా అని తెలుసుకొన డానికి అవకాశము దొరుకుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాదం :— Wilful గా లేకపోతే punishment ను provide చేయలేదని అన్నారు అలా అయితే మాకు అభ్యంతరము లేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఇప్పుడే మనవిచేశాను. 3 categories వున్నవి. Bonafide mistake అయితే పెనాల్టీ ఏమీలేదు. Wilful mistake అయితే 3 times, ఈ రెండు కాకుండా వున్నచోట half time అన్నాము.Only half time. ఇటువంటివి చాల కేసులున్నట్లు మానోటీసుకు వచ్చినవి. Habitual offenders అయితే 5 times అన్నాము ఇది పెద్ద deterrant గా పెట్టాలని ఏమీ కాదు. ఈ పెనాల్టీలు extraerdinary అని అనుకోడానికి వీలులేదు. 3 times 5 times అని ఎందుకు పెట్టారు Indin penal code లో చెప్పినట్లు not exceedings 2 years, not exceeding 1 year అని మాదిరి పెట్టకూడదా అని కొంతమంది చెప్పారు. అప్పుడు మేము ఒప్పుకొన్నాము. అప్పుడు విశ్వనాథం గారయితే నేమి, ఇతరు లయితేనేమి not exceeding అని పెట్టి పెద్దజూరిస్ డిక్షన్ అధికారి చేతుల్లో విడిచిపెడితే ఆయన 4 రూపాయలు తీసుకొని wilful అంటారు. ఇది తప్పు అంటారు, అందుచేత rate specify చేయాలి. ఆఫీసరు discretion కి వదలి

పెట్టకూడదు అని అంటే all right ఈ discretion పెట్టి why should we leave him to temptation అనే...

Mr. Speaker:— I am afraid you are giving greater discretion, Even in cases of wilful mistake, he say may it is a bonafide mistake, taking something from the party.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఈ point of view కూడ వున్నదను కోండి పైన అధికారులున్నారు కదా!

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అదే best of judgement.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— గోపాలకృష్ణయ్యగారు confusion అవుతున్నారు. అదికూడ చెబుతాను. కొన్ని కేసులు సెలక్టు కమిటీలో మా అనుభవములోకి వచ్చినవి. లిమిట్ దాటి best of judgement అంటూ వుంటారు. దీనిని ఎట్లా control చేయాలనేది వుంది. దొంగతనము జరిగితే penal code లో ఏమివుంది 2 సంవత్సరాలకు మించకుండా శిక్ష వేయాలనో లేక 2 నెలలకు మించకుండా శిక్ష వేయాలనో జుర్మానా వేస్తే సరిపోతుందనో వుంటుంది. అ judgement అనేది ఆఫీసర్సుకు వదలవలసిన అవసరమువుంది. కేవలము guess work చేయకుండా surrounding circumstances ని దృష్టిలో పెట్టుకొని చేయవలసివుంటుంది. ఇన్నాళ్లనుంచి ఇటువంటి penal code అమలులో వున్నప్పటికి ఏ High Court గాని, ఏ యితర కోర్టుగాని, దీనిక్రింద ఇంత శిక్షవుంది కాబట్టి ఈ మాదిరిగా చేయాలని చెప్పి వుండలేదు. చెప్పడము చట్టవిరుద్ధముకూడ. మేము డిపార్టుమెంటుకు instructions ఇస్తున్నాము. సెలక్టు కమిటీలో చదివి వినిపించాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఇప్పుడు ఇవ్వబోతున్నదా? పూర్వము ఎప్పుడైనా ఇచ్చారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇప్పుడు ఇస్తున్నాము. The officer has to make assesment to the best of his judgment.

శ్రీ కె. గోవిందరావు:—40 వేలు turn over లోపలవున్న డీలర్సు అందరికి purchase account వుంటే చాలు అని in principle అంగీకరించడము జరిగింది. తరువాత రూల్సులో పెడతామని సెలక్టు కమిటీ స్టేజిలో చెప్పారు. కాని రూల్సు ఎప్పుడు వస్తాయో ఏమో మాకు తెలియదు. ఫస్టు ఆగస్టునుంచి ఈ ఆక్టు అమలులోకి వచ్చేటప్పటికి ఇది వుండడం మంచిది కనుక Act లోనే incorporate చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—చెప్పిన మాట వాస్తవమే. కాని ఇక్కడ fit in కాదు purchase accounts maintain చేసుకోవాలి. Sales account అక్కరలేదని చెప్పాము. Rules లో వుంటుంది. ఇక్కడ అవసరము లేదని మనవిచేస్తున్నాను.

నేను సెలక్ట్ కమిటీలో చదివి వినిపించాను. "The officer has to make an assessment to the best of the judgment against a person in default; he must not act dishonestly or vindictively or capriciously because he must exescise judgmeet in the matter; he must make what he honestly believes to be a fair estimate of the proper figure of assessment. For this purpose, he must be able to take into consideration local knowledge and repute in regard to the assessee's circumstances and his own knowledge of the previous returns and assessment of the assessee and all other matters which he thinks will assist him in assessing a fair and proper estimate" అని కూడా మనం యిస్తున్నాము. It should not be guess work అని కూడా చెప్పాము. కొన్ని కేసెస్ కూడా చెప్పి ఇన్‌స్ట్రక్షన్స్ కూడా యిస్తున్నాము "It is of utmost importance that the assessing officer should adhere to the principles referred to above in making best judgment assessment and ensure that their estimates of surplus turnover are fair and reasonable so that the assesees may not be subjected to vexation and put to unnecessary litigation". అని ఎంతో వారిని గార్డ్ చేస్తూ యిస్తున్నాము. ఎక్కడైనా ఆఫీసర్‌ను సస్పెక్ట్‌చేస్తే అతనికి డిస్‌ఆనెస్ట్ మోటివ్స్ వున్నాయని తెలిస్తే అతనిపై ఛార్జెస్ ఫ్రేమ్‌చేసి డిసిప్లినరి ప్రొసీడింగ్స్ ప్రారంభించిన కేస్ కూడ లేకపోలేదు. గవర్నమెంట్ యొక్క ఇన్టెన్షన్ క్లియర్ చేయటానికి చెబుతున్నాము. After all the Government is interested is some money అని అనవచ్చు. ఏదో ఆఫీసర్ 400 రూపాయలు తెచ్చినంతమాత్రాన గవర్నమెంటు పొంగిపోతుందని అనుకొంటే అది పొరబాటు. బెస్ట్ ఆఫ్ జడ్జ్‌మెంట్‌లో కాని, పెనాల్టీలో కాని మనకు వచ్చేది రెవెన్యూలో వేయోవంతు కూడా వుండదు. దానివల్ల 5 వేలో, 8 వేలో, రెండు లక్షలో వచ్చినంత మాత్రాన ప్రభుత్వం ఉబ్బిపోయి ఆ ఆఫీసర్‌ను తెచ్చి డెప్యూటి కమీషనర్‌గా వేసే పద్ధతిలేదు. మనం అంతా ఎంకరేజ్ చేయటం లేదు. అతను నాలుగు వేలు తెచ్చినంత మాత్రాన అతనికి పనిష్‌మెంట్ వస్తుంది. తప్ప డెప్యూటి కమీషనర్ అయ్యే అవకాశం లేదు. బికాజ్ వుయ్ ఆర్......

ఇది సోర్స్ ఆఫ్ ఇన్‌కమ్ కాదు. సొసైటిని కట్టుదిట్టంలో పెట్టటానికి, భయంలో పెట్టటానికి, ఎవేజన్ తగ్గించటానికి చేసుకొన్న ఏర్పాటు తప్పితే మరేమీ కాదు. ఇప్పుడు మనం పీనల్ కోడ్ చేసుకొన్నామంటే మనవాళ్లం దరూ జైళ్ళలో వుండాలని కోరుతున్నామా? ఏదో భయం కోసం పెట్టుకోవటం తప్పితే ఆ ఇన్‌కమ్‌ను దృష్టిలో పెట్టుకొని ఎవరికి ప్రమోషన్, డిప్రొమోషన్ ఇవ్వటలేదు. కాని బెస్ట్ ఆఫ్ జడ్జ్‌మెంట్ అన్నప్పుడు ఆన్ ది స్పాట్ ఏ ఆఫీసర్ వుంటాడో ఆతనికి జడ్జ్‌మెంట్ ఉపయోగించాలి.

But I cannot replace his judgment by my judgment or by another man's judgment. It will be wrong and illegal also. అక్కడే వుండేవారు జడ్జిమెంట్ ఎక్సర్‌సైజ్ చేయవలసివుంది. అందుకు కట్టుదిట్టాలు చేశాము. దానికి కావలసిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము.

Mr. Speaker:–By way of penalty. It is appealable.

Sri K. Brahmananda Reddy:- Yes, Sir, penalty is appealable.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:- బెస్ట్ ఆఫ్ జడ్జ్‌మెంట్‌లో కొన్ని లిమిటేషన్స్ ఇన్‌స్ట్రిక్షన్స్ రూపంలో ఇచ్చామంటున్నారు. అవి జస్టిస్‌బుల్ అవుతాయా అని మేము కోరింది లిమిటేషన్స్ ఏమైతే వున్నాయో వాటిని యాక్టులోనే పెట్టాలని. అది ఇప్పటికైనా ఆలోచిస్తే మంచిది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:-అది సాధ్యం కాదండి. చెక్ పోస్ట్ గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. మనకు మొట్టమొదట వచ్చిన సిఫార్సుల ననుసరించి, బ్రేక్ బోర్డు వారు చేసిన రికమెండేషన్ బట్టి వాటిని ఏర్పాటు చేశాము. అవి డబ్బు కోసం పెట్టినవి కావు. క్రాస్ చెకింగ్ కోసం, తప్పులు కనిపెట్టటం కోసం ఏర్పాటు చేసినవే కాని ఏదో ఇన్‌కమ్ కోసంకాదు. వాటిలో కొంత అవినీతి జరిగితే జరిగి వుండవచ్చు. నేను కాదనను. డెప్యూటీ తహసిల్దారు గ్రేడ్‌లో ఎ.సి.టి.వో. లను పెట్టాము. ఒకరే వున్నారు. 24 గంటలు వుండటం వల్ల వారు నిద్రపోతున్నారని గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. అది పొరబాటు. ఇద్దర్ ఎ.సి.టి.వో. లను పెట్టాము. ఫర్ ఈచ్ చెక్‌పోస్ట్ దేర్ ఆర్ టూ ఎ. సి. టి. వోస్ అండు అదరు స్టాఫ్. (For one check-port, there are 2 A. C. T. Os. and other stff). అయినా ఎక్కడైనా అవినీతి జరుగుతూ వుంటే తగ్గించవలసిన అవసరం వుంది. స్టాక్ ఎక్కౌంట్స్ గురించి కొంతమంది చెప్పారు. ముఖ్యంగా డెప్యూటి స్పీకర్‌గారు కూడ చెప్పటం జరిగింది. 40 వేల లోపు వున్నవారికి పర్‌చేజ్ ఎక్కౌంట్ వుంటే చాలునన్నాము. 40 వేలు, లక్షకు లోపు వున్నవారికి పర్‌చేజ్ ఎక్కౌంట్, సేల్ ఎక్కౌంట్ వుండాలన్నాము. లక్షకు పైన వారికి పర్‌చేక్ ఎక్కౌంట్, సేల్ ఎక్కౌంట్ అండ్ స్టాక్ ఎక్కౌంట్ వుండాలన్నాము. ఇప్పుడు ఫ్యాన్సీ షాప్స్, డ్రగ్స్, కిరానా మర్చంట్స్ వీరందరూ వున్నారు. వీటిలో ఇన్యూమరబుల్ ఆర్టికిల్స్ వుంటాయి. వీరంతా స్టాక్ ఎక్కౌంట్ పెట్టాలంటే కష్టం, చాలా స్టాఫ్ కావాలి, చాలా ఖర్చవుతుంది అని చెప్పారు. అది కూడా ఆలోచిస్తున్నాము. ఇటువంటి ఇన్యూమరబుల్ ఆర్టికల్స్ పైన, స్టాక్స్ ఎక్కౌంట్ పెట్టటానికి వీలులేనివి ఏవైతే వున్నాయో వాటి మీద లేకుండా చేయటానికి అవకాశం వున్నదో లేదో చూస్తాము.

శ్రీ వాసుదేవకృష్ణాజీ నాయక్:-ఫస్ట్ ఆగస్టు నుండి ఇది అమలు లోనికి వస్తుంది కనుక ఈ మూడు రోజులలోనే తీసుకురావాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:-ఇంకా రూల్స్ ఫ్రేమ్ చేయాలి కదా. కొంత టైమ్ పడుతుంది.

ఇక, ఎడ్వైజరి కమిటి గురించి చెప్పారు. అది కొద్ది రోజులలో కాన్‌స్టిట్యూట్ అవుతుంది. దానిలో కొంచరు ఎమ్. ఎల్. ఏ. లు కొందరు ఎమ్ ఎల్. సి. లు, ఆఫీసర్లు కొందరు వున్నారు. సర్వేశ్వరరావుగారు రీజినల్‌గా ఒక కమిటి పెట్టాలన్నారు. అది సాధ్యంకాదు. రాష్ట్రం మొత్తం మీద అన్వయించే విషయాలే

వస్తాయి కాని స్థానికంగా వుండే విషయాలు రావు కనుక రీజినల్‌గా అవసరం లేదను కొంటున్నాను. ప్రతి క్వార్టర్‌కు, కమీషనర్, డిప్యూటీ కమీషనర్ విధిగా అక్కడ వుండే ట్రేడ్ ఎసోసియేషన్స్‌ను ఇన్వైట్ చేసి ఒక మీటింగ్ పెట్టాలి. వారి ద్వారా స్థానికంగా వుండే ఇబ్బందులేమి వాటిని ఏ విధంగా సవరించాలి అనే విషయాలన్నీ చర్చించి వారి రిప్రజెంటేషన్స్ వినాలి. దానివల్ల ఆఫీసర్లకు కొంత చెక్ వుండి వారు భయంతో పని చేయగలుగుతారు. ప్రతి నాలుగు నెలలకు కమీషనర్‌కు, డెప్యూటీ కమీషనర్‌కు నోటీసులు వస్తాయి కాబట్టి చెక్ వుంటుందనే భయంతో శ్రద్ధగా పని చేస్తారు. చట్టంలో లోపం వుంటే ఈ ఎడ్వైజరి కమిటి ముందుకు తీసుకువచ్చి చర్చించే సదుపాయం, అవకాశం వుంటాయి. కన్స్యూమర్స్ ఎవరూ లేరని చెప్పారు. మనమందరం కన్స్యూమర్సమే. సెలక్ట్ కమిటిలో వున్నవారందరూ కన్స్యూమర్స్ ఇంటరెస్ట్‌ను గార్డ్ చేయాలనుకొన్నవారే. కన్స్యూమర్స్ గుడ్స్ పైన, డైలి నెససరి ఆర్టికిల్స్ మీద ఒక్క నయాపైస ఎక్కువ చేసింది లేదు. ప్యాడి అండ్ రైస్ మీద ఒక్క నయాపైస ఎక్కువ చేయలేదు. ఇదివరకు రాష్ట్రంలో ఎలా వున్నదో అంతేతప్ప అదనంగా ఏమీ పెంచలేదు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ గురించి పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పారు. ఎ.సి.టి.వో. సి.టి.వో లెవెల్‌లో కొంత డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వుంది. అది ఇంకా ఎక్కువ చేయటం న్యాయం కాదు. క్రింద పని చేసేవారికి కష్టపడి పనిచేస్తే పైకి పోతాం అనే ఆశలేకపోతే కష్టంగా వుంటుంది. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కొంతవర్యంతు వుంది. గుమాస్తాలుగా పని చేసేవారికి కూడా ఎ.సి.టి.వో, సి.టి.వో. అవ్వోలవకాశం వుండాలి. Appeals లో మద్రాసువారు ఏదో ఘనకార్యంచేసినారని అన్నారు. అంతపెద్ద ఘనకార్యం మాకేమీ కన్పడడంలేదు. వాళ్లను నేను ఏమీ అనడంలేదు, వెంకటేశ్వర్లుగారిని అంటున్నాను. C.D. నాయుడుగారు ఈ sweet toddyపైన ఇన్నివందలకోట్లు వస్తున్నట్లుచెప్పారు, ఇంకా ఒకకోటి కూడారాలేదు అసలు ఈ సందర్భంలో ఒకటి మనవిచేస్తాను, సర్వేశ్వరరావుగారు, పోతరాజుగారు, దీంట్లో 2కోట్లు అన్నారుగాని, ఇదేదో 4కోట్లు, 5కోట్లు, 6కోట్లువస్తుందనిఅన్నారు. 7కోట్లవరకు కూడాపోయినారు. ఈ వేళకు limit 7కోట్లు అయితే, రేపటికి ఇంక ఎంతకుపోతుందో తెలియదు. ఇది చాలా అన్యాయం ఎందుకంటె ఇందులో మధ్యపెట్టేటటువంటి విషయాలు ఏమీలేవు. మూడు లక్షలకుపైన turn over ఉన్నవాళ్లకు additional tax one-fourthఅన్నాము. రాష్ట్రంలో ఎంత turnover జరుగుతుందో మనకు figures ఉన్నాయి. 3లక్షలకుపైన turn over ఉన్నవారు ఎంతమంది ఉన్నారు, దాని turn over ఎంత అనేదానికి మనకు figures ఉన్నాయి. దీంట్లో 4 or 5 % errors ఉంటెఉండవచ్చు, మనమిది calculate చేసుకోవచ్చు. కనుక ఇది ఏమీ guess work కాదు. ఈ paddy or rice విషయంలో రైతుల తరఫున, ఏమైతే అల్లరులువచ్చాయో, మాకు రైతు తీసుకు వచ్చి ఇది hireకు ఇచ్చాడు ఇది saleకాదు, purchaseకాదు, producedకాదు, మేము ఏమీ చట్టములోకి రావడంలేదు అని evade చేస్తున్నారో అవి, ఇందాక

విశ్వనాథంగారు చెప్పిన దానినిబట్టి రు. 40, 50 లక్షలుఉన్నాయి, మేము కొంచెం ఎక్కువవేసుకొన్నాము, అంటె 70, 80 వరకు ఉంటుందని మరి ఈ luxurious items మీద వేసినటువంటి few lakhs అంతకు తప్ప additional revenue వచ్చే దేమీలేదు. On the other hand, ఇప్పుడు ఉన్నటువంటి వాటికి, 50, 60 లక్షల వరకు మనము deduct చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకనిమీరు కొంచెము guess చేసుకొన్నా, ప్రభుత్వము కొంత under estimate చేస్తున్నారని అనుకొన్న, 2కోట్లు 10లక్షలు వస్తుందంటె, ఒప్పుకోవచ్చు. 1కోటి, 90 లక్షల వస్తూంది అంటె ఒప్పుకోవచ్చు. అంతే తప్ప మరి చ్చుగా ఉంటుందని వీలు లేదు. ఈ చిన్న rationalization measureకు revision of tax structure గా తీసుకొని 6కోట్లు, 4 కోట్లు వస్తుందని చెప్పడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. దీనివల్ల ఏమైపోతుంది, ఇన్ని కోట్లువస్తుందని అనగానే, అన్ని articles పైన చాలా వేసేస్తున్నారు అని ప్రజలలో ఒక అపోహ ఏర్పడుతుంది, కనుక ఆ విధంగా భావించడం న్యాయంకాదు. దీనికేమీ basisలేదు. ఎంత వస్తుందో మాకు తెలుసును. ఈ main items పై, ఇంకా లక్షో రెండు లక్షలో తీసివేయాలి. main items పైన మనకు ఎంత income రాబోతున్నది. దాంట్లో deductions పోతే, మిగిలేది ఎంత అని చూస్తే తెలిసిపోతుంది. రెండు కోట్లు గనుక దీనివల్ల వచ్చేటట్లయితే, I will be very very thankful.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— Main items కు ఎంత foresee చేస్తారో రేపైన చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—లోకనాథంగారే ఇచ్చారుకదా?

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అదికాదండి, మన షెడ్యూల్ ప్రకారంగా మనకు ఎంతమాత్రం వస్తుందని itemwari గా చెప్పగలుగుతారా ? రేపు అయినా సరే.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—చెప్పుతాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Border districts, lorries ద్వారా evasion జరుగుతున్నవి. వాళ్లు అవి స్వంతం అని తీసుకొని పోతున్నారు. దాన్నిగురించి ఏమి ఆలోచిస్తున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Check posts దగ్గర ఆపకుండా అంటూరా? ......సరే, డాక్టరు చలపతిరావుగారు మాట్లాడారు. It is a very beautiful speech. It can be read as a part of my speech. పోతరాజుగారు small dealers సంగతి మనవి చేశారు. ఇప్పుడు Tyres and tubes విషయం మనము లెక్క వేశాము. మనము వేసుకొన్న దాంట్లో ఏదోకొంచెముపొరబాటు వుంటెవుండవచ్చు.

శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్:—చలపతిరావుగారు చెప్పిన దాంట్లో Traders కు evasion లేకుండా ఉన్నట్లయితే, ఏమైన rewards ఇస్తారా, officers కు పెట్టినట్లు అని అడిగారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది Act లో వచ్చేదికాదు. అది మనము ఆలోచించుకోవచ్చు. పోతే, tyres and tubes విషయంలో లెక్కలు తీసినాము. దాంట్లో ఏమైనా పొరబాటు ఉంటే నేను అప్పుడే చెప్పాను. మద్రాసు గవర్నమెంటుకూడా ఎక్కించవలసినటువంటి అవసరమున్నది. వాళ్లు ఎక్కించి తీరుతారు. దీర్ఘకాలంగా ఎక్కించకపోతే—గవర్నమెంటుకు ఎప్పుడు ఎక్కించడానికి అధికారం లేదు. ఇప్పుడు 10% ఉన్నట్లయితే, తగ్గించడానికి గవర్నమెంటుకు అధికారము ఉన్నది. అందుకని మనం చూచుకోవచ్చు. 8 percent కాదు, 7 percent పెట్టమంటె, దానికి నేను పోటీచేయను, పెట్టగలను. Fibre విషయం విశ్వనాథంగారు, భాస్కరరావు గారు చెప్పారు. ఆ trade చాలా కాలం నుంచి వస్తున్నది. కొంత foreign exchange cover చేసేటటువంటిది; దానివలన మన trade కూడా affect అవుతున్నదని దాని విషయం Select Committee లో చెప్పాను. అది Government of India తో correspondence లో ఉన్నది. వాళ్ళకు మేము చెప్పాము. మీకు పోయేటటువంటి revenue కు you must make good అని విషయం represent చేశాము. ఇంకా వారినుంచి reply రాలేదు. Reply వచ్చిన తరువాత, దానిని సానుభూతితో చూస్తాము అని ఇదివరకే చెప్పాను అని మనవి చేస్తున్నాను. వెంకన్నగారు chillies పైన ఈ tax తీసివేయాలన్నారు. అది అసాధ్యము. Paddy evasion లో ఇందాకా విశ్వనాథంగారు చెప్పింది అంత reliable కాదు, అంటే the method of coming to the correct picture తప్పు అంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఈ figures government statistics లోనివి. Estimated turn over ఇంత, మేము వసూలుచేసింది ఇంత అని publish చేశారు. అవి తప్పు అంటే, ఇకమీదట పుస్తకాలు పంచడం మానివేయండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది తప్పు అనడం లేదు. అది ఏమిటి అంటే it is an estimate of the turn over. Officer యొక్క లెక్కలనుబట్టి turn over estimate గాని, అసలు రాష్ట్రములో పండేది ఇంత అని ఎక్కడ లేదు. రాష్ట్రములోనుంచి, ఇతర States కు, పోను ఈ State లో market లో over quantity ఇంత అని అనడానికి వీలులేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Sales tax వసూలు వారు ఎందుకు ఇచ్చారంటే, sales tax వసూలు సరిగా అయిందా లేదా, estimated turn over ఎంత, దానిమీద ఎంత tax వసూలు అయింది అనే figures ఇచ్చారు. దానిలో ఏమీ తప్పులేదు. ఎంత produce చేస్తారు, అనేది వారికి సంబంధం లేదు. Turn over లోకి వచ్చిన దానిమీద tax వేస్తారు. పండినదాని అంతటమీద వేయరు. Turn over లోకి వచ్చిన దానిమీద వేశారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది తప్పు అనడంలేదు. Correct గా ఎంత evade అవుతున్నది మనం assess చేయాలంటే, that is only one of the many

considerations. That forms only one item. అసలు రాష్ట్రములో production ఎంత ఉన్నది. రైతులకు ఖర్చులకుపోగా turn over రాష్ట్రం మొత్తంమీద ఎంత ఉన్నది. ఇతర రాష్ట్రాలకు ఎంత పోతున్నది. ఇవన్నీ లెక్కలు వేసుకొని చూడాలి, గాని దీనిపైన base అయి conclusion కు రావడం మంచిది కాదు.

శ్రీ వాసుదేవ కృష్ణాజీ నాయక్ :—లోకనాథం గారు ఏ cost తీసుకొన్నారు, ఆ estimated budget క్రింద, మన Department వారు ఏమి cost తీసుకొన్నారు. వాటిలో తేడా ఉండవచ్చు. I presume that Mr. Lokanatham must have taken the higher cost as 64 or so.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—All right, లోకనాథం గారు 45 per cent అన్నారనుకోండి, Department వారు 40 అన్నారనుకోండి. విశ్వనాథం గారు చెప్పినదానిపైన 20 అన్నారు. పోనీ, మధ్యగా 30 అనుకొందాము. All right conceding it is 30 per cent evasion, దానిని మనం plug చేయవలెనా లేదా ? Thirty per cent evasion is not a small thing. 2½ crores దీనిపైన వస్తుంది. 30 % అంటే ఎంత అయిందని. అది 70, 80 లక్షల వరకు పోతుంది. 60 లక్షల వరకు evasion అవుతున్నదనుకోండి. మన Act లో సక్రమంగా లేకుండా loop holes ఉండడంవల్లనో, దానిని cover up చేయకపోవడం వల్లనో evasion అవుతున్నదని అనుకొన్నప్పుడు, దానిని మనము plug చేయవలసిన అవసరం ఉన్నది. విశ్వనాథం గారు ఇంకొకవిషయం చెప్పినారు. ఎవరైతే officer తప్పు చేస్తాడో, అతని మీద కేసుపెట్టడానికి అధికారం ఇవ్వాలన్నారు. ఆ విధంగా ఇస్తే అసలు ఈ administration జరుగదు. ఈ Sales Tax విషయంలోనేకాదు. ఏ ఆఫీసరైన good faith తో చేసేవారికి రక్షణ వుండి తీరాలి. మనము ప్రతివారికి వారంతటవారు కేసు పెట్టడానికి అధికారమిస్తే, ఒక రూపాయి స్టాంపు వేసి ఒక క్రిమినల్ కంప్లైంట్ పడేస్తే, వీసు చచ్చాడన్నమాటే.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఎక్సైజ్ ఆక్టులోవున్న provision తూ.చ తప్పకుండా చెప్పాను. అయితే దానినుండి Excise Act అంతా చచ్చిపోయిందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Excise Act లో ఎందుకు పెట్టారో, పొరపాటున పెట్టారో, మళ్లా దిద్దుకుంటారో, తెలియదు గాని ఇది ఏ Act లో కూడ లేదు. ఇది అసాధ్యమైనటువంటిది. వారికి select committee లో చెప్పాము. ఇప్పటికి కూడ provision వున్నది. ఎవరైన bonafide గా కాకుండా mala-fide గా చేస్తే గవర్నమెంటు permission తో కేసులు పెట్టిన instances వున్నవి.

If an officer acts mala fide, with the Government's permission, criminal prosecultion can always be launched. But we must always protect officers who do things in good faith; otherwise, administration either of sales tax or any other thing, cannot run.

తర్వాత books పైన sales tax తీసి వేయమన్నారు. ఇది సెంటిమెంటల్‌గా చెప్పుతున్నారు. తప్పు, దీనివల్ల పెద్ద భారములేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—Text Books మీద ఎంత ఆదాయము వస్తుంది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రెండు లక్షలు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—రెండు లక్షలకోసం ఇంతమందిని బాధ పెట్టేబదులు, అది వదలుకోకూడదా ? పిల్లలంతా సంతోషిస్తారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇప్పుడుకూడ scriptures మీద లేదు. కేంద్ర ప్రభుత్వం publications మీదలేదు. ఇటువంటివి కొన్ని exemptions వున్నాయి ఏమైనప్పటికి ఇదొక పెద్ద Tax కాదు. ఒక రూపాయి పుస్తకము కొంటె రెండు నయాపైసల ట్యాక్సు వేస్తారు. అంటే 10 పుస్తకాలు కొంటె 20 నయా పైసలు పడుతోంది. ఎక్కువైన పన్నుకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అదికాదు ఇతరస్టేట్సు నుంచి పుస్తకాలు కొంటున్నారు. ఇక్కడ కొనుటలేదు. పెద్దపెద్ద పుస్తకాలు రూ. 20, 30, 50, ధర వున్నటువంటి వాటిని ఇతర స్టేట్సుకు వెళ్లుతున్నవారెవరైన ఉంటే వారిచేత, 1 వెయ్యి, 4 వేల రూపాయల బుక్సు తెప్పించుకున్న institutions వున్నవి. Book companies కాదు. Students ఎంత మందో బాధపడుతున్నారు. వారికి relief ఇస్తే ఎంతో బాగుంటుందని, ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—Officers ను ఎందుకు పనిష్ చేయరని శ్రీ గోవిందరావుగారు అడిగారు. చాలా మంది officers ను పనిష్ చేస్తున్నారు. ఇంతకుముందు ఒక instance చెప్పారు. ఒక A. C. T. O. ను గురించి చెప్పారు. నేను అడిగి తెలుసుకొన్నాను. ఆయననూ trap లో పట్టుకొన్నారు. He was suspended. He is still under suspension. ఇంకొక C.T.O. ను trap లో అరెస్టు చేశారు. తర్వాత ఆయన చనిపోయాడు. can give this assurance. Trap అయినా సరే disciplinary action కేసు అయినా సరే అధికారులుగాని ప్రభుత్వము గాని ఏమాత్రము interfere కాదని మనవి చేస్తున్నాను. ఇంకా కొన్ని విషయాలు వున్నవి అవి రేపు amendments తీసుకొన్నప్పుడు చెబుతాను.

శ్రీ జి. సి. వెంకన్న:—ఒక మిత్రుడు చెబుతూ check posts విషయంలో Government ఒక Committee వేసిందని, అది విచారణ చేసి రిపోర్టు అందజేసిందని చెప్పారు, దానికి bases ఏమిటో, ఆ విచారాలు ఏమిటో మంత్రిగారు సెలవిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇదివరకు ఒక Committee ని వేశారు. వారు కొన్ని సిఫారసులు చేశాడు. అవి సాధ్యమైనంత వరకు అమలు జరుపాలని చూస్తున్నాము.

Sri Vavilala Gopalakrishnayya:—Sir, I beg to move.

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1963 (as reported by the Slelect Committee) be circulated for eliciting public opinion".

Mr. Speaker:—Amendment moved. (Pause).

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1963. (as reported by the Select Committee) be circulated for eliciting public opinion".

The amendment was negatived.

Sri Vavilala Gopalakrishnayya:—Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1963 (as reported by the Select Committee) be recommitted to a fresh Select Committee".

Mr. Speaker:—Amendment moved. (Pause).

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1963 (as reported by the Select Committee) be recommitted to a. fresh Select Committee".

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1963 (as reported by the Select Committee) be read a second time."

The motion was adopted.

The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, the 31st July, 1963.

5.00 P.M.